


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

సిఎంఆర్ బియ్యం నిల్వల్లో గోల్‌మాల్ 03

బిహార్ ఇంకా పేద రాష్ట్రమే

ఒత్తిడిలో నిర్ణయాలు తీసుకోం
భారత వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ 05

సంపుటి 08, సంచిక: 323 | శనివారం | 25-10-2025 | ఖమ్మం    Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar    పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక 58 మంది పోటీ

- ఈసారి బ్యాలెట్ యూనిట్‌లో అభ్యర్థుల కలర్ ఫొటో
- మొత్తం ఓటర్లు 4,01,365
- రాజకీయ పార్టీలు ఓటర్ స్లిప్‌పు పంచితే కేసులు
- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ హెచ్చరిక



ప్రజాపక్షం/హైదరాబాద్

ఎన్నికలలో 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, నోటాతో కలిపి మొత్తం 59 మంది అభ్యర్థులని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలలో ఈసారి బ్యాలెట్ యూనిట్‌లో అభ్యర్థుల కలర్ ఫోటో ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై ఆయన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మొత్తం 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ఇవిఎంల ద్వారా ఈ ఎన్నిక కోసం 4 బ్యాలెట్ యూనిట్‌లను వాడుతున్నట్లు చెప్పారు. ఫలితంగా ఓటింగ్ కంపార్ట్‌మెంట్ సాధారణ సైజు కంటే పెద్దగా ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రిసైడింగ్ అధికారికి తప్ప ఓటర్లకు, ఏజెంట్లకు, ఇతర పోలింగ్ పర్సన్‌లు, భద్రతా సిబ్బందికి అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజవర్గ ఉప ఎన్నికకు సంబంధించి 407 పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జూబ్లీహిల్స్ లో మొత్తం 4 లక్షల 13వందల 65 ఓటర్లు ఉన్నారని చెప్పారు. వీరిలో 2 లక్షల8 వేల 561 పురుష ఓటర్లు, లక్షా 92వేల779 మహిళల ఓట్లు,25 ఇతరుల ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఓటర్ స్లిప్ ఐడెంటిటీ కాదన్నారు. ఎలాంటి 12 రకాల గుర్తింపు కార్డులలో ఏది తెచ్చినా ఓటు వేయొచ్చు అన్నారు. పోలింగ్ స్టేషన్‌లోనే సెల్ ఫోన్ కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజకీయా పార్టీలు ఓటర్ స్లిప్పులు పంచితే కేసులు నమోదు చేస్తామని

తరువాయి 2లో



## బస్సులో అగ్నికీలలు

# 19 మంది సజీవ దహనం

- కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- బైక్‌ను ఢీకొన్న అనంతరం బస్సులో ఎగిసిన మంటలు
- ప్రమాదంలో బైక్ రైడర్ సైతం మృతి
- మృతుల్లో ఆరుగురు తెలంగాణవాసులు
- రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రమాదస్థలిని పరిశీలించిన మంత్రి జూపల్లి
- మాంసం ముద్దలు, అస్థిపంజరాలతో ఘటనా స్థలివద్ద భయానక వాతావరణం

# ఆహుతైన ప్రాణాలు

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలో అత్యంత ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వెళుతున్న బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో హఠాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. గాఢ నిద్రలో ఉన్న 19 మంది సజీవదహనమయ్యారు. ఘటనలో బైక్ రైడర్ కూడా ప్రాణాలు కోల్పోయాడు. కర్నూలు జిల్లా ఉలిందకొండ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ నుండి బెంగుళూరు వైపు వెళుతున్న వేమూరి కావేరీ ట్రావెల్స్‌కు చెందిన వోల్వా బస్సు హైదరాబాద్‌లో రాత్రి 9:30 నిమిషాలకు బయలు దేరింది. 44వ జాతీయ రహదారిపై కర్నూలు దాటిన తరువాత ఉలిందకొండ సమీపంలో తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో రోడ్డుపై ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొని సుమారు 25 మీటర్లు లాక్కుపోయింది. బైక్ బస్సు ఇంజనులో ఇరుక్కుపోయి ఒక్కసారిగా బస్సులో మంటలు వ్యాపించడంతో అందులో ప్రయాణిస్తున్నవారు సజీవదహనం అయ్యారు. ఎమర్జెన్సీ డోర్ నుంచి కిందకు దూకి సుమారు 27 మంది బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. బస్సు పూర్తిగా అగ్నికి ఆహూతి కావడంతో మాంసపు ముద్దలు తప్ప ఆనవాళ్లు కూడా మిగల్లేదు. చంటిపిల్లను హత్తుకొని ఒక తల్లి దహనం అయినట్లు తెలిసింది. గాయాలపాలైన 9 మందిలో కొందరు కర్నూలు ప్రభుత్వ

తరువాయి 2లో





## అంగన్‌వాడీ కేంద్రాల్లో లోపాలు సహించం

- సరుకుల సరఫరాలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు
- మంత్రి సీతక్క హెచ్చరిక
- కొన్ని జిల్లాల్లో సరుకుల సరఫరా 50 శాతానికి కూడా చేరడంలేదని అసంతృప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకుల సరఫరాలో ఎటువంటి లోపాలు ఉండకూడదని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తెలిపారు. కొన్ని జిల్లాల్లో సరు కుల సరఫరా 50 శాతానికి చేరడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరి సరఫరాదారులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలసత్వం ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల లోపు అంగన్వాడీ కేంద్రాలు తప్పనిసరిగా ప్రారంభం కావాలన్నారు. కేంద్రాలు ఆలస్యంగా తెరుచుకుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల పురోగతిపై జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారులతో (డిడబ్ల్యుఒ) హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనె, బాలమృతం, మురుకులు, బియ్యం వంటి వస్తువుల సరఫరాపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదన్నారు. చిన్నారుల సంరక్షణలో అంగన్‌వాడీ సిబ్బంది పూర్తి బాధ్యత వహించాలని ఆదేశిస్తూ, హోమ్ రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం

తరువాయి 2లో

# అడ్డుకునే శక్తులను ఏకాకులను చేయాలి

- అప్పుడే బిసి రిజర్వేషన్‌ల సాధనలో విజయం సాధిస్తాం
- బిసిల మహాధర్నాలో పలువురు వక్తలు



ప్రజాపక్షం/హైదరాబాద్

గతంలో విపి సింగ్ ప్రభుత్వం రిజర్వేషన్‌లు చేసినప్పుడు దేశంలో సామాజిక ఉద్యమాలకు అడ్డుపడిన శక్తులే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్‌లకు అడ్డుపడుతున్నాయని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. అడ్డుకునే శక్తులను ఏకాకులను చేస్తేనే 42 శాతం రిజర్వేషన్‌ల సాధనలో విజయం సాధిస్తామన్నారు. బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద శుక్రవారం 42 శాతం బిసి రిజర్వేషన్‌ల చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ 'బిసిల మహా ధర్నా' పేరిట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు, విశారదన్ మహారాజ్, బాలగౌని బాలరాజ్ గౌడ్, అయిలి వెంకన్న గౌడ్, బిసి నాయకులు చెరుకు సుధాకర్, ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు, నరసింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఇవ్వాలని 'మేమెంతో మా వాటా అంతా' అని నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఉద్యమాలు కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యంగా తెలంగాణలో విద్యాపరంగా కానీ, ఉద్యోగ పరంగా కానీ అన్ని రంగాల్లో అత్యధికంగా ఉన్న బిసిలు వెనుబడ్డారన్నారు. శాసనసభలో బిసి బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చిన తరువాత గవర్నర్‌కు, కేంద్ర ప్రభుత్వానికి పంపిన తరువాత అనేక రకాల పరిణామాలు జరిగాయన్నారు. నోటితో చెప్పి నొసటితో వెక్కిరిస్తున్న పరిస్థితి కనపడుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల శాసనసభ్యులు బిసి బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు నటిస్తూ, బిసి బిల్లును అడ్డుకుంటున్న పరిస్థితి కనపడుతుందని విమర్శించారు. బిసి సమాజం, బిసి యువతరం, బిసి ఉద్యమ నాయకత్వం ఆలోచన చేయాలన్నారు. బిసి రిజర్వేషన్‌లకు అడ్డుపడుతున్నదెవరో అనే విషయంపై స్పష్టమైన వైఖరి ఉంటే ముందుకు

తరువాయి 2లో



## తమిళనాడులో ఎస్ఐఆర్

వారంలోపు ప్రక్రియ ప్రారంభిస్తామని మద్రాస్ హైకోర్టుకు ఇసిఐ వెల్లడి

**చెన్నై :** తమిళనాడులో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియ వారంలోపు ప్రారంభమవుతుందని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) శుక్రవారం మద్రాస్ హైకోర్టుకు తెలియజేసింది. చీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, జస్టిస్ జి.అరుల్ మురుగన్లతో కూడిన ధర్మాసనం ముందు ఇసిఐ తమ వాదనను వినిపించింది. టి.నగర్ నియోజకవర్గంలోని 229 బూత్‌లను పూర్తిగా, పారదర్శకంగా తిరిగి ధృవీకరించాలని కోరుతూ అన్నాడిఎంకె మాజీ ఎమ్మెల్యే బి సత్యనారాయణన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. పిటిషనర్ ఆందోళనలను ఎస్ఐఆర్ పరిష్కరిస్తుందని సిసిఐ స్టాండింగ్ కౌన్సిల్ నిరంజన్ రాజగోపాల్ కోర్టుకు తెలిపారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో టి.నగర్ నుండి

తరువాయి 12లో

## మున్సిపాలిటీలకు భారీ నిధులు



- రూ.2780 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2432 అభివృద్ధి పనులకు ఆమోదం
- వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

ప్రజాపక్షం/ హైదరాబాద్

రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసింది. రాష్ట్రంలోని 138 మున్సిపాలిటీలలో రూ.2780 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ కోర్ అర్బన్ సిటీని మినహాయించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ శాఖ ఈ నిధులు మంజూరు చేసింది. తెలంగాణ రైజింగ్ విజన్ 2047లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రమంతటా ఉన్న పట్టణాలను గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. పట్టణాలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం సమాచారం ప్రకారం ఇప్పటికే ఉన్న మున్సిపాలిటీల

తరువాయి 2లో

# ఎసిబిలో అవినీతి!

- ఓ కేసులో రూ.20 లక్షల లంచం
- మరో రూ.80 లక్షల కోసం వేధింపులు
- ఎసిబి డిజి చారుసిన్హాకు బాధితుల ఫిర్యాదు



ప్రజాపక్షం/హైదరాబాద్

అవినీతి అధికారుల భరతం పట్టే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)లోనే అవినీతి కంపు కొడుతుందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.'' లంచం ఇస్తావా లేదంటే బినామి ఆస్తులను జప్తు చేయమంటావా'' అంటు ఎసిబి అధికారులు వేధింపులకు గురి చేస్తున్న సంఘటన ఇది. ఆదాయానికి మించిన ఓ ఆస్తుల కేసులో నిందితుడికి చెందిన బినామి ఆస్తుల జప్తు విషయంలో ఓ ఎసిబి డిఎస్‌పి రూ.20 లక్షలు లంచం తీసుకున్నారని, మిగిలిన రూ.80 లక్షల కోసం తమను వేధింపులకు గురిచేస్తున్నారని ఇద్దరు బాధితులు శుక్రవారం ఎసిబి డిజి చారుసిన్హాకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన వరంగల్ రేంజ్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళితే..వరంగల్ రేంజ్‌లో ఆగస్టు 29 ఓ రెవెన్యూ అధికారి (ఎంఆర్ఒ) ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టాడని ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈక్రమంలో సదరు అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించిన అధికారులకు ఆశించినంత ఆస్తులు లభించలేదు. దీంతో ఆ కేసులో బినామీల సునామీ సృష్టించేందుకు అధికారులు పథకం వేశారు. ఇందులో భాగంగా ఆ రెవెన్యూ అధికారి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుని వాట్సప్ డేటాను సేకరించారు. అంతటితో ఆగకుండా ఈ కేసులో 50మంది పైచిలుకు వ్యక్తులకు

తరువాయి 2లో

## అత్యంత చేరువలో...

- భారత్, అమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం
- ఇరు వైపులా చాలా అంశాలు కొలిక్కి

**న్యూఢిల్లీ :** భారత్, అమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం తుదిరూపం తీసుకోవడం 'అత్యంత చేరువ'లో ఉందని అధికారిక వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఇరు వైపుల చాలా అంశాలు కొలిక్కి వచ్చినట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఇరు దేశాలు ఒప్పందంలో పదాలపై అంశాలను పరిష్కరించుకుంటున్నట్లు పేర్కొన్నాయి. ఒప్పందానికి సంబంధించినంత వరకు అత్యంత చేరువలో ఉన్నామని,

తరువాయి 12లో





# ప్రపంచం
WORLD NEWS



# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గిస్తున్న భారత్

## వైట్‌హౌస్ మరో వివాదాస్పద ప్రకటన

**వాషింగ్టన్:** భారత్–పాకిస్తాన్ మధ్య యుద్ధం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంతో నిలిచిపోయిందంటూ వ్యా ఖ్యలు చేసిన వైట్‌హౌస్ తాజాగా మరో ప్రకటనతో, కొత్త అనుమానాలకు తెరతీసింది. ట్రంప్ అభ్యర్థన మేరకు భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించడం ప్రారంభించిందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లేవిట్ పేర్కొన్నారు. అదే సమయంలో రష్యాపై విధించిన ఆంక్షలను ఆమె ప్రస్తావించారు. అవి ఎంత కఠినంగా ఉన్నాయో వాటిని చదివితే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. ఉక్రేన్‌పై యుద్ధాన్ని రష్యా తక్షణమే నిలిపివేసేలా చూడడమే ఈ కొత్త ఆంక్షల లక్ష్యమని అన్నారు. మాస్కోకు ఆదాయ మార్గాలను నిలిపివేయాలనే ప్రయత్నంలో ఈ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. చైనా కూడా రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గిస్తున్నట్లు కొన్ని అంతర్జాతీయ వార్తలు తాను చూశానని, ట్రంప్ అభ్యర్థనపై భారత్ కూడా అదే పని చేసిందని ఆమె పేర్కొన్నారు. వాషింగ్టన్, యూరోపియన్ మిత్రదేశాలకు కూడా రష్యా చమురు దిగుమతులను తగ్గించమని సూచించినట్లు లేవిట్ తెలిపారు. మాస్కో యుద్ధ నిధులను నిలిపివేయడంలో ఇది పూర్తి స్థాయి దౌత్య ప్రయత్నంలో భాగమని ఆమె అన్నారు. గత కొద్ది రోజులుగా అమెరికా అధ్యక్షుడు, ఆయన ప్రభు త్వం రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా తగ్గిస్తుందని హామీ ఇచ్చిందని చెబుతోంది. అయితే, భారత్ తన ఇంధన విధానం జాతీయ ప్రయోజనాల ఆధారంగా మాత్రమే ఉంటుందని, ముఖ్యంగా వినియోగదారులకు అందుబాటులో, భద్రత కలిగిన సరఫరాలను నిర్ధారించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తోంది. అమెరికా వాదన ప్రకారం, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారత్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఉక్రేన్ యుద్ధానికి నిధులు సమకూర్చడంలో సహాయపడుతోంది. ఇటీవలి కాలంలో ట్రంప్ భారత వస్తువులపై దిగుమతి సుంకాలను రెండింతలు చేసి 50 శాతానికి పెంచడంతో, న్యూ ఢిల్లీ–వాషింగ్టన్ సంబంధాలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఇందులో రష్యా చమురు కొనుగోలుకు ప్రత్యేకంగా 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. భారత్ ఈ చర్యను అన్యాయం, అనవసరం, అన్యాయమైనదిగా అభివర్ణించింది. ఈ పరిణామాల నడుమ లేవిట్ చేసిన తాజా వ్యాఖ్య అనుమానాలకు తావిస్తున్నది.

రష్యా నుంచి చమురు దిగుమతిని నిలిపివేయాల్సిందిగా ఎవరూ తమను అడ్డుకోలేరంటూ పరోక్షంగా అమెరికాకు సవాలు విసురుతున్న భారత్ పరోక్షంగా అందుకు భిన్నమైన నిర్ణయాలు తీసుకుంటున్నదా? అనే ప్రశ్న తెరపైకి వస్తున్నది. లేవిట్ వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వం ఎంత త్వరగా నోరువిప్పితే అంత మంచిది.

### ఈ నెలాఖరులో
# దక్షిణకొరియా పర్యటనకు జిన్‌పింగ్

## చైనా అధికారిక ధ్రువీకరణ



**బీజింగ్/సియోల్:** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దక్షిణ కొరియాకు పర్యటన చేయనున్నట్లు చైనా శుక్రవారం అధికారికంగా ధ్రువీకరించింది. ఈ సందర్భంగా ఆయన 'ఎపెక్' శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడమేగాక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కీలక సమావేశం జరపనున్నారు. ఈ భేటీ ద్వారా ఇరుదేశాల మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలను సడలించే ప్రయత్నం జరుగనుంది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గువో జియాకున్ తెలిపిన ప్రకారం, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ ఈనెల 30 నుండి నవంబర్ 1 వరకు గ్యాంగ్జూ నగరంలో జరిగే 32వ 'ఎపెక్' ఆర్థిక నాయకుల సమావేశంలో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఆయన అధికారిక రాష్ట్రమర్యాదా పర్యటన కూడా చేస్తారు. వైట్ హౌస్ ఇప్పటికే ట్రంప్, జిన్‌పింగ్ ఈనెల 30న దక్షిణ కొరియాలో భేటీ అవుతారని ప్రకటించింది. అయితే బీజింగ్ మాత్రం ఈ సమావేశంపై తొలిసారి స్పందించింది. జిన్‌పింగ్‌తో ట్రంప్ సమావేశాన్ని వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి క్యారోలైన్ లేవిట్ ప్రకటించారు. మలేషియా, జపాన్, దక్షిణ కొరియాల్లో జరిగే మూడు దేశాల ఆసియా పర్యటన ముగింపు సందర్భంగా, బుసాన్ నగరంలో వీరి సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఇలావుంటే, ఈ భేటీని ప్రప ంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల నేతల మధ్య జరుగుతున్న కీలక దౌత్య సం ఘటనగా పరిగణిస్తున్నారు. ఇటీవలి వారాల్లో బీజింగ్ రేర్ ఎర్త్ ఎగుమతులపై కఠిన నియంత్రణలు విధిస్తుందనే సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో, అమెరికా కొత్త సుంకాలు, సాంకేతిక పరిమితులను అమలు చేయనున్నట్టు హెచ్చరించింది. వాణిజ్య యుద్ధం తీవ్రత పెరిగిన కారణంగా ఈ సమావేశాన్ని ట్రంప్ రద్దు చేసే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైనప్పటికీ, వివిధ అంశాలపై ఒక ఒప్పందాన్ని తాను ఆశిస్తున్నట్టు ప్రకటించారు. ట్రంప్ ఈ ప్రకటన చేసిన మరుసటి రోజు, జిన్‌పింగ్‌తో భేటీని వైట్‌హౌస్ అధికారికంగా వెల్లడించింది. వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు, తాను జిన్‌పింగ్‌తో చర్చించే అంశాలలో మొదటిగా చైనా నుండి అమెరికాకు దిగుమతి అవుతున్న ఫెంటనిల్ పదార్థాలపైనే ఉంటుందని తెలిపారు. ఫెంటనిల్ అమెరికాలో ఓపియాయిడ్ సంక్షోభానికి కారణమని అమెరికా తరచూ చైనాపై ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశం అద్భుతాలు సృష్టింపే అవకాశాలు లేవని కాబట్టి, పెద్ద స్థాయి ఒప్పందం లేదా తక్షణ మార్పు ఆశించవద్దని వాషింగ్టన్ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇరు దేశాల నేతలు తమదే పైచేయిగా ఉండాలని ఆశిస్తున్న కారణంగానే, అన్ని సమస్యలకు తెరపడుతుందని అనుకోవడానికి వీల్లేదని అంటున్నారు. ఫలితాలు ఎలా ఉంటాయన్నది పక్కకు పెడితే, ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం వార్త సర్వత్రా ఉత్కంఠ సృష్టిస్తున్నది.



'చమురు' వివాదంపై అమెరికా తీరును ఆక్షేపించిన పుతిన్

# స్నేహపూర్వక చర్య కానేకాదు

**బ్రస్సెల్స్:** రష్యా చమురు పరిశ్రమను దెబ్బతీసే రీతిలో అమెరికావ్యవహరిస్తున్నతీరుకుపొడిగింపుగా, యూరోపియన్ యూనియనథ ఆజాగా మరికొన్ని ఆంక్షలు విధించింది. రష్యాను, ప్రత్యేకించి రష్యా చమురు పరిశ్రమను ఇరుకున పెట్టడమే అమెరికా, ఐరోపా దేశాల లక్ష్యమని తాజాచర్యతో మరోసారి స్పష్టమైంది. కాగా, రష్యా చమురు పరిశ్రమపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన షరతులు, తీసుకుంటున్న చర్యలను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తప్పుపట్టారు. 'ఇది స్నేహపూర్వక చర్య కానేకాదు' అని వ్యాఖ్యానించారు. ఈ చర్య ప్రపంచ చమురు ధరలను పెంచి, చివరికి అమెరికానే దెబ్బతీనేలా చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఉక్రేన్‌పై రష్యా దాడిని కొనసాగించడానికి అవసరమైన ఆదాయాన్ని, సరఫరాలను అడ్డుకోవడమే లక్ష్యంగా అమెరికా, యూరోపియన్ ఆంక్షలు ఉన్నాయన్నది స్పష్టం. ఒకవైపు పుతిన్‌తో చర్చలు జరుపుతానని ప్రకటిస్తున్న ట్రంప్, మరోవైపు రష్యాపై ఆంక్షల కొరడా ఝుళిపిస్తునే ఉన్నారు. సుంకాలను పెంచుతూ, ఆంక్షలు విధిస్తూ, రష్యా ను దెబ్బతీసేప్రయత్నం చేస్తున్నారు. కాగా, మాస్కోలో జర్నలిస్టులతో మాట్లాడిన పుతిన్, అమెరికా విధించిన ఆంక్షలు రష్యాపై కొంత ప్రభావం చూపుతాయని అంగీకరించారు. కానీ, అవి దేశ ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం చూపబోవని స్పష్టం చేశారు. ఇలావుంటే, ఉక్రేన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్స్కీఈఆంక్షలనుస్వాగతించారు. రష్యా ఆర్థిక వ్యవస్థకు ఇంధన ఆదాయమే మూలాధారం. దీని ద్వారానే పుతిన్ ద్రవ్యోల్బణం పెరగకుండా, కరెన్సీ పతనం రాకుండా సైన్యానికి నిధులు సమకూర్చగలిగారు. కాగా, అమెరికా రోస్‌నెఫ్ట్, లూకాయిల్ కంపెనీలపై కొత్త ఆంక్షల వార్తతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు ఒక్కో బారెల్‌కు రెండు డాలర్లకుపైగా పెరిగాయి. రష్యా చమురు ఎగుమతులను అడ్డుకోవాలని అమెరికా యత్ని స్తే ప్రపంచ చమురు మార్కెట్లు అస్థిరమవుతాయని, చివరికి అమెరికాకే నష్టం జరుగుతుందని పుతిన్ ట్రంప్‌కి హెచ్చరిస్తున్నారు. 'మా చమురు, చమురు ఉత్పత్తుల సరఫరా భారీగా తగ్గితే... అంతర్జాతీయ మార్కెట్‌లో వాటి ధరలుపెరుగుతాయి. దాని ప్రభావాన్ని అమెరికా పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారులు అనుభవిస్తారు' అని పుతన్ వ్యాఖ్యానించారు. అమెరికా, యుకె ప్రకటించిన ఆంక్షలు నవంబర్ 21నుంచి అమల్లోకి రానుంది. ఈలోగా ట్రంప్, పుతిన్ మధ్య భేటీ జరిగి, కీలక నిర్ణయాలు తీసుకుంటే పరిస్థితి మెరుగుపడుతుంది.

## 58 మంది పోటీ
(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. బూత్ లెవల్ అధికారులు మాత్రమే ఓటర్‌స్లిప్పులు పంచుతారన్నారు. ఉప ఎన్నిక పోలింగ్ కోసం 600 ప్రిసైడింగ్ అధికారులు, 600 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1200 మంది ఓపిఓలను పోలింగ్ పర్సన్‌లుగా వినియోగించుకోనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపేందుకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గం పరిధిలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పోలింగ్ సమయంలో మహిళల కోసం ప్రత్యేక క్యూ లైన్‌లో ఉంటాయన్నారు. దివ్యాంగ ఓటర్ల కోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు పర్యవేక్షక బృందాలు పనిచేస్తున్నాయన్నారు. 15 ఎస్ఎస్‌టి, 15 ఎఫ్ఎస్‌టి బృందాలు పనిచేస్తున్నాయన్నారు. ఇప్పటి వరకు నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 2.83 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎంసిసి ఉల్లంఘనలకు పాల్పడిన 11 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. సోషల్ మీడియాలో మానిటరింగ్ చేస్తున్నామన్నారు. ఎన్నికలకు సంబంధించి తప్పు డు ప్రచారం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**పారామిలిటరీ ఫోర్స్‌తో భద్రత చర్యలు : తఫ్సీర్ ఇక్బాల్**

హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ స్వేచ్ఛాయు త వాతావరణంలో పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పోలీస్ యం త్రాంగం సన్నద్ధంగా ఉందన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో పారా మిలిటరీ ఫోర్స్‌ను మోహరిస్తామన్నారు. పాత్రికేయుల సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, విజిలెన్స్ ఎఎస్‌పి నరసింహ రెడ్డి, వెస్ట్‌జోన్ డిసిపి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డిసిపి అపూర్వరావు, పిఆర్‌ఓ దశరథం పాల్గొన్నారు.

**'జూబ్లీహిల్స్' చరిత్రలో ఇదే తొలిసారి..**

ఇక ఇంతమంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018లో 18 మంది పోటీ పడ్డారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 19 మంది మాత్రమే తలపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికకు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపికి చెందిన అభ్యర్థులతో పాటు వివిధ వర్గాలకు చెందిన 211 మంది అభ్యర్థులు మొత్తంగా 321 నామినేషన్‌లను దాఖలు చేశారు. బుధవారం ఉదయం ప్రారంభమైన నామినేషన్‌ల పరిశీలన గురువారం తెల్లవారుజాము న 3 గంటల దాకా కొనసాగింది. మొత్తం 321 నామినేషన్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, 186 నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 135 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు తేల్చారు. నామినేషన్‌ల పరిశీలన అనంతరం 130 మందికి చెందిన నామినేషన్‌లను వివిధ కారణాలతో తిరస్కరించగా, 81 మంది అభ్యర్థుల నామినేషన్లకు ఆమోదం తెలిపారు.

## మున్సిపాలిటీలకు భారీ నిధులు
(మొదటి పేజీ తరువాయి)

విస్తరణతో పాటు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలన్నింటా మెరుగైన పౌర సదుపాయాలతో పాటు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని లక్ష్యంగా ఎంచుకున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ శాఖ ఇచ్చిన ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలోని 138 మున్సిపాలిటీల్లో రూ. 2,780 కోట్ల ఖర్చుతో 2,432 పనులు చేపట్టేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతో పాటు అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యుఐడిఎఫ్) పథకాల నుంచి ఈ నిధులను మంజూరు చేసింది. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు రూ.15 కోట్లు, అదనంగా గ్రామ పంచాయతీలు విలీనమైన మున్సిపాలిటీలకు రూ. 20 కోట్లు, పాత మున్సిపాలిటీలకు రూ.15 కోట్ల చొప్పున నిధులు విడుదల చేశారు. కొత్తగా ఏర్పడిన మున్సిపల్ కార్పొరేషన్లకు రూ. 30 కోట్లు మంజూరు చేశారు. ప్రాధాన్యత క్రమంలో ఈ నిధులను ఖర్చు చేయాలని మున్సిపల్ శాఖ మార్గదర్శకాలను రూపొందించింది. అన్ని మున్సిపాలిటీలలో సంబంధిత విభాగాలు వెంటనే టెండర్లు పిలిచి ఈ పనులను ప్రారంభించాలని సిఎం సూచించారు. 2026 మార్చి నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని గడువును ప్రభుత్వం నిర్ణయించింది.

## ఏకాకులను చేయాలి
(మొదటి పేజీ తరువాయి)

పోతామన్నారు. బిసి రిజర్వేషన్‌లను నోటికాడికి వచ్చిన బుక్కను తరిమికొడుతున్నారని అన్నారు.

**రాజకీయాలకు అతీతంగా విపిసింగ్‌ను అడ్డుకున్నారు..**

బిసి రిజ్వేషన్‌లను ప్రధానిగా విపి సింగ్ ప్రవేశపెట్టారన్నారు. ఆనాడు రాజకీయాలకు అతీతంగా రిజర్వేషన్‌లను అడ్డుకున్న పరిస్థితి చూశామన్నారు. అసెంబ్లీలో మద్దతు ఇచ్చిన తరువాత గవర్నర్ పెడింగ్ పెట్టుకున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెడింగ్‌లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు అడ్డుపడుతున్నారనే అంశంపై స్పష్టమైన వైఖరి ఉండాలన్నారు. ఈ గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల నాటకాలతో సాగుతుందని విమర్శించారు. అన్ని రాజకీయ పక్షాలు బంద్‌లో పాల్గొన్నాయని, కానీ చిత్తశుద్ధి ఎవరికి ఉందో మనం ఆలోచనల చేయాలన్నారు. చాలా మంది ప్రకటన చేశారు కానీ, ఏ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బంద్‌లో ఉన్నారో ఆలోచన చేయాలన్నారు. చిత్తశుద్ధి లేని శివుని పూజ ముందుకు పోదన్నారు. 9 షెడ్యూల్‌లో చేర్చటానికి చేస్తున్న పోరాటంలో సిపిఐ పార్టీ సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తుందన్నారు. ప్రత్యక్షంగా కూడా పాల్గొంటుందన్నారు. తెలంగాణ ఉద్యమం తరువాత చిరంజీవులు, విశారధన్ మహారాజ్, జస్టిస్ ఈశ్వరయ్య బిసి సమాజం కోసం అనేక రకాలుగా, భావజాల వ్యాప్తికి వారి శక్తినంతా బిసి ఉద్యమానికి దారపోస్తున్నారని ప్రశంసించారు. శత్రువుని ఏకాకిని చేస్తేనే తప్పుకుండా విజయం సాధిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఒకనాడు వ్యతిరేకించిన శక్తులు కూడా ప్రజల ఆకాంక్షను గుర్తించిందన్నారు. సిపిఐ తెలంగాణ ఉద్యమానికి తీర్మానం చేసిన మొట్టమొదటి పార్టీ అని సత్యం గుర్తు చేశారు. కుట్రలు, కుతంత్రాలను అడ్డుకొని, 9 షెడ్యూల్ చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొద్దామన్నారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగానే బిసి ఉద్యమాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి, బిసి రిజర్వేషన్‌లు సాధిద్దామన్నారు.

**ప్రభుత్వాలు అనుకుంటే గంటలో రిజర్వేషన్లు: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుకుంటే గంటలో రిజర్వేషన్లు వస్తాయని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా బిసి రిజర్వేషన్‌లను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రిజర్వేషన్‌ల బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

**మోదీ, కెసిఆర్ ఎందుకు మాట్లాడరు : పూర్ణచంద్రరావు**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లపై బిజెపి ఎందుకు మాట్లాడదని అఖిలభారత బహుజన సమాజ్ పార్టీ (ఎఐబిఎస్‌పి) జాతీయ సమన్వయకర్త, రిటైర్డ్ డిజిపి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్‌లపై ఇప్పటివరకు నోరు మెదపని కెసిఆర్, జూబ్లీహిల్స్ బిసి ఎమ్మెల్యే అభ్యర్థిని రౌడీషీటర్‌గా పేరుపడిన ఎన్నుకోవద్దని చెప్పడానికి సమయం దొరికిందా అని ప్రశ్నించారు. కానీ బిసి రిజర్వేషన్‌లపై మాట్లాడడానికి నోరు రాలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్‌కీ బాత్‌లో చాలా చిన్న చిన్న విషయాల గురించి కూడా మాట్లాడతారని, మరి ఇంత పెద్ద విషయం గురించి ఆయన ఎందుకు ప్రస్తావించారని ప్రశ్నించారు.

# అన్ని చర్యలు చేపట్టాలి

## అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కర్నూల్‌లో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిజేశారు. ఈ ఘటనపై ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్ రామకృష్ణారావు, డిజిపి శివధర్‌రెడ్డితో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు జెన్‌కో సిఎండి హరీష్‌ను వెంటనే ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. గద్వాల కలెక్టర్, ఎస్‌పిలు అక్కడే అందుబాటులో ఉండాలని, బాధిత కుటుంబాలకు అండదండగా ఉండాలని సూచించారు. మృతుల గుర్తింపుతో పాటు క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయం అందించే చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.

**బాధిత కుటుంబాలను ఆదుకుంటాం**

కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడ్డ తెలంగాణ ప్రాంతానికి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ప్రమాద ఘటనా స్థలాన్ని శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా అధికారులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారని, పదిమంది గాయాలతో బయటపడ్డారన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. మృతి చెందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షలు, గాయపడ్డ వారికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారన్నారు. ఈ ప్రమాదం బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోనూ 2013లో పాలెం వద్ద జరిగిన ఘటనలో 48 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు సుశిక్షకులైన డ్రైవర్లను నియమించుకునేలా, రవాణా శాఖ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. మంత్రితోపాటు తెలంగాణ జెన్‌కో సిఎండి హరీష్, అలంపూర్ ఎంఎల్‌ఎ విజయుడు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్, ఎస్‌పి శ్రీనివాసరావు, డిఎస్‌పి మొగిలయ్య. ఆర్‌డిఒలు అలివేలు, ఉండవెల్లి ఎంఆర్ఒ ప్రభాకర్ తదితరులున్నారు.

**విచారం వ్యక్తం చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ..**

21 మంది మరణించిన బస్సు దుర్ఘటనపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తన ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేసారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ దారుణ ఘటన మన రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని, ఇటువంటి విషాద సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియచేస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

**హెల్ప్‌లైన్ ఏర్పాటు..**

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న బస్సు ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించేందుకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. హెల్ప్‌లైన్ నెంబర్లు.. 9912919545 ఎం.శ్రీ రామచంద్ర, అసిస్టెంట్ సెక్రటరీ, 9440854433 ఈ.చిట్టిబాబు, సెక్షన్ ఆఫీసర్‌లను సంప్రదించాలి.

## ఆహుతైన ప్రాణాలు
(మొదటి పేజీ తరువాయి)

వైద్యశాలలో, కొందరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికి త్స పొందుతున్నారు. రోడ్డుపై వెళుతున్న వాహనదారులు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీసులు, అగ్నిమాపక వాహనం అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆరుగురు, బీహార్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఒక్కొక్కరు, తమిళనాడుకు ఇద్దరు, తెలంగాణకు చెందిన ఆరుగురు, కర్నాటకకు చెందిన ఇద్దరు ఉన్నారు. మరో మృత దేహాన్ని గుర్తించాల్సి ఉంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన రమేష్ దంపతులతోపాటు కుమార్తె, కుమారుడు నలుగురూ కాలిబూడిదైనట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులను కోల్పోయిన మరికొందరు కన్నీరు మున్నీరు అవుతున్నారు. గుర్తుపట్టలేని విధంగా శరీరాలు కాలిపోవడంతో రక్తపు ముద్దలను తీసి డీఎన్ఏ టెస్టుకు పంపిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ ఎ.సిరి, డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్‌పాటిల్, జేసీ నూరుల్‌కమర్, కమిషనర్ విశ్వనాథ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. సంఘటన విషయం తెలుసుకున్న ప్రదాని నరేంద్రమోదీ, రాష్ట్ర పతి ముర్ము, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటపై ఉలిందకొండ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అదనపు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

**ప్రమాదంలో సజీవదహనం అయినవారు :** కర్నాటకకు చెందిన ఫీలోమెన్‌బేబీ (64) కిషోర్ కుమార్ (41) తమిళనాడుకు చెందిన ప్రశాంత్ (32), యువన్‌శంకర్‌రాజ్ (22) తెలంగాణాకు చెందిన ఆర్గా బంధోపాధ్యాయ (23) మేఘనాథ్ (25), చందన (23) సంధ్యారాణి (43), అనూషా (22), గిరిరావు (48), బీహార్‌కు చెందిన అమరీత్‌కుమార్ (18), బాపట్లకు చెందిన ధాత్రి (27) రమేష్, అనూషా దంపతులతోపాటు వారి కుమారుడు శషాంక్, కుమార్తె మమత, ఒడిశాకు చెందిన కె.దీపక్‌కుమార్ (24) ఉన్నారు. వివరాలు లేని మరో వ్యక్తి కాలిబూడిదైపోయారు. వీరితోపాటు బైక్ నడుపుతున్న కర్నూలు జిల్లా బి.తాండ్రపాడుకు చెందిన శివశంకర్ (24) మృతి చెందారు.

**ఎపి మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు**

ప్రమాదంగురించి తెలుసుకున్న ఎపి రాష్ట్ర హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని పరిశీలించారు. రోడ్డు ప్రమాదంలో 20 మంది సజీవదహనం సంఘటన చాలా దురదృష్టకరమని, బైక్ స్పార్క్ వల్లనే మంటలు వ్యాపించి దుర్ఘటన చెందిన నట్లు ప్రాథమిక విచారణలో



తెలిసిందని, 27 మంది సురక్షితంగా బయటపడ్డారని, ప్రమాదంపై అన్ని కోణాల నుండి దర్యాప్తు చేపడతామని మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఘటనపై 16 ఫ్లోరెన్సిక్ టీంలు వేశామని, 13 టీంలు డీఎన్ఏ, రెండు ప్రమాదం జరిగినపుడు వచ్చిన బ్లాసింగ్ సౌండ్‌పై, రెండు రసాయపరమైన విశ్లేషణ సంబంధించి టీంలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని, అదనపు డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నారని తెలిపారు. డీఎన్ఏలు చేసి మృతదేహాలు ఆ కుటుంబాలకు అందచేయడం జరుగుతుందన్నారు. ఘటనపై పోలీసుల, రెవిన్యూ, రవాణా శాఖ అధికారులతో హైపర్ కమిటీ వేస్తామన్నారు. ఏపీకి చెందిన మృతుల కుంటుబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో మాట్లాడి ఎక్స్‌గ్రేషియా అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## లోపాలు సహించం
(మొదటి పేజీ తరువాయి)

90 శాతం లబ్ధిదారులు ఎఫ్ఆర్ఎస్ విధానంలో సరుకులు అందుకుంటుండగా, దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక కొత్త చిన్నారి చేరేలా చర్యలు తీసుకోవాలని, ప్లే స్కూళ్ల స్థాయిలోనే విద్యా నాణ్యత ఉండేలా తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని సూచించారు. ఈ నెలలో ఇప్పటి వరకు గర్భిణుల హాజరు 80 శాతం బాలింతల హాజరు 85 శాతం ఉండటం పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల హాజరు ప్రస్తుతం 68 శాతం ఉండగా, దాన్ని 90 శాతానికి పెంచే లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా పురోగతి నివేదికలను సమర్పించాలని మంత్రి అన్నారు.

**బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలువాలి**

బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే శక్తి సదనాలు, స్టే హోమ్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమీక్షలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా పాల్గొన్నారు.

## ఎసిబిలో అవినీతి!
(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే విచారించారు. అయినప్పటికీ అక్రమాస్తుల కేసులో వారికి ఆశించిన ఆస్తులు కనిపించకపోవడంతో అధికారులు బినామీలను బెదిరించి దండుకునే దారి ఎంచుకున్నారు.

ఆదాయానికి మించి ఆస్తుల కేసులో పట్టుకున్న నిందితుడిని ఆగస్టు 30న రిమాండ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో నిందితుడు సెప్టెంబర్ 30 వరకు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ సమయంలో నిందితుడి వాట్సప్‌లో హసన్‌పర్తికి చెందిన 711 సర్వేనంబర్‌లో 36 గుంటల భూమికి సంబంధించి పత్రాలను ఎసిబి అధికారులు గుర్తించారు. అయితే ఆ భూమి క్రయ విక్రయాలతో సదరు నిందితునికి ఏలాంటి సంబందం లేదని విచారణలో తేలింది. కాగా ఆ భూమికి సంబంధించి హైదరాబాద్ కు చెందిన ఓ యువకుడిని ఎసిబి అధికారులు విచారణకు పిలిపించారు. ఈ కేసులో నిందితునితో సంబంధాలు ఉన్నాయని అతనికి చెందిన 36 గుంటల భూమి సీజ్ చేస్తామని వేధింపులతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో భయాందోళనలకు గురైన యువకుడు తన సమీప బంధువుకు విషయం చేరవేశాడు. ఈ వ్యవహారం నుంచి ఆ యువకుడిని తప్పించేందుకు హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ స్థాయి అధికారి రంగ ప్రవేశం చేశాడు. ఈ కేసులో బినామీలను ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు రూ.1 కోటి రూపాయాలు ఇవ్వాలని అవినీతి దండు డిమాండ్ చేయగా అందుకు రూ. కోటి ఇచ్చే విధంగా సెప్టెంబర్ 8న ఒప్పందం కుదిరింది. లంచం డబ్బులు ఎక్కడికి తెచ్చి అందజేనేందుకు ఎసిబికి చెందిన అధికారి తన మిత్రుడైన మరో అధికారితో మంతనాలు జరిపి, ఇందులో భాగంగా తాను ఉంటున్న ప్రాంతాన్ని వాట్సప్ లోకేషన్ షేర్ చేశాడు. వరుసగా బెదిరింపులు వస్తుండటంతో బాధితుల్లో ఒకరు 20లక్షల రూపాయలను తెలిసిన వారి దగ్గర అప్పులు చేసి గత నెల 11న వరంగల్ లోని పిస్తా హౌస్ హోటల్ వద్ద సదరు ఎసిబి అధికారి తరపున వచ్చిన వారికి ఇచ్చాడు. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమిటంటే డబ్బు తీసుకున్న ఇద్దరిలో ఒకరు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఓ విభాగంలో డిఎస్‌పిగా పని చేస్తుండటం విశేషం. వెరసి గత నెల 11న రాత్రి 10.45 నిమిషాల సమయంలో హైదరాబాద్ నగరానికి చెందిన నార్కొటిక్ విభాగంలో పనిచేస్తున్న ఎసిపి వరంగల్ లో ఉంటున్న ఎసిబి అధికారికి రూ. 20లక్షలు ముట్టచెప్పాడు. అయితే ఈ కేసులో 15 రోజుల పాటు బినామీలను ఇబ్బంది పెట్టకుండా వదిలేశారు. మిగిలిన రూ.80 లక్షలు ముట్టకపోవడంతో తిరిగి ఆ కేసులో బినామీలకు వేధింపులు, బెదిరింపులు మొదలయ్యాయి. కాగా ఈకేసులో రూ.కోటి మేరకు లంచం మొత్తాలు ఖరారు కావడం, ఇందులో రూ. 20 లక్షలు చేతులు మారడం, వీరికి సహకరించిన అధికారులంతా ఒకే బ్యాచ్ కావడం కొసమెరుపు. తమ వద్ద లంచం డబ్బుల గురించి మాట్లాడిన సెల్ ఫోన్ ఆడియో రికార్డులు సైతం ఉన్నాయని బాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు బాధితులు ఎసిబి అదనపు డిజికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై విచారణ సాగుతుందని ఎసిబి వర్గాలు బాధితుడికి సమాచారం అందించాయి. బాధితులు చెప్పినట్లు విచారణలో తేలితే ఇద్దరు డిఎస్‌పిలు సస్పెండ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.




# జనరల్
## STATE & REGIONAL NEWS

## 'పార్టీ ఫిరాయింపుల'పై స్పీకర్ విచారణ

### 31 వరకు అసెంబ్లీ పరిసరాల్లో పోలీసు ఆంక్షలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** 'పార్టీ ఫిరాయింపుల'పై దాఖలైన అనర్హత పిటిషన్‌పైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. శాసనసభలోని స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన విచారణకు ఎంఎల్ఎల తరపున వారి న్యాయవాదులు హాజరయ్యారు. టి.ప్రకాశ్ గౌడ్, కాలే యాదయ్య,బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిలపై దాఖలైన పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా ఇరువైపుల న్యాయవాదులు తమ వాదనలను వినిపించారు. ఈ పిటిషన్లకు సంబంధించి ఇరు వర్గాల వారు తమ వద్ద ఉన్న ఆధారాలను, అఫిడవిట్లను స్పీకర్‌కు సమర్పించారు. కాగా విచారణల నేపథ్యంలో ఈనెల 31వ తేదీ వరకు అసెంబ్లీ పరిసరాల్లో పోలీసు ఆంక్షలు అమలులో ఉంటాయి.

# విజ్ఞాన వినియోగంతో ఉజ్వల భవిష్యత్తు



### పరిశోధనలతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి
### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ప్రజాపక్షం/గజ్వేల్ :** విజ్ఞాన వినియోగంతో పరిశోధన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, జాతీయ ప్రమాణాలతో కూడిన కావేరి విత్తన పరిశోధన కేంద్రం ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారం శివారులోని కావేరి విత్తన పరిశోధన కేంద్రం, కావేరి విశ్వవిద్యాలయం పరిశీలించి ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్‌ను ఛాన్సలర్ భాస్కరరావుతో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి వాటి ఫలాలు రైతులకు చేరువ చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను పొంది మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. నూతన సాంకేతికతతో అద్భుత వంగడాలు, ఆహార సంపద సృష్టించి దేశ పునర్నిర్మాణంలో కావేరి విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. యువ శాస్త్రవేత్తలకు అద్భుతాలు సృష్టించే సత్తా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని తమలోని సత్తా చాటాలని చెప్పారు. దేశంలోనే మొట్టమొదటి అగ్రిటెక్ యూనివర్సిటీ కాగా, ఆధునిక సాంకేతికత జోడించి పరిశోధన క్షేత్రస్థాయిలో ఇక్కడి విద్యార్థులు విశిష్ట సేవలు అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, భవిష్యత్తు, ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు ప్రాధాన్యత ఇస్తూ విభిన్న రంగాల విజన్‌తో ముందుకు వెళ్తున్న కావేరి విత్తన పరిశోధన కేంద్రం చక్కటి ఫలితాలు సాధించి ఖ్యాతి గడించాలని స్పష్టం చేశారు. డ్రోన్ టెక్నాలజీ అభివృద్ధితో నిరంతర ఆవిష్కరణలు జరగాలని, దైనందిన జీవితంలో డ్రోన్ టెక్నాలజీ ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. పర్యావరణానికి హాని జరగ కుండా సహజ సిద్ధంగా లభించే సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారం పెరిగి ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు సాధించాలని వివరించారు. మొదటగా కావేరి సంస్థలు సాధించిన పురోగతి, క్షేత్రస్థాయి పరిశోధనలు, అధునాతన వసతులు, ఎంటమాలజీ, పాథాలజీ, బ్రీడింగ్ , ఫిజియోలజీ ల్యాబ్స్ తదితర పరిశీలించగా, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల డ్రోన్ టెక్నాలజీ, రోబో టెక్నాలజీ, 3డి ప్రింటింగ్, ఏఆర్ అండ్ విఆర్ మోడల్స్, అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ తిలకించారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ కావేరి యూనివర్సిటీ అద్భుత పరిశోధనలతో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కావేరి సీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి మనోబలం చేకూరుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్, ఏసిపి నర్సింలు, ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వో రఘువీరా రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పొలసాని, అగ్రికల్చరల్ డీన్ ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడిగా పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులు

### ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం
### ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక భేటీ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అడ్వాన్సుడ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. ఇక్కడి ప్రముఖ విద్యాసంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్‌లు, కోఇన్నోవేషన్ ఇనిషియేటివ్స్ ను చేపట్టాలని కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఉమ్మడి పరిశోధన, ఇన్నోవేషన్ బేస్డ్ కొలాబరేషన్, అకడమిక్ ఎక్స్ఛేంజ్, స్టార్టప్‌ల భాగస్వామ్యం తదితర అంశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, టీ హబ్, టీ వరక్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలకు ఈ భాగస్వామ్యం మరింత ఊతమిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్' మారేందుకు అవసరమైన ఎకో సిస్టం కలిగిన తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ వైస్ ప్రోవోస్ట్ ప్రొఫెసర్ మ్యాథ్యూ గిలెస్పీ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి పరిశోధనలు, సం యుక్త ప్రాజెక్టులను చేపట్టేందుకు వీలుగా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ లే హైవూ, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్ థామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

**విక్టోరియా పార్లమెంట్'ను సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు**

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం 'విక్టోరియా పార్లమెంట్'ను సందర్శించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ 'లీ తార్లామిస్', పార్లమెంటరీ సెక్రటరీ 'షీనా వాట్' ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లెజిస్లేటివ్ ప్రొసీజర్స్, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనాల తయారీలో పౌరుల భాగస్వామ్యం పెరిగినప్పుడే పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను వారికి వివరించారు. ట్రాన్స్‌పరెంట్, టెక్నాలజీ ఎనేబుల్డ్ సిటిజన్‌డ్రివెన్ గవర్నెన్స్ మోడల్స్ రూపకల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చెప్పారు. 'తెలంగాణ – విక్టోరియా' మధ్య ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్‌ను పెంపొందించేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రగతిశీల విధానాలను అనుసరిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తున్న 'తెలంగాణ' లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని 'లీ తార్లామిస్', 'షీనా వాట్' తెలిపారు. 'తెలంగాణ విక్టోరియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఇంటింటికీ శతాబ్ది ఉత్సవ సందేశం

### బహిరంగ సభకు భారీ జన సమీకరణ
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు శతాబ్ది ఉత్సవ సందేశాన్ని ఇంటింటికి తెలియజేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. వందేళ్ల కాలంలో చేసిన త్యాగాలు, జరిపిన పోరాటాలను మననం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. రఘునాథపాలెం మండల సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సభలో కూనంనేని మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో అధికారం లేకుండా వందేళ్లు ప్రజల పక్షాన నిలిచిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య సమరంలోనూ ఆ తర్వా త అనేక పోరాటాలను నిర్వహించిందని కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారితో లాలుచిపడుతున్న సమయంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిం ది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కనీస ఊసు కూడా లేని మతోన్మాద బిజెపి దేశం కోసం ప్రాణాలు అర్పించిన కమ్యూనిస్టులను తక్కువగా అంచనా వేయడం విడ్డూరంగా ఉందన్నారు. స్వాతంత్ర్య అనంతరం ప్రజ ల హక్కుల కోసం, సంక్షేమం కోసం పోరాడిందని దున్నే వానికే భూమి దక్కాలని పోరాడిన పార్టీ సిపిఐ మాత్రమేనని కూనంనేని తెలిపారు. బ్యాం కుల జాతీయకరణ, రాజభరణాల రద్దు లాంటి అనేక సంస్కరణల వెనక కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు దాగి ఉన్నాయన్నారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పోరాట పురిటిగడ్డ ఖమ్మం వేదిక కానుండటం అభినందనీయమన్నారు. ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటానికి ఒక విశిష్ట స్థానం ఉందని అటువంటి సువర్ణక్షర లిఖిత పోరాటంలో ఖమ్మం జిల్లా కీలక భూమిక పోషించిందన్నారు. డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు లక్షలాది మంది హాజరయ్యేలా ప్రతి సిపిఐ కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, శింగు నర్సింహారావు, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి , తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, మదుపల్లి లక్ష్మ ణ్, జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, శ్రవణ్, సైదా, అర్బన్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**FORMAT C-1**

*(for candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India & Anr.)*

**Name and address of candidate** : **NAVEEN YADAV. V**
H.No.8-3-229/S/3/5, Rahmath Nagar,
Yousufguda Check post, Yousufguda,
Hyderabad – 500045.

**Name of Political Party** : **INDIAN NATIONAL CONGRESS**

**Name of Election** : **BYE ELECTION TO THE TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY**

**Name of Constituency** : **61-JUBILEE HILLS**

I, **NAVEEN YADAV. V**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status Ofcase(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 575/2021 C.C No. 12608/2021 dt: 26-11-2021 | Examination of accused | U/S. 109, 505(2) & 506 of IPC. Abatement of any Offence, Conducting to public mischief and criminal intimidation |
| 2 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 95/2021 CC No. 11727/2021 dt: 27-10-2021 | Examination of accused | U/S. 506 of IPC. Criminal Intimidation |
| 3 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 93/2021 C.C No. 10432/2021 dt: 01-09-2021 | Examination of accused | U/S. 420 & 506 of IPC Cheating and Criminal Intimidation |
| 4 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 55/2021 C.C No. 8134/2021 dt: 30-06-2021 | Examination of accused | U/S. 341, 506, 509 r/w 143 of IPC Wrongful Restraint, Criminal Intimidation |
| 5 | III ACMM, Nampally, Hyderabad | FIR No. 395/2006, Jubilee Hills PS, Jubilee Hills, Hyderabad dt: 01-11-2006 | Summons to accused | Under section. 406, 420 & 506 of IPC. Criminal Breach of Trust, Cheating & Criminal Intimidation |
| 6 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 340/2021, Jubilee Hills PS, Jubilee Hills, Hyderabad Dt: 2-7-2021 | Under investigation | Under Section. 188, 419, 420, 427, 447, 467, 468 & 471 of IPC and under Section 3 of PDPP Act. Trespass and deliberate disobedience of Order. |
| 7 | XIV ACMM, Nampally, Hyderabad | FIR No. 655/2025, Madhura Nagar Police Station, Hyderabad Dt: 06-10-2025 | Under investigation | 123(1), 123(2) Representation of People Act, 1951, 170,171,174 of BNS. Bribery, undue influence, or illegal inducements during elections |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description ofoffence(s) & punishment imposed | MaximumPunishment Imposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |


# సిఎంఆర్ బియ్యం నిల్వల్లో గోల్‌మాల్

### రూ.1.54 కోట్ల ధాన్యం మళ్లించిన రైస్ మిల్ యజమాని



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆయా ప్రాంతాల్లో శుక్రవారం జరిపిన దాడుల్లో సిఎంఆర్ బియ్యం నిల్వలను గోల్‌మాల్ చేసిన ఉదంతం వెలుగు చూసింది. భారీ మొత్తంలో సిఎంఆర్ ధాన్యం మళ్లించబడుతుందని విశ్వసనీయ సమాచారం అందడంతో సిద్దిపేట జిల్లాలోని ఎంఎం ఫుడ్ ప్రాసెసింగ్ పారాబాయిల్డ్ రైస్ మిల్లుపై ఆర్ సిపురం యూనియల్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2024–25 రబీ సీజన్‌కు సంబంధించిన 6,674 క్వింటాళ్ల సిఎంఆర్ నిల్వలు రూ.1.54 కోట్ల విలువైన మళ్లించారని కనుగొన్నారు. రైస్ మిల్లర్‌పై తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులకు విజిలెన్స్ అధికారులు ఫిర్యాదు చేశారు.

**ఆకస్మిక రూట్ చెక్..**

హైదరాబాద్ సిటీ1 యూనిట్ విజిలెన్స్, ఎంవిఐ, రాయల్టీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ మైన్స్ డిపార్ట్‌మెంట్, వాణిజ్య పన్ను అధికారితో కలిసి గురువారం మధ్య రాత్రి 11:00 నుండి మరుసటి రోజు ఉదయం 4:30 వరకు పటాన్‌చెరు, ముతంగి టోల్ గేట్, పరిసర ప్రాంతాలలో ఆకస్మిక రూట్ చెక్ నిర్వహించారు. ఓవర్ లోడ్ లైసెన్స్, పన్ను, పర్మిట్ మొదలైన వాటికి సంబంధించిన ఉల్లంఘనలకు ఎంవిఐ చట్టం కింద 10 కేసులు నమోదు చేశారు. వాహన డ్రైవర్లపై సుమారు రూ. 5,18,600 జరిమానా విధించారు. రెండు ఇటుకలు, దుమ్ము, ఇసుక రవాణాలో ఉల్లంఘనలకు మైనింగ్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. సుమారు రూ.27,198 జరిమానా విధించారు. రెండు జిఎస్టి చట్టం కింద కేసులు నమోదు చేసి రూ.1,82,712 జరిమాన విధించారు. రెండు రోజుల రూట్ చెకింగ్, తనిఖీ సమయంలో విధించిన మొత్తం పన్ను సుమారు రూ.7,28,51 నమోదు అయ్యింది. కరీంనగర్ యూనిట్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురు, శుక్ర రోజుల్లో ఆర్‌టిఎ విభాగం అధికారులతో కలిసి రాజీవ్ రహదరి (కరీంనగర్ పెద్దపల్లి రోడ్డు), మానకొండూర్ గ్రామం (కరీంనగర్ వరంగల్ రోడ్డు)లలో ఆకస్మిక రూట్ తనిఖీలు నిర్వహించి, గూడ్స్ వాహనాలను అడ్డగించి 18వాహనాలపై మోటార్ వాహనాల చట్టం కింద కేసులు నమోదు చేశారు. వీరికి రూ.6,50,000 చలానా విధించారు. నల్గొండ యూనిట్ ద్వారా ఆకస్మిక రూట్ చెక్‌ను సూర్యాపేట జిల్లా నాగారం మండలం చెన్నపూర్ గ్రామంలో ఉన్న మెస్సర్స్ విఎంఎన్ఆర్ స్టోన్ క్రషర్స్ (పి) లిమిటెడ్ ఆధీనంలో ఉన్న స్టోన్ క్రషింగ్ యూనిట్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగానికి చెందిన నల్గొండ యూనిట్ అధికారులు, సూర్యాపేట జిల్లా మైనింగ్ శాఖ అధికారులతో కలిసి 23న తనిఖీ చేశారు. మెస్సర్స్ విఎంఎన్ఆర్ స్టోన్ క్రషర్స్ (పి) లిమిటెడ్‌కు సంబంధించి ఎడి, ఎంఅండ్‌జి, సూర్యాపేట రికార్డుల క్షేత్ర తనిఖీ, ధృవీకరణ తర్వాత, కంపెనీ వివిధ పరిమాణాల బిల్డింగ్ స్టోన్, రోడ్ మెటల్ 3,252.00 ఎంటి అదనపు స్టాక్‌ను కలిగి ఉందని, పర్మిట్ ఫీజు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ట్రస్ట్) ఫీజు, స్టేట్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ మరియు ఐటీతో పాటు రూ.2,53,65,600 సాధారణ సీగ్నియోరేజ్ ఫీజును ఎగవేసినట్లు అనుమానిస్తున్నట్లు వెల్లడైంది. ప్రభుత్వ ఆదాయం లీకేజీని, ప్రభుత్వ నిధులు, సహజ వనరుల దుర్వినియోగాన్ని నివారించడానికి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కట్టుబడి ఉంది. ప్రభుత్వ నిధులు లేదా వనరులలో ఏవైనా అవకతవకలు లేదా దుర్వినియోగం జరిగితే విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# తృటిలో తప్పించుకున్న ఆరుగురు



మంగ సంధ్యారాణి, చందన



అనూష రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద శుక్రవారం అర్ధరాత్రి తరువాత జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు మృతి చెందగా మరో ఆరుగురు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. మెదక్ జిల్లా శివ్వాయిపల్లి మండలానికి చెందిన తల్లీకూతుళ్లు మంగ సంధ్యారాణి (43), మంగ చందన (23) సజీవ దహనం అయ్యారు. సంధ్యారాణి భర్త మస్కట్‌లో ఉండగా కొడుకు అలాహాబాద్‌లో ఉన్నారు. ఒకే కుటుంబంలో ఒకే ఘటనలో తల్లీ కూతుళ్లు చనిపోవడం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. ఇదే ప్రమాదంలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తకొండూర్‌కు చెందిన మహేశ్వరం అనూష రెడ్డి (27) మృతి చెందారు. అనూష బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంది. దీపావళి పండుగకి ఊరికి వచ్చిన తిరిగి వెళ్లే క్రమంలో రాత్రి ఖైరతాబాద్‌లో కావేరి ట్రావెల్స్‌కి చెందిన బస్సు ఎక్కింది. తప్పించుకున్న ఆరుగురి వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన మన్నెంపల్లి సత్యనారాయణ (27) గాయపడి ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన బడంత్ర జయసూర్య (24), కర్నూలు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. హయత్‌నగర్‌కు చెందిన అండోజ్ నవీన్ కుమార్ (26), గాయపడి చికిత్సలో ఉన్నారు. తెలంగాణకు చెందిన కపర్ అశోక్ (27) తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఎస్ఆర్‌నగర్‌కు చెందిన పునుపట్టి కీర్తి (28) ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్‌కు క్షేమంగా చేరుకున్నారు. తెలంగాణకు చెందిన వేణుగోపాల్ రెడ్డి (24) చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్నారు.


**తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం: మెదక్ జిల్లా**

Lr.No.E1/85/2025 తేదీ: 23.10.2025

ఇ-మెయిల్ : municipalitytoopran@gmail.com
కాంటాక్ట్ నంబర్ : 9849069769 / 9490066885 / 9866296751

కొటేషన్ టెండర్ నోటీసు

తూప్రాన్ మున్సిపాలిటీలో 2025-26 గ్రాంట్లకు నగరాభివృద్ధి మౌలిక సదుపాయాలు & అభివృద్ధి పనుల కింద సరఫరా మొక్కలు & చెట్లు, పూల మొక్కలు, పిల్లల ఆట పరికరాలు, పార్క్ పరికరాలు, పార్కులు, LED లైట్లు, స్తంభాలు, పిల్లల వినోద వస్తువులు, సందర్శకుల బెంచీల పనుల కోసం రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ & ఏజెన్సీల నుండి కొటేషన్లు ఆహ్వానించడమైనది.

| | | | |
|---|---|---|---|
| 1 | కొటేషన్ బిడ్ డాక్యుమెంట్ దాఖలుకు ప్రారంభ తేదీ | 25/10/2025 | 11.25 AM |
| 2 | కొటేషన్ బిడ్ డాక్యుమెంట్ ముగింపు తేదీ | 30/10/2025 | 3.10 PM |
| 3 | బిడ్ల స్వీకరణకు చివరి తేదీ & సమయం | 30/10/2025 | 3.25 PM |
| 4 | కొటేషన్ బిడ్ ప్రారంభ తేదీ (ఆర్థిక బిడ్ దశ) | 30/10/2025 | 3.40 PM |

మరిన్ని వివరాలు మరియు స్పష్టీకరణలను అన్ని పని దినాలలో కార్యాలయ వేళల్లో తూప్రాన్ మున్సిపాలిటీ కమిషనర్ లేదా మున్సిపల్ ఇంజనీర్ నుండి పొందవచ్చు.

సం/- మున్సిపల్ కమిషనర్
తూప్రాన్ మున్సిపాలిటీ

DIPR R.O. No. : 9653-PP/CL/ADVT/1/2025-26, Date: 24-10-2025



**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం**
**మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా**

ఆసక్తి వ్యక్తీకరణ ప్రకటన

1). Lr. No.E1/PMC/QUOTATIONS/122/2025-26, తేదీ: 24-10-2025.
2). LGSF టెక్నాలజీతో నిర్మించబడే ఆస్పిరేషన్ టాయిలెట్ యొక్క క్రింది వస్తువుల కోసం ప్రముఖ కంపెనీల నుండి రేట్లు పొందడానికి బహిరంగ మార్కెట్ నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనది.
3).
4). ఏజెన్సీలు / సేవా కేంద్రాలు.
1: బాహ్య ముఖం సిమెంట్ బోర్డులతో లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమ్ వర్క్‌పై బాహ్య గోడ వ్యవస్థ బయటి ముఖం. ఇంజనీర్-ఇన్-చార్జి నిర్దేశించిన విధంగా10 మి.మీ.ల మందంపాటి సిమెంట్ బాండెడ్ పార్టికల్ బోర్డు మొదలైన వాటిపై స్థిరపరచబడిన 8 మి.మీ.ల మందంపాటి సిమెంట్ బాండెడ్ పార్టికల్ బోర్డ్ కలిగిన బాహ్య ముఖం.
2: ఇంజనీర్ ఇన్-చార్జి నిర్దేశించిన విధంగా 12.5 మి.మీ.ల మందంపాటి జిప్సం ప్లాస్టర్ బోర్డ్ ( టైప్ B యొక్క సిమెంట్ ఫైబర్ బోర్డ్ 8 మి.మీ.ల మందం)తో లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమ్ వర్క్‌పై అంతర్గత గోడ ప్యానెల్స్‌ను బిగించడం.
3: ఇంజనీర్ ఇన్-చార్జి నిర్దేశించిన విధంగా 9 మి.మీ.ల మందంపాటి హెవీ డ్యూటీ ఫైబర్ సిమెంట్ బోర్డు మొదలైన వాటితో లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమ్ వర్క్‌పై తడి ప్రాంత గోడలు.
4: PUF ఇన్సులేటెడ్ శాండ్‌విచ్ ప్యానెల్‌లు 40 మి.మీ.ల మందం మరియు 30+2 మి.మీ.ల సాంద్రతతో 40+_2 Kg/m3 మొదలైనవి ఇంజనీర్-ఇన్-చార్జి నిర్దేశించిన విధంగా.
5: ఇంజనీర్ ఇన్-చార్జి నిర్దేశించిన విధంగా 100 మి.మీ.ల మందం కలిగిన రెసిన్ బాండెడ్ రాక్ ఉన్ని మొదలైన వాటితో థర్మల్ ఇన్సులేషన్.
6: ఇంజనీర్ ఇన్-చార్జి నిర్దేశించిన విధంగా గాజుగోడలు, హోల్లో సెక్షన్ అల్యూమినియం ముఖభాగం మరియు విండో షేడ్ మొదలైనవి.
7: వాటర్ ప్రూఫింగ్ & ఇన్సులేషన్ : పై కప్పు యొక్క ధ్వని మరియు తేమలేని ఉపరితలం మరియు ఇతర సంబంధిత వస్తువులకు వాటర్ ప్రూఫింగ్ చికిత్స ఇంజనీర్-ఇన్-చార్జి నిర్దేశించిన విధంగా.
5). కొటేషన్ల సమర్పణ ప్రారంభ తేదీ: 25-10-2025 11:00 AM
6). కొటేషన్లు సమర్పించడానికి చివరి తేదీ: 28-10-2025 3:00 PM
7). కొటేషన్లు ఓపెనింగ్: 28-10-2025 3:00 PM
8). మరిన్ని వివరాలకు సంప్రదించండి. కార్యాలయం పనివేళల్లో లేదా 9000631586, 7331164056.

సం/- కమిషనర్
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్.

DIPR R.O. No. : 9690-PP/CL/ADVT/1/2025-26, Date: 24-10-2025

## సిసిఐ కేంద్రాల్లో పత్తికి మద్దతు ధర



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : సిసిఐ కేంద్రాల్లో పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల బాలెంల గ్రామంలోని కాటన్ మిల్లులో (సిసిఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సిసిఐ కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సహించవద్దని, బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు. రైతులు తమ పత్తిని సిసిఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండేలా చూసుకోవాలన్నారు. పత్తిని సిసిఐ కేంద్రాల్లో విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ యాప్ ద్వారా స్లాట్‌బుక్ చేసుకోవాలని కోరారు. సిసిఐ కేంద్రాల్లో రైతులకు సరిపడ వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ముక్రం ఫసియోద్దీన్, మార్కెట్ సిబ్బంది ఖాసీం, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన రక్తదానం చేసి మాట్లాడారు. శిభిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా బాధపడుతున్న పిల్లల కోసం రక్తాన్ని సికిల్ సెల్ సొసైటి స్వచ్ఛంద సంస్థకు అందజేయనున్నట్లు తెలిపారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్‌పితోపాటు ఏఆర్ అదనపు ఎస్‌పి జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డిఎస్‌పి నరసింహాచారి, ఆర్‌ఎస్‌ఐలు కె అశోక్, రాజశేఖర్, స్పెషల్ పార్టీ సిబ్బంది రక్తదానం చేశారు. సూర్యాపేట పట్టణ ఆటో డ్రైవర్ యూనియన్ డ్రైవర్లు స్వచ్ఛందంగా శిభిరంలో పాల్గొని రక్తదాన యూనిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్న కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్, ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం ఉన్నారు.



## దళారుల చేతిలో మోసపోవద్దు

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/వలిగొండ** : తడిసిన పత్తిని కూడా మద్దతు ధరతోనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వలిగొండ మండలంలోని నాగారం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న వెంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్లు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల ఈ ఏడాది పత్తి పంట దిగుబడి బాగా తగ్గిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సీసీఐ వారు 8,110 మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నెలరోజుల ముందుగానే సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేక యాప్ ను కూడా రూపొందించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో దశరథ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదివి మంచిస్థాయిలో ఉండాలని ఏఆర్ డిఎస్‌పి నరసింహా చారి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్‌పి నరసింహ ఆదేశాలతో శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి డిఎస్‌పి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో గంజాయి పెద్ద సమస్యగా మారిందని విద్యార్థులు, యువత అవగాహన చేసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. అంతకు ముందు విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు, ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో వాటి వినియోగం గురించి వివరించారు. కేసుల ధర్యాప్తులో క్లూసీ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధులను తెలిపారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ చేస్తున్న సేవలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్టేషన్ ఎస్‌ఐలు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుందరంగా సదరం కేంద్రం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆధునీకరించిన వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని (సదరం) సుందరంగా తీర్చిదిద్దడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని వికలాంగుల దృవపత్రం జారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కాగా15 లక్షల రూపాయల వ్యయంతో ఇది వరకు ఉన్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రాన్ని ఆధునికరించడం జరిగింది.వాల్ పెయింటింగ్స్, డాక్టర్లు, రోగులు విడివిడిగా వేచి ఉండేందుకు విభాగాలు, టాయిలెట్లు, కుర్చీలు, ఫ్యాన్లు తదితర సౌకర్యాలన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆధునీకరించిన సదరం శిబిరంలో పనులు చివరి దశకు చేరుకోగా,పనులన్నీ పరిశీలించిన తర్వాత జిల్లా కలెక్టర్ వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, ఆర్ఎంఓ డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్లు రత్న, స్వప్న, రజని, వినయ్ తదితరులు ఉన్నారు.

## రైతు ప్రయోజనాలకు పెద్దపీట



**ప్రజాపక్షం/హాలియా:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించి దానితోపాటు బోనస్ కూడా అందిస్తూ రైతు ప్రయోజనాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మారేపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి మంచి ధర కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఈ కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి రైతులు గిట్టుబాటు ధర పొందడంతో పాటు అదనంగా సన్నధాన్యానికి అందిస్తున్న బోనస్ కూడా పొంది ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, మాలె సత్యనారాయణ రెడ్డి, భానుచందర్ రెడ్డి పాల్గొన్నారు.

## 31 వరకు ఆసరా పింఛన్లు పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇందుమూలముగా వివిధ రకముల చేయూత ఆసరా పింఛన్లు (అనగా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, చేనేత, కల్లుగీత, ఒంటరి మహిళ పింఛన్లు) పొందు పింఛనుదార్లకు ఈనెల 24 నుండి 31వరకు బట్వాడా చేయబడునని డిఆర్‌డిఓ యర్రబెల్లి.శేఖర్ రెడ్డి తెలిపారు. పింఛనుదారులు సంబంధిత పోస్టల్ ఆఫీస్‌కు నేరుగా వెళ్లి పింఛన్లు పొందలన్నారు.పింఛనుదారులు ప్రభుత్వము వారు ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు సాఫ్ట్ వేర్ ద్వారా పింఛను మొత్తం పొందవలెను. పింఛను పొందుటకు ఎటువంటి సొమ్ము చెల్లించ వలసిన అవసరము లేదన్నారు. పింఛను మొత్తము సొమ్ము రూ.16తో సహా అడిగి తీసుకోవాలని తెలియజేశారు.

## మెగా జాబ్ మేళాను రెండో రోజూ కొనసాగిస్తాం

### విశేష సంఖ్యలో నమోదు కావడంతో పొడిగించాం
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్** : ఈనెల 25న హుజూర్‌నగర్‌లో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్‌మేళాకు అనూహ్య స్పందన వచ్చిన నేపధ్యంలో రెండో రోజు కొనసాగించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సాయంత్రానికి జాబ్ మేళాలో పాల్గొనేందుకు నమోదు చేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 36వేలకు చేరిందని, ఆ సంఖ్య జాబ్‌మేళా సమయానికి 40వేలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. శనివారం హుజూర్‌నగర్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్న నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో ఏర్పడనున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని రెండో రోజు కొనసాగించనున్నట్లు స్పష్టం చేశారు. నమోదు చేసుకున్న అభ్యర్థులందరికి అవకాశం ఇవ్వాలన్న కోణంలోనే రెండో రోజుకు పొడగించిన నేపథ్యంలో అభ్యర్థులు కొంత మేర సహనం పాటించి తాపీగా ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద నిరుద్యోగ యువతీ, యువకులకు ఉన్న విశ్వసనీయతకు మెగా జాబ్‌మేళాలో పాల్గొనేందుకు నమోదైన అభ్యర్థుల సంఖ్య అద్దం పడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రూప్ 1, 2 ఉద్యోగ నియామకాల ప్రక్రియతో కలుపుకుని రెండేళ్ళ వ్యవధిలో 70వేల ఉద్యోగాలను భర్తీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం తాము ఇప్పుడు నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళా ఇంతటి స్పందన లభించిందన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలన్న సంకల్పం మేరకు నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో జాతీయ, అంతర్జాతీయ, స్థానిక పరిశ్రమలన్నింటిని కలుపుకొని మొత్తం 275 పరిశ్రమలు పాల్గొనేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. భాషా పరిజ్ఞానంతో పట్టణ ప్రాంత యువతీ యువకులకు ఉపాధి సునాయాసంగా లభిస్తుందని, వెనుకబడి ఉన్న గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న ధృడ సంకల్పంతో ఈ మేళా నిర్వహిస్తున్నామన్నారు. అటువంటి మెగా జాబ్‌మేళాలో పాల్గొనేందుకు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు పాల్గొనడం శుభపరిణామంగా అభివర్ణించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, జిల్లా ఎస్‌పి నరసింహ, జిల్లా అధికారులతో పాటు, డిఇఇటి, సింగరేణి కాలరీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొంటుంది

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/మోటకొండూరు** : రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకొంటుందని అన్నారు. అనంతరం చాడలో కొత్తోజు వనజ రవి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం యాట పొట్టేలు, పట్టు బట్టలు అందజేశారు. నూతన గృహ ప్రవేశం చేసినందుకు వారికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం బాలరాజు, తహసీల్దార్ నాగదివ్య, ఎంపిడిఓ ఇందిర, ఎపిఎం ఆనంద్, ఆలేరు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కోరారు. మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రానీ ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రైతులు ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ అందిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు. దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దన్నారు. రైతులు కేంద్రానికి ధాన్యాన్ని ఆరబెట్టి తేవాలని అన్నారు. మార్కెట్ నిర్వాహకులు రైతులకు నీడ మంచి నీరు అందేలా చూడాలని సూచించారు. అనంతరం మండలంలోని మురిపిరాల, రేగులకుంట, సర్వేపల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల తహసీల్దార్ లావణ్య, ఎంపీడీఓ రాములు నాయక్, డిఆర్‌డిఏ డీపీఎం బాలరాజు, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## తేమ 8 నుండి 12 శాతం లోపు ఉండాలి

### పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/మునుగోడు:** కాటన్ కార్పొరేషన్ సంస్థ ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పండించిన పత్తిని అమ్ముకోవడానికి కొత్త యాప్‌ని సృష్టించిందని సిసిఐ ద్వారా పత్తిని అమ్ముకునే రైతులు తప్పనిసరిగా యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచించారు. శుక్రవారం ఆమె మునుగోడు మండల కేంద్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సలాసర్ బాలాజీ కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సంవత్సరం అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని పత్తి రైతులు రెండు మూడు రోజులు ఆగి పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తేమ 8 నుండి 12 శాతం లోపు ఉండేవిధంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. మునుగోడు పత్తి కొనుగోలు కేంద్రం అతి ముఖ్యమైందని,ఎల్ 1 సెంటర్ గా ఉన్న ఈ కేంద్రంలో గతంలో రైతులు ఇతర జిల్లాల నుండి పత్తిని తీసుకు వచ్చే వారని, అప్పుడు జిల్లా రైతులు పత్తిని అమ్మడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. మునుగోడు కేంద్రంలో 19000 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసే సామర్థ్యం ఉన్నందున చుట్టుపక్కల రైతులకు పత్తి అమ్మకంలో ఎలాంటి ఇబ్బందిలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి బాలాజీ నింజె, చండూరూఆర్‌డిఓ శ్రీదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపి కృష్ణ ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తహసీల్దార్ నరేష్ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని కచలాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు.

## అకాల వర్షాలతో రైతన్న కంట కన్నీరు

### పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఐ

**ప్రజాపక్షం/గుండాల** : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వరి, జొన్న, పత్తి పంటలు పూర్తి స్థాయిలో నీట మునిగి కోత కోసే దశలో చేతికి రాకుండా పోయిందని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తీర కోత కోసే దశలో చేతికి రాకుండా పోవడంతో రైతన్న తీవ్ర ఆందోళనలో ఎటుపాలుపోలేని దశలో ఉన్నాడు. ఒక వైపు అకాల వర్షాలు, ఒక వైపు నకిలి విత్తనాల వలన రైతులు వేసిన పంట చేతికి వస్తుందో లేదో అని ఎదురు చూసే సమయానికి ఏదో రకంగా రైతన్నకు నష్టం వాటిల్లుతూనే ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల వద్దకు అధికారులను పంపించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## పదిలో అత్యధిక మార్కులు సాధిస్తే సైకిల్ బహుమతిగా ఇస్తా

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/వలిగొండ** : విద్యార్థులు పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్‌లో ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారని రోజు వస్తున్నారా లేదా ప్రిన్సిపాల్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎంత వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అందరూ కూడా ఇప్పటినుండే వార్షిక పరీక్షల కోసం ప్రిపేర్ కావాలని సూచించారు. రోజు స్కూల్‌కి రావాలి ఎట్టి పరిస్థితుల్లో కూడా సెలవులు పెట్టకూడదు అన్నారు. 10వ తరగతి అత్యధిక మార్కులు సాధిస్తే మీకు బాసర ట్రిపుల్ ఐటి లాంటి పెద్ద ఇనిస్టిట్యూట్‌లో సీటు వస్తుందని, దానితో మీ భవిష్యత్ బాగుంటుందని జీవితంలోలో స్థిర పడవచ్చన్నారు. గత విద్యా సంవత్సరంలాగే ఈ విద్యా సంవత్సరంలో కూడా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సైకిల్ బహుమతిగా ఇస్తూ మీ తల్లిదండ్రులకు సన్మానం చేయడం జరుగుతుందని, అలాగే జిల్లాకు కూడా మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నవంబర్19న గిరిజన బంజారాల రిజర్వేషన్-50 సంవత్సరాల స్వర్ణోత్సవం

### పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మాజీ ఎంపి రవీంద్ర నాయక్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఢిల్లీలో నవంబర్ 19న జరిగే గిరిజన బంజారాల రిజర్వేషన్50 సంవత్సరాల స్వర్ణోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు.శుక్రవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో స్వర్ణోత్సవ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ గారు మాట్లాడుతూ ఢిల్లీలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఈ స్వర్ణోత్సవ కార్యక్రమంలో గిరిజనులంతా పాల్గొనాలని పేర్కొన్నారు.గిరిజనుల అభివృద్ధికి మొదటి నుంచి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు.మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ గిరిజన బంజారాల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవం సందర్భంగా స్వర్గీయ ఇందిరా గాంధీకి పుష్ప మాల్యార్పణ, సోనియాగాంధీకి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రధాని ఇందిరా గాంధీ హయంలో డీఎన్టీలో గిరిజన తెగలను ఎస్టిలో చేర్పించడం జరిగిందని పేర్కొన్నారు. గిరిజనులంతా స్వర్ణోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బధ్యానాయక్, పలువురు గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.

## పంటకు పరిహారమేది.... పట్టించుకునే దిక్కేది!

### అకాల వర్షాలతో నష్టపోతున్న వరి రైతులు...
### పరిహారం చెల్లింపులో పట్టించుకునేది ఎవరు?
### గత రెండేళ్లుగా అకాల వర్షాలతో నష్టపోతున్న రైతులు

**ప్రజాపక్షం/హాలియా:** ఆరుగాలను శ్రమించి ఎన్నో వ్యయ ప్రాయసల కోర్చి పండించిన పంటలు... తీరా చేతికొచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపానికి గుర్రై తీవ్రంగా దెబ్బతింటున్నాయి... కారణమేదైనా గత రెండేళ్లుగా వరి పంట సాగు చేస్తున్న రైతులు అకాల వర్షాల దాటికి తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రకృతిలో వచ్చిన మార్పుల వలన కురుస్తున్న వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందక రైతులు అప్పుల పాలవుతున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ ఖరీఫ్‌లో సాగుచేసిన సన్న రకం ధాన్యం, బిపిటి వరి చేతికి వచ్చి కోతకు సిద్ధమైంది. ఈ తరుణంలో కురుస్తున్న వర్షాలకు ఈదురు గాలులకు పంట నేలమట్టమై తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ సమయంలో పంటకోసినా తీసుకునే దిక్కు లేక గిట్టుబాటు ధర రాదనే భయంతో బిక్కుబిక్కుమంటున్నాడు. ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగుచేసిన సన్న రకాలు దాదాపు 40శాతం పైగానే కోతకు వచ్చాయి. అయితే సన్నాలకు బోనస్ వస్తుందనే ఆశతో రైతులు పెద్ద మొత్తంలో వీటిని సాగు చేశారు. ప్రస్తుతం పంట కోసే స్థితిలో రైతులు లేకపోవడం కోసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమశాతం రావడం అసాధ్యమనే భయం రైతుల్లో నెలకొంది. ఈ క్రమంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లినా తమకు వచ్చే ప్రయోజన కంటే నష్టమే ఎక్కువ అని రైతులు వాపోతున్నారు. అందువలన అధికారులు ప్రస్తుతం పంట చేతికి వచ్చి నేలకొరిగి పూర్తిగా దెబ్బతిన వాటినే క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు తగిన నష్టపరిహారం అందేలా తక్షణం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు


### ఎస్‌పి శరత్ చంద్ర పవార్



**ప్రజాపక్షం/నల్లగొండ:** జిల్లాలో రౌడీ షిటర్స్ ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో వివిధ కేసులలో ఉన్న దాదాపు 40 మంది ముఖ్యమైన రౌడీ షిటర్లకు పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని శుక్రవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో జిల్లా ఎస్పీ వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలు ఆర్థిక,భూసెటిల్మెంట్లు లాంటివి చేస్తూ సామాన్య ప్రజలపై దౌర్జన్యాలు, బెదిరింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి, టు టౌన్ సిఐ రాఘవరావు,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,ఆర్ఐ హరి బాబు,టుటౌన్ ఎస్.ఐ సైదు లు, రూరల్ ఎస్ఐ సైదా బాబు తదితరున్నారు.

**రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా రక్తదాన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. శుక్రవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్త దాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి ప్రారంభించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసులతో పాటు యువకులు ఎక్కువ అధిక సంఖ్యలో పాల్గొని దాదాపు 150 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చే యబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్‌పి రమేష్,ఏ.ఆర్ డిఎస్‌పి శ్రీనివాస్ టు టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఐలు సంతోష్,శ్రీను,హరిబాబు, ఆర్.యస్. ఐలు కళ్యాణ్,రాజీవ్, సాయిరాం, సంతోష్, అశోక్, శ్రావణి సిబ్బంది యువత పాల్గొన్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## రేపటి నుంచి సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ 'సంకల్ప్ యాత్ర'

**పాట్నా:** దళిత నాయకుడు రామ్ నరేష్ రామ్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 26న బిహార్‌లోని భోజ్‌పూర్ ప్రాంతంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ 'సంకల్ప్ యాత్ర' నిర్వహించనుంది, అసెంబ్లీ ఎన్నికల వేళ 'సంకల్ప్ పాత్ర'ను ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్–లెనినిస్ట్) లిబరేషన్ సంకల్ప్ పాత్ర మహాఘట్‌బంధన్ మ్యానిఫెస్టోనుఅమలు చేయడానికి హామీగా నిలుస్తుందని వారు తెలిపారు. సిపిఐ(ఎంఎల్),సిపిఐ,సిపిఐ(ఎం) కాకుండా కాంగ్రెస్, ఆర్‌జెడి, విఐపిలను కలిగి ఉన్న మహాఘట్‌బంధన్ ఈనెల 28న బిహార్ కోసం మ్యానిఫెస్టోవిడుదల చేయనుంది. పరాస్జీగా పేరొందిన రామ్ 1995–2010 మధ్య బిహార్ అసెంబ్లీ సభ్యుడు, సిపిఐ(ఎంఎల్) వ్యవస్థాపక సభ్యులలో ఒకరుగా ఉన్నారు. అక్టోబర్ 26న ఆయన 15వ వర్ధంతి. భోజ్‌పూర్ జిల్లాలో సిపిఐ(ఎంఎల్)10కి.మీ.పాదయాత్రనిర్వహించనుంది.సిపిఐ(ఎంఎల్) జన్మస్థలంగా గుర్తించబడిన,పార్టీవ్యవస్థాపకనాయకులు జగదీష్ మాస్టర్, రామ్, రామేశ్వర్‌యాదవ్‌లతో చారిత్రాత్మక ఎక్వారీ నుండి యాత్ర ప్రారంభమవుతుంది.

# బిహార్ ఇంకా పేద రాష్ట్రమే

### ఎన్‌డిఎ మళ్లీ అధికారంలోకి వచ్చినా నితీష్ సిఎం కారు
### బిజెపి నితీశ్‌కుమార్‌ను హైజాక్ చేసింది : తేజస్వీ యాదవ్



**పాట్నా:**జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎ 20 సంవత్సరాలు రాష్ట్రంలో పాలన సాగిస్తున్నప్పటికీ బిహార్ ఇప్పటికీ పేద రాష్ట్రమేనని ఆర్‌జెడి నేత, ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు. పాలక కూటమి మళ్లీ అధికారంలోకివస్తే ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రి కాలేరని జోస్యం చెప్పారు. నితీష్ కుమార్‌ను బిజెపి హైజాక్ చేసిందని, గుజరాత్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు పరోక్షంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌షానుఉద్దేశించి బిహార్‌లో పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రం సర్కార్ బిహార్ రాష్ట్రంలో అవినీతి నాయకులను, నేరస్థులను కాపాడుతోందని మండిపడ్డారు. సహర్సా జిల్లాలో సిమ్రీ భక్తియార్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో తేజస్వీ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల తర్వాత ఎన్నికైన ఎన్‌డిఎ కూటమి శాసనసభ్యులు బిహార్ ముఖ్యమంత్రిని నిర్ణయిస్తారని అమిత్ షా స్పష్టం చేశారని, అయితే ఎన్‌డిఎ మళ్లీ అధికారంలోకి వస్తే నితీష్ కుమార్‌ను సిఎంను చేయరని తేజస్వీ అన్నారు.ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే స్వచ్ఛమైన ప్రభుత్వాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఫిర్యాదులను వినే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని, వారికి సరసమైన మందులు ఉద్యోగాలు సమకూరుస్తానని మాజీ డిప్యూటీ సిఎం అన్నారు. 'నా రాష్ట్రం పేదరికంలో ఉందని, నిరుద్యోగం, అవినీతి, నేర కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఒక బిహారీగా నేను బాధపడ్డాను. బిహార్‌లో 20 సంవత్సరాలు, కేంద్రంలో 11 సంవత్సరాలు ఎన్‌డిఎ పాలన ఉన్నప్పటికీ, రాష్ట్ర తలసరి ఆదాయం అత్యల్పంగా ఉందని, రైతులు ఇంకా పేదవారిగానే ఉన్నారని విమర్శించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 'బహ్రీ' (బయటి వ్యక్తులు) కాకుండా 'బిహారీ'కి ఓటు వేయాలని సహర్సా ప్రాంత ఓటర్లకు ఆర్‌జెడి నాయకుడు విజ్ఞప్తి చేశారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులతో సహా ప్రతిపక్ష నాయకులపై దర్యాప్తు సంస్థలను ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వంపై కూడా ఆయన ఆరోపించారు. లాలూ మోదీకి భయపడకపోతే, అతని కుమారుడు కూడా భయపడడు అని ఆయన అన్నారు. అవినీతి, నేరాలు లేని, వృద్ధికి పెట్టుబడులను ఆకర్షించే బిహార్‌ను ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం దేశంలోనే అత్యల్పంగా ఉందని, రైతులు, కార్మికులు దయనీయ స్థితిలో ఉన్నారని తేజస్వీ ఎత్తిచూపారు. తమకు ఒక అవకాశం ఇస్తే ఎన్‌డిఎ ప్రభుత్వం 20 సంవత్సరాలలో చేయలేనిది, 20 నెలల్లో చేసి చూపిస్తాము అని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే, ఎల్‌పిజి సిలిండర్ల ధరను దాదాపు రూ. 1,000 నుండి రూ. 500కి తగ్గిస్తానని, వృద్ధాప్య పెన్షన్‌ను రూ. 1100 నుండి రూ. 1,500కి పెంచుతానని, కాంట్రాక్టు కార్మికులు, కమ్యూనిటీ మొబిలైజర్ల సేవలను క్రమబద్ధీకరిస్తానని, బిహార్‌లోని ప్రతి ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని మరోసారి ఉద్ఘాటించారు. బిహార్ డిప్యూటీ సిఎంగా తన స్వల్ప కాలంలో సాధించిన విజయాలను కూడా యాదవ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు, 11 సంవత్సరాలలో 22 కోట్ల ఉద్యోగాల లెక్క ఎక్కడా? అని ఆయన ప్రశ్నించారు. అంతకు ముందు తేజస్వీ యాదవ్ పాట్నాలో విలేకరులతో మాట్లాడుతూ బిజెపి గుజరాత్‌లో ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి బిహార్‌లో విజయం కోసం చూస్తోందని, ఇది జరగదు అని అన్నారు. బిహార్‌లో ఆర్‌జెడి పాలనలో 'జంగల్ రాజ్' జరిగిందని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఆరోపణలకుస్పందిస్తూ,'ప్రధానమంత్రి స్వయంగా నితీష్ కుమార్ ప్రభుత్వం చేసిన 55 కుంభకోణాలను ప్రస్తావించారు. ఆయన ఏ చర్య తీసుకున్నారని ప్రశ్నించారు. భారతదేశంలో అత్యధిక నేర కార్యకలాపాలు బిజెపి పాలిత రాష్ట్రాలలోనే జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# గతంకంటే ఎన్‌డిఎ రికార్డుస్థాయి విజయాన్ని సాధిస్తుంది

### బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



**సమస్తిపూర్/బెగుసరాయ్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిహార్‌లోని సమస్తిపూర్, బెగుసరాయ్ జిల్లాల్లో నిర్వహించిన ర్యాలీల్లో పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బెయిల్ పై బయటకు వచ్చిన నడిపిస్తున్న ప్రతిపక్ష ఆర్‌జెడి, కాంగ్రెస్ కూటమిని ఓటర్లు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశా రు. ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి రికార్డు విజయాన్ని సాధిస్తుందని మోదీ ధీమా వ్యక్తంచేశారు. విచ్ఛిన్నమైన ప్రతిపక్ష ఇండియా కూటమి, సంఘటిత ఎన్‌డిఎ మధ్య వ్యత్యాసాన్ని గీయడానికి ప్రయత్నిస్తూ, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడియు, చిరాగ్ పాస్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా, ఉపేంద్ర కుష్వా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చాలతో కూడిన బిజెపి నేతృత్వంలోని సంకీర్ణం ఐక్యంగా అభివృద్ధిపై దృష్టి సారించిందని మోదీ అన్నారు. సమస్తిపూర్‌లో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి 'జన్ నాయక్' (ప్రజల హీరో) అనే బిరుదును కాంగ్రెస్ కార్యకర్తలు దొంగిలించడాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. 'అక్టోబర్ 2005లో మీ తల్లిదండ్రులు 'జంగల్ రాజ్' (ఆర్‌జెడి–కాంగ్రెస్ పాలన)ను అంతం చేశారు. సరిగ్గా 20 సంవత్సరాల తరువాత, మీ భుజాలపై పెద్ద బాధ్యత ఉంది, సుపరిపాలన (సుశాసన్)కు అనుకూలంగా ఓటు వేయడం ద్వారా శ్రేయస్సు (సమృద్ధి)ను సులభతరం చేయవచ్చు' అని మోదీ యువ ఓటర్లనుద్దేశించి పేర్కొన్నారు. నితీష్ కుమార్ నాయకత్వంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ పోరాడుతోందని మోదీ స్పష్టం చేశారు. గుజరాత్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో బిజెపి అధికారాన్ని నిలుపుకోగలిగిందని, మహారాష్ట్రలో కూడా సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నదని, బిహార్ ఎన్నికల్లో ఎన్‌డిఎ మునుపటి రికార్డులన్నింటినీ బద్దలు కొడుతుందని జోస్యం చెప్పారు. ప్రధాన మంత్రి ఇండియా కూటమిని 'మహాలత్ బంధన్' (భాగస్వాములు ఒకరినొకరు కర్రలతో కొట్టుకునే మహా కూటమి)గా ఆయన అభివర్ణించారు. ఇండియా బ్లాక్‌లోని రెండు అతిపెద్ద భాగస్వామ్య పక్షాలైన ఆర్‌జెడి, కాంగ్రెస్ నాయకులు అత్యంత అవినీతిపరులు, బెయిల్‌పై బయట ఉన్నారని ఆయన ఆరోపించారు. గత 11సంవత్సరాలలో, యుపిఎ ప్రభుత్వం కంటే రాష్ట్రం మూడు రెట్లు ఎక్కువ కేంద్ర సహాయాన్ని పొందిందని, నితీష్ కుమార్ అధికారంలోకి వచ్చినందుకు ప్రజలపై ప్రతీకారం తీర్చుకోవడానికి, రాష్ట్రానికి ఎటువంటి సహాయం అందించవద్దని కాంగ్రెస్‌ను ఆర్‌జెడి బ్లాక్ మెయిల్ చేసిందని ప్రధాని ఆరోపించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మూడేళ్లు ఉచిత భోజనం

**చెన్నై :** గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (జిసిసి)లోని పారిశుద్ధ్య కార్మికులకు మూడేళ్ల పాటు ఉచిత భోజనం అందించడానికి తమిళనాడు ప్రభుత్వం రూ.186.94 కోట్లకు పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. ఈ చర్య ద్వారా 512 ప్రదేశాలలో ప్రైవేట్ కాంట్రాక్టర్ల కింద పనిచేస్తున్న సిబ్బందితో సహా దాదాపు 29,455 మంది కన్జర్వెన్సీ కార్మికులకు భోజనం అందించడానికి జిసిసి దోహదపడుతుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, నీటి సరఫరా విభాగం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులో తెలిపింది. జిసిసి పరిధిలోని రెండు జోన్లలో వ్యర్థ పదార్థాలనిర్వహణకార్యకలాపాలనుప్రైవేటీకరించడం, ఉద్యోగాలను క్రమబద్ధీకరించడాన్ని నిరసిస్తూ పారిశుద్ధ్య కార్మికులు సుదీర్ఘంగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఆగస్టు 14న ప్రభుత్వం ప్రకటించిన ఆరు ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలలో ఉచిత భోజన పథకం ఒకటి. నిర్దేశిత వంటశాలలలో ఆహారాన్ని తయారు చేయడానికి పౌర సంస్థ మూడు సంవత్సరాల పాటు కాంట్రాక్టుపై క్యాటరింగ్ ఏజెన్సీని నియమిస్తుంది. ఫుడ్‌సేఫ్టీఅండ్‌స్టాండర్డ్స్అథారిటీ ఆఫ్ ఇండియానిబంధనలకుఅనుగుణంగాతయారుచేసిన భోజనాన్ని ప్యాక్ చేసి, సంబంధిత కార్యాలయాలలో పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేయబడుతుంది. ఈ పథకాన్ని మూడు సంవత్సరాల పాటు అమలు చేయడానికి మంజూరు చేయబడిన మొత్తం రెండవ, మూడవ సంవత్సరాలలో తయారీ, పంపిణీ ఛార్జీల కోసం 5 శాతం ఖర్చు పెరుగుదలను కవర్ చేసింది.

## యువత సాధికారతకు కృషి : మోదీ

**న్యూఢిల్లీ :** బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం యువతకు సాధికారత కల్పించడానికి కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలనుస్వల్పంగాకోల్పోయినఅభ్యర్థులనుప్రైవేట్ రంగంలో కాబోయే యజమానులతో అనుసంధానించడానికి మార్గాలను సృష్టించిందని చెప్పారు. 17వ రోజ్‌గార్ మేళాలో ప్రధానమంత్రి మోదీ రికార్డు చేసిన సందేశంలో దేశ విదేశాంగ విధానాన్ని కూడా యువకుల ఆసక్తినిదృష్టిలోఉంచుకుని రూపొందిస్తున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా జరిగిన రోజ్‌గార్ మేళాల్లో 51,000 మందికి పైగా అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నియామక లేఖలు అందుకున్నారు. రోజ్‌గార్ మేళాల ద్వారా ఇప్పటివరకు 11 లక్షలకు పైగా నియామక లేఖలు జారీ చేయబడ్డాయని ప్రధాని మోదీ చెప్పారు. ప్రభుత్వం 'ప్రతిభా సేతు పోర్టల్' అనే కొత్త చొరవను ప్రారంభించిందని ప్రధాని చెప్పారు, ఇది యుపిఎస్‌సి తుది జాబితాలో చేరి ఎంపిక కాని అభ్యర్థులకు అవకాశాలను అందిస్తుంది. 'వారి ప్రయత్నాలు వృథా కావు, ఎందుకంటే ప్రైవేట్ మరియు ప్రభుత్వ సంస్థలు ఇప్పుడు ఈ పోర్టల్ ద్వారా ఈ ప్రతిభావంతులైన వ్యక్తులతో నిమగ్నమై ఉన్నాయి' అని ప్రధాని మోదీ అన్నారు. యువత ప్రతిభను ఇంత ఉత్తమంగా ఉపయోగించడం భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రదర్శిస్తుందని అన్నారు. 'యువతకు సాధికారత కల్పించడం బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ ప్రాధాన్యత అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం అనేక యూరోపియన్ దేశాలతో పెట్టుబడి భాగస్వామ్యాలను కుదుర్చుకుందని, వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. పెట్టుబడి పెంచడానికి, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఇలకు మద్దతు ఇవ్వడానికి బ్రెజిల్, సింగపూర్, దక్షిణ కొరియా, కెనడా వంటి దేశాలతో తాము అనేక ఒప్పందాలపై సంతకం చేశామని చెప్పారు. ఈ సహకారాలు ఎగుమతులను బలోపేతం చేస్తాయని, భారతదేశ యువతకు వృద్ధి, అవకాశాలకు కొత్త మార్గాలను తెరుస్తాయన్నారు. విదేశాంగ విధానం కూడా భారతదేశ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతోందన్నారు. తమ దౌత్యపరమైన చర్యలు, ప్రపంచ ఒప్పందాలు యువత శిక్షణ మరియు ఉపాధి కల్పనపై ఎక్కువగా దృష్టి సారించాయని మోదీ పేర్కొన్నారు. జిఎస్‌టి రేట్లలో ఇటీవలి తగ్గింపు దేశంలో ఒక పెద్ద సంస్కరణను గుర్తించిందని, దానిప్రభావం ప్రజల పొదుపును పెంచడం కంటే చాలా ఎక్కువగా ఉందని ప్రధాన మంత్రి అన్నారు. తదుపరి తరం జిఎస్‌టి సంస్కరణలు ఉపాధి, వృద్ధికి అవకాశాలను కూడా విస్తరిస్తున్నాయన్నారు. రోజువారీ వస్తువులు చౌకగా మారినప్పుడు, డిమాండ్ పెరుగుతుందని, ఇది ఉత్పత్తి , సరఫరా గొలుసులను వేగవంతం చేస్తుందని అన్నారు. ఫ్యాక్టరీ ఉత్పత్తి పెరగడం వల్ల కొత్త ఉద్యోగాలసృష్టిజరుగుతుందని, జిఎస్‌టి బచత్ ఉత్సవ్ కూడా ఉపాధి పండుగగా మారుతోందని ఆయన అన్నారు.

## అడ్వర్‌టైజింగ్ దిగ్గజం పీయూష్ పాండే మృతి



**న్యూఢిల్లీ:** అడ్వర్‌టైజింగ్ దిగ్గజం పీయూష్ పాండే మృతిచెందారు. ఆయన వయసు 70 ఏళ్లు. ఫెవికాల్, క్యాడ్‌బరీ,ఏషియన్‌పేయింట్స్‌లాంటి ప్రఖ్యాత బ్రాండ్‌లకు ఆయన యాడ్స్ రూపొందించారు. గత కొన్నాళ్ల నుంచి ఆయన ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. శనివారం ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల నుంచి ఆయన అడ్వర్టైజింగ్ పరిశ్రమలో ఉన్నారు. ఓగ్లివీ యాడ్ కంపెనీలో చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ చైర్మెన్‌గా చేశారు. 1982లో ఓగ్లివీ కంపెనీలో పాండే చేరారు. సన్‌లైట్ డిటర్జెంట్ కోసం ఆయన తొలిసారి యాడ్ రాశారు. ఆరేళ్ల తర్వాత కంపెనీ క్రియేటివ్ శాఖలో చేరాడు. ఆ తర్వాత ఎన్నో పాపులర్ యాడ్స్‌ను ఆయన రూపొందించారు. ఫెవికాల్, క్యాడ్‌బరీ, ఏషియన్ పేయింట్స్, లూనా మోపెడ్, ఫార్చ్యూన్ ఆయిల్‌తో పాటు అనేక బ్రాండ్లకు యాడ్స్‌నుతయారు చేశారు. ఓగ్లివీ ఇండియా యాడ్ ఏజెన్సీ ఆయననాయకత్వంలో వరుసగా 12 ఏళ్ల పాటు నెంబర్ వన్ స్థానంలో కొనసాగింది. పాండే ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. 2016లో ఆయన్ను పద్మశ్రీ వరించింది. సినిమాల్లో కూడా ఆయన నటించారు. 2013లో రిలీజైన మద్రాస్ కేఫ్‌లో నటించారు. జాతీయ సమగ్రత కోసం రూపొందించిన మిలే సుర్ మేరా తుమారా పాటకు సాహిత్యాన్ని అందించారు. భోపాల్ ఎక్స్‌ప్రెస్ అనే చిత్రానికి ఆయన స్క్రీన్‌ప్లే సహకారం అందించారు. పీయూష్ పాండే మృతిపట్ల అనేక మంది సెలబ్రిటీలు, నేతలు సంతాపం తెలిపారు. పీయూష్ పాండే సృజనాత్మకత అద్భుతమని ప్రధాని మోదీ అన్నారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. భారతీయ అడ్వర్టైజింగ్ రంగంలో ఆయన లెజెండ్ అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

## ఇద్దరు అనుమానిత ఐసిస్ ఉగ్రవాదులు అరెస్టు

**న్యూఢిల్లీ:** దీపావళి రోజున దక్షిణ ఢిల్లీలోని ఒక మాల్, పబ్లిక్ పార్క్‌తో సహా దేశ రాజధానిలోని జనసమ్మర్ద ప్రాంతంలోఉగ్రవాద దాడికి ప్రణాళిక వేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు అనుమానిత ఐసిస్ ఉగ్రవాదులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినట్లు శుక్రవారం ఒక అధికారి తెలిపారు. అనుమానిత ఐసిస్ ఉగ్రవాదులు ఇద్దరిలోఢిల్లీలోని సాదిక్ నగర్‌కు చెందిన అద్నాన్, మరొకరు భోపాల్‌కు చెందినవారని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఈ అరెస్టులు ఢిల్లీలో జరిగే ఉగ్రవాద దాడిని నివారించాయని ఆయన అన్నారు. ఐసిస్‌కు 'విధేయత ప్రమాణం' చేస్తున్న వీడియో, ఢిల్లీలో పేలుడుకు వారు ప్లాన్ చేస్తున్న ప్రదేశాల ఫోటోలతో సహా పోలీసులు వారి వద్ద నుండి నేరారోపణ సామగ్రినిస్వాధీనంచేసుకున్నారు. ఐఇడి కోసం టైమర్ తయారుచేయడానికి వారు ఉపయోగిస్తున్న గడియారం, ఐఇడి తయారీకి అవసరమైన సామగ్రిని సేకరించడానికి వెళ్తున్న ప్రదేశాల ఫోటోలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు అదనపు పోలీసు కమిషనర్ (స్పెషల్ సెల్) ప్రమోద్ కుష్వాహా విలేకరుల సమావేశంలో తెలిపారు. దక్షిణ ఢిల్లీలోని ఒక మాల్, పబ్లిక్ పార్క్‌లలో దాడులకు ప్రణాళికలు వేస్తున్న ఢిల్లీలోని ప్రదేశాలను వారు పరిశీలించారనిచెప్పారు. మొదట, అక్టోబర్ 16న సాదిక్ నగర్ నుండి ఒక కార్యకర్తను అరెస్టు చేశారు. తరువాత మరొకరిని భోపాల్ నుండి అరెస్టు చేశారు. జ్ఞాన్‌వాపి మసీదు సర్వే చేస్తున్నందుకు సోషల్ మీడియాలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ)అధికారిని బెదిరించారనే ఆరోపణలతో భోపాల్ నివాసిఅద్నాన్‌నుఉత్తరప్రదేశ్‌పోలీసులుఅరెస్టు చేశారు.

## ఒత్తిడిలో నిర్ణయాలు తీసుకోం
### భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్



**బెర్లిన్:** ఎట్టి పరిస్థితుల్లోనూ ఒత్తిడికి గురై లేదా తొందరపడి నిర్ణయాలు తీసుకోబోమని భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. జర్మనీ రాజధాని బెర్లిన్‌లో జరిగిన 'బెర్లిన్ డైలాగ్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, యూరోపియన్ యూనియన్ (ఇయు), అమెరికా వంటి దేశాలు, ప్రాంతాలతో భారత్ సక్రియంగా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నదని తెలిపారు. ఇయుతో చర్చలు జరుపుతున్నామని, అమెరికాతోనూ సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. అయితే, గడువుల కోసం ఒప్పందాలు చేసుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఒక వాణిజ్య ఒప్పందాన్ని తక్షణ లాభాల దృష్టితో కాకుండా, దీర్ఘకాల దృష్టితో చూడాలని వ్యాఖ్యానించారు. అమెరికా భారీ సుంకాలు విధించిన ఉత్పత్తులపై సమ్యలు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. అందుకే, కొత్త మార్కెట్లను భారత్ అన్వేషిస్తున్నదని తెలిపారు. భారత్ కూడా అమెరికాపై అదే తీరులో స్పందిస్తుందా? అనే ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం చెప్పలేదు. అయితే, జాతీయ ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో ఉంచుకొని స్నేహితుల ఎంపిక జరుగుతుందే తప్ప, ఇతరత్రా అంశాలపై ఆధారపడి జరగదని అన్నారు. ఏ దేశం నుంచి ఏఏ ఉత్పత్తులు కొనాలన్న నిర్ణయం ప్రపంచ దేశాలన్నీ సమన్వయంగా చర్చించి తీసుకోవాల్సిన నిర్ణయంగా గోయల్ అభిప్రాయపడ్డారు. రష్యా నుండి ముడి చమురు కొనుగోళ్లు ఆపాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో, గోయల్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.


BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL

ABR. NO. 325 OF 2025

Between:-

M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar, ..... Disputant

VERSUS

MD.AFROZ JABEEN & OTHERS ...Opponents

1. Mohd Afroz Jabeen W/O Mohd.Yakub Pasha Aged About 47 Years Occ: Business, R/O. H.No.1-7-185, Subeadari, Hanamkonda.
2. Mohd. Yakub Pasha S/O Haneef Aged About 54 Years Occ: Business. R/O. H.No. 2-9-898/1, NGO" colony, Waddepally, Hanmkonda.
3. Siripuram Shekar S/O Mallaiah Aged About 54 Years Occ: Sr.Asst. Irrigation Dept. R/O. H.No.1-9-148, Julywada, Hanamkonda.
4. Hameed Bin Mahaboob S/O Mohd.Bin Ahmed Aged About 50 Years Occ: Special Associate/SBI Bank. R/O. H.No. 24-3-85/4/2, Prakesh Reddy Peta, Julywada, Hanamkonda.
5. Pendli Kanaka Malla Reddy S/O Ram Reddy Aged About 70 Years Occ: Business. R/O. H.No. 1-8-109/2/1, Balasamudram, Hanamkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 07.11.2025 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HONBLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL

ABR. NO. 326 OF 2025

Between:-

M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar, ...Disputant

VERSUS

M.KUMARASWAMY & OTHER ......Opponents

3. Mekala Srinivas S/O Odaiah Aged About 47 Years Occ: Business. R/O. H.No.1- 39,Ramachandrapur, Huzurabad.
4. Kusuma Suryakiran S/O Sarweshwar Aged About 49 Years Occ: Business. R/O. H.No. 5- 2-10-900, SBH Colony, Waddepally, Hanamkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 07.11.2025 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL

ABR. NO. 322 OF 2025

Between:-

M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar, .....Disputant

VERSUS

B.SRILAXMI & OTHERS .....Opponents

1. Bikkasani Srilaxmi W/O Satyanarayana Aged About 57 Years Occ:House Wife. R/O. H.No.2-55, Nellipaka, Bazara, Ashwapuram, Khammam.
2. Bikkasani Satyanarayana S/O Ramaiah Aged About 64 Years Occ:Agriculture . R/o. H.No. 2-55, Nellipaka, Bazara, Ashwapuram, Khammam.
3. Sreekumrmam Ajaykumar S/O Rammohan Rao Aged About 54 Years Occ: Foreman /Ap Genco-Vijayawada. R/O. H.No. 23-98,Ibrahimpatnam, Krishna Dist.
4. Mohammad Rasheed S/O Wahead Aged About 44 Years Occ:Jr.Plant Attendent /Ap Genco-Vijayawada R/O.H.No.G-161, BI colony, Kondapalli, Krishna Dist.
5. Yadana Durgaprasad S/O Venkata Krishna Rao Aged About 38 Years Occ: Security Asst/ Intelligence-Hyd. R/O. H.No.1-103, Nellipaka, Bazara, Ashwapuram, Khammam.
6. Bikkasani Vamshi Krishna S/O Satyanarayana Aged About 38 Years Occ:Business. R/O. H.No.2-55, Nellipaka, Bazara, Ashwapuram, Khammam.
7. Duggineni Ramanaiah S/O Venkataswamy Aged About 51 Years Occ: Business. R/O H.No.1-68/1,Govindarao pet, Dumpaligudem, Waranagal.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 07.11.2025 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL

ABR. NO. 323 OF 2025

Between:-

M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar, .....Disputant

VERSUS

M.VIJAYALAXMI & OTHERS ......Opponents

1. Muppidi Vijayalaxmi D/O M.Janardhan Aged About 40 Years Occ:Pvt Techear. R/O. H.No.25-8-196, Bapujinagar, Kazipet, Hanamkonda.
2. Panja Rajkumar S/O Laxminarsaiah Aged About 49 Years Occ:Line Inspector TSNPDCL/KZPT R/O. H.No.25-8-196,Bapujinagar, Kazipet, Hanamkonda.
4. Praveen Sulthana W/O Manzoor Ahmed Aged About 45 Years Occ:Tech-I/SCR/KZPT .R/O. Q.No. 295/3,Type-II, Rly Qters, Shanthinagar, Kazipet, Haanmkonda.
5. Mohammed Raheemuddin S/O Chotemiya Ahmed Aged About 42 Years Occ: Jr. Lineman/TSNPDCL/KZPT. R/O. 24-5-254, Afzalnagar, Darga, Kazipet.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on.07.11.2025 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HONBLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL

ABR. NO. 324 OF 2025

Between:-

M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar, ....Disputant

VERSUS

P.KANKAMALLA REDDY & OTHERS ....Opponents

3. Pendli Gopi S/O Kanaka Malla Reddy Aged About 43 Years Occ: Civil Contractor. R/O. H.No. 1-8-109/2/1, Balasamudram. Hanamkonda.
4. Billa Ram Reddy S/O Kantha Reddy Aged About 69 Years Occ: Civil Contractor R/O. H.No. 1-7-237,Revunue Colony, Subedari, Hanmkonda.
5. Mandala Venkata Ramana Reddy S/O Thirupathi Reddy Aged About 46 Years Occ:Business. R/O. H.No. 6-58, Singarakuntapally, Venkatpur, Narsapuram, Warangal.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 07.11.2025 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

GYANA JYOTHI COLLEGE OF PHARMACY
( Approved by AICTE, PCI & Affiliated to JNTU - Hyderabad )
Uppal Bus Depot, hyderabad - 500 039, Ph: 9393144412/15/18,
E-mail: gyanajyothicollege@gmail.com, Web: www.gjcp.ac.in.

B.CATEGORY NOTIFICATION: PGECET-2025

| S.No. | M.Pharmacy | Intake | B-Category Seats |
|---|---|---|---|
| 1 | Pharmaceutics | 12 | 4 |
| 2 | Pharmaceutical Analysis | 12 | 4 |

Applications are invited under B category for the above mentioned courses for the academic year 2025-2026. Interested and eligible candidates may submit applications along with the copies of certificates in the college or submit online. Admissions Criteria will be as per the guidelines of TGCHE_Hyderabad

Sd/- Principal

GYANA JYOTHI COLLEGE OF PHARMACY
( Approved by AICTE, PCI & Affiliated to JNTU - Hyderabad )
Uppal Bus Depot, hyderabad - 500 039, Ph: 9393144412/15/18,
E-mail: gyanajyothicollege@gmail.com, Web: www.gjcp.ac.in.

SPOT ADMISSIONS

* Spot Admissions will be made on 27/10/2025 & 28/10/2025 in College Premises.
* Interested Candidates can Report before 5.00 PM along with the original Certificates
* Tuition Fee in form of DD/Challan.
* Admissions will be made as per guidelines issued by the TGEAPCET-2025

Sd/- Principal

SHRIRAM Finance వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS08UB1238 | Pasunuti Srivani | Bharat Benz 1214R FBT | 2014 |
| 2 | AP24AB2696 | Venkatesh Ambala | John Deere 5310 Harvester | 2008 |
| 3 | AP20AR1699 | Sripathi Komala | Indica Vista VX Tech BS4 Diesel 5Seat | 2012 |
| 4 | AP16ER-1360 | Srikanth Bonagiri | John Deere 5310 Harvester | 2017 |
| 5 | TS02UC7427 | Gadikota Vishvanath | AL E Comet 1012 FBT | 2011 |

AUCTION DATE: 25-10-2025

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED
H.No :12-209/1,1st floor, Upstairs of Telangana Grameena Bank, Warangal Road, Huzurabad. Cell : 7702785091

SHRIRAM Finance వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS05UC8739 | Morri Jevvetha | TATA LPT 3118 CUMMINS FBT | 2018 |
| 2 | TS05UB3789 | MORRI NAGARAJU | TATA LPT 3118 CUMMINS FBT | 2015 |
| 3 | TS25D9279 | Shravan Kumar Chetti | TRIBER RXL PETROL 7 SEATER | 2020 |
| 4 | TS08UE1147 | Sravanthi Buggarapu | AL 3718 IL FBT | 2017 |
| 5 | TS08UF3996 | SUMAN MUSHKA M | LPT3718 | 2018 |
| 6 | TS08UD0626 | Vinod Kumar Aarepelli | TATA Zest | 2016 |
| 7 | TS27T7014 | Penugonda Padma | TATA ZEST DIESEL-P | 2018 |
| 8 | TS16EL3813 | LINGAMALLU BOSE | ZEST 1.3L XMS QUADRAJET 90PS DIESEL 5 SEATER | 2017 |
| 9 | TG251396 | KANNURI RAVI | MAHINDRA YUVO 575DI | 2020 |
| 10 | AP36TA-9733 | Shreesha Thadicherla | TATA ACE | 2012 |
| 11 | TS25T-3269 | Cholleti Malathi | AL 3718 IL FBT-T | 2018 |

AUCTION DATE : 25-10-2025

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED
1st Floor, H No 6-159, Above DCC Bank. Reddy Colony, Jayashankar Bhupalpally. Cell : 9849981545, 9949340057

ప్రజాపక్షం
శనివారం, 25 అక్టోబరు

# బిహార్ ఎన్నికల రణక్షేత్రం

బిహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల క్షేత్రం రెండు ప్రధాన కూటముల మోహరింపుతో రణక్షేత్రాన్ని తలపిస్తున్నది. ఈ ఎన్నికలు బిహార్‌కేగాక యావత్ దేశానికి ప్రాముఖ్యత గలవి. జెడియు నేత నితీశ్‌కుమార్ ప్రధాన భాగస్వామిగా బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ–20 ఏళ్ల పాలనపట్ల ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేక భావన (Anti–incumbancy)ను అధిగమించి అధికారం నిలుపుకోవటం ఒక సవాలు. నితీశ్‌కుమార్ వయస్సు, ఆరోగ్యం దృష్ట్యా – ఎన్‌డిఎ కూటమిలో పెద్దపార్టీగా ఆవిర్భవించి సాధ్యమైతే ప్రభుత్వ నాయకత్వాన్ని సొంతం చేసుకోవటం బిజెపి వ్యూహంగా ఉంది. ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్‌షా మాటలు శిలాక్షరా లు. ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు అన్నారేగాని నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించలేదు. నితీశ్‌కుమార్ నాయకత్వంలో ఎన్‌డిఎ ఎన్నికల్లో పోటీ చేస్తున్నదని మాత్రమే చెప్పారు. పార్టీ గత రెండు మాసాలుగా అంతా నరేంద్రమోదీ మయంగా ఎన్నికల ముందస్తు ప్రచారం సాగిస్తోంది. ఈ శుక్రవారం ప్రధాని మోదీ సమస్తిపూర్ నుంచి అధికారికంగా ఎన్‌డిఎ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

ఈ కూటమిని సవాలు చేస్తున్న ప్రధాన ప్రత్యర్థి ఆర్‌జెడి నాయకత్వంలోని మహాగట్బంధన్. ఇది బిహార్‌లో ఇండి అలయెన్స్ రూపాంతరం. 2020 ఎన్నికల్లో కొద్దిపాటి సీట్ల తేడాతో అధికారానికి దూరమైన మహాగట్బంధన్ ఈసారి మరింత పకడ్బందీగా పోటీకి దిగింది. ఆర్‌జెడి, కాంగ్రెస్‌లతోపాటు మూడు వామపక్ష పార్టీలు – సిపిఐ(ఎంఎల్), సిపిఐ, సిపిఐ(ఎం), అత్యంత వెనుకబడిన కులాలకు ప్రాతినిధ్యం వహించే వికాస్ శీల్ ఇన్‌సాన్ పార్టీ (ముకేశ్ సహాని దాని అధ్యక్షుడు), ఐఐపి ఈ కూటమి భాగస్వాములు. భారత ఎన్నికల కమిషన్ బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఐదారు మాసాలముందు ఓటర్ల జాబితాలు ప్రక్షాళన ప్రారంభించటంపై దాని ఉద్దేశాలను ఎండగడుతూ మహాగట్బంధన్, ముఖ్యంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు. మరోవైపున ప్రజాసంస్థలు, కొన్ని రాజకీయ పక్షాలు సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయటం తెలిసిందే. ఈ పోరాటంలో ప్రతిపక్షాలు పూర్తిగా కాకపోయినా పాక్షికంగా విజయం సాధించా యి. బడుగు బలహీన వర్గాలు, షెడ్యూల్డు కులాలు, తెగలు, ముస్లింల ఓట్లను ఏరివేయటం ఎస్ఐఆర్ లక్ష్యంగా ప్రతిపక్షాలు ప్రచారం చేశాయి. ఈ ఆందోళన ఫలితం పోలింగ్‌లో ప్రతిఫలిస్తే అది ఎస్ఐఆర్ ప్రారంభం కానున్న ఇతర రాష్ట్రాలకు ఆదర్శమవుతుంది. 'ఓట్ చోరీ'పై రాహుల్‌గాంధి సాగిస్తున్న పోరాటం ఎన్నికల సంఘాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. బిజెపి వ్యూహాత్మకంగా ఓటర్ల జాబితాల్లో అవకతవకలకు పాల్పడుతోందని, ఎన్నికల సంఘం అధికారులు అందుకు తోడ్పడుతున్నారన్నది రాహుల్ సాక్ష్యాధారాలతో చేస్తున్న పోరాటం. ఇది ఎన్నికల కమిషన్‌తోపాటు బిజెపిని ముగ్గులో నిలబెడుతున్నది. అందువల్ల సాధారణ ఎన్నికల క్షేత్రం రణక్షేత్రం కానుంది. ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా, విఐపి పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీ ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా మహాగట్బంధన్ ఎన్నికల సమరం సాగిస్తున్నది.

ఎన్నికల వ్యూహకర్తగా నరేంద్రమోదీ మొదలు జగన్‌మోహన్‌రెడ్డి వరకు ఎందరికో సేవలందించిన ప్రశాంత్ కిశోర్ నెలకొల్పిన జన సురాజ్ పార్టీ తొలిసారి ఎన్నికల క్షేత్రంలో దిగింది. అందువల్ల కనీసం ఓ వంద సీట్లలో త్రిముఖ పోటీలుండవచ్చు. అయితే ఈ పార్టీ ఏ కూటమి ఓట్లు రాబట్టుకుంటుందోనని ఆసక్తికర చర్చలు సాగుతున్నాయి. ఆప్, బిఎస్‌పి సహా మరో అరడజను పార్టీలు రంగంలో ఉన్నాయి. అయితే పరిశేష బిహార్ రాజకీయ చరిత్రను చూస్తే, 2000 నవంబర్‌లో బిహార్‌నుండి జార్ఖండ్ రాష్ట్రం ఏర్పాటు చేశాక 2005లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో రెండు కూటములకు కలిపి పోలైన ఓట్లలో 53 శాతం లభించాయి. అప్పటినుంచి అన్ని ఎన్నికల్లోను దాదాపు మూడింట రెండు వంతుల ఓట్లను ఈ రెండు కూటములే పంచుకుంటున్నాయి. అందువల్ల ఈ పర్యాయం కూడా ఆ ధోరణి నుంచి బిహార్ ఓటర్లు బయటపడకపోవచ్చు.

ఎన్‌డిఎ కూటమి మొత్తం 243సీట్లను తమ భాగస్వాములమధ్య పంచుకుని సంపూర్ణ ఐక్యతతో ఎన్నికల క్షేత్రంలో దిగిందన్న భావన కల్పించింది. బిజెపి, జెడి(యు)లు చెరో 101 సీట్లు పంచుకుని లోక్‌జనశక్తి(ఆర్‌వి)కి 29, హిందూస్థానీ ఆవామీమోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలకు చెరి ఆరు సీట్లు కేటాయించాయి. మధుర సీటులో ఎల్‌జెపి అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురికావటంతో ఆ పార్టీ నికరంగా 28సీట్లకు పోటీ చేస్తున్నది. కాగా మహాగట్బంధన్ భాగస్వాములు ఆర్‌జెడి 143, కాంగ్రెస్ 60, సిపిఐ(ఎంఎల్) 20, విఐపి 14, సిపిఐ 9, సిపిఐ(ఎం)4 సీట్ల కు పోటీచేస్తున్నాయి. కాగా 5 సీట్లలో కాంగ్రెస్, ఆర్‌జెడి మధ్య, మూడు సీట్లలో కాంగ్రెస్ సిపిఐ మధ్య స్నేహపూర్వక పోటీలున్నాయి. సుగాలి సీటులో విఐపి అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైనందున మహాగట్బంధన్ కూడా 242 సీట్లలోనే పోటీ చేస్తున్నది. స్నేహపూర్వక పోటీ సీట్లపై ఇంకా చర్చలు జరుగుతున్నాయి. నవంబర్ 6, 11తేదీల్లో పోలింగ్.14 న ఓట్ల లెక్కింపు. ''చలో బిహార్– బదలే బిహార్'' మహాగట్బంధన్ శంఖారావం. బిహార్ ఓటర్లు మార్పును ఎంచుకుంటారని ఆశించుదాం.

# జన్యు వనరులపై ఐరాస ఒప్పంద సమావేశంలో గట్టి వైఖరి

## కేంద్ర వ్యవసాయ మంత్రికి శాస్త్రవేత్తల విజ్ఞప్తి

ప్రముఖ భారతీయ శాస్త్రవేత్తల సమూహం ''సైంటిస్ట్స్ ఫర్ జెనెటిక్ డైవర్సిటీ (SGD)'' ఆధ్వర్యంలో, కేంద్ర వ్యవసాయ&రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు న్యూఢిల్లీ, అక్టోబర్ 22, 2025న అత్యవసర విజ్ఞప్తి చేశారు. పెరూలో జరగనున్నఅంతర్జాతీయ వృక్ష జన్యు వనరుల ఆహార మరియు వ్యవసాయ ఒప్పందం (ITPGRFA)యొక్క11వ పాలకమండలి సమావేశం (GB11)లో వ్యూహాత్మక చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

జన్యు వనరుల వినియోగం మరియు ప్రయోజనాల భాగస్వామ్యం (ABS) పై చర్చలలో నెలకొన్న కీలక ప్రతిష్టంభనను శాస్త్రవేత్తలు హైలైట్ చేశారు.

ప్రస్తుత స్వచ్ఛంద వ్యవస్థ, గ్లోబల్ సౌత్‌లోని జీవవైవిధ్య సంపన్న దేశాల నుండి తీసుకున్న జన్యు వనరుల వాణిజ్య విలువ బిలియన్ల డాలర్లు ఉన్నా, ఆయా దేశాలకు తగిన పరిహారాన్ని అందించడంలో విఫలమైందని వారు ఉద్ఘాటించారు.

**GB-11 కోసం కీలక డిమాండ్లు:**

**1.తప్పనిసరి ప్రయోజనాల భాగస్వామ్యం:** విఫలమైన స్వచ్ఛంద విరాళాల నమూనా స్థానంలో, Annex I పంటలను ఉపయోగించే కంపెనీల వాణిజ్య టర్నోవర్‌తో నేరుగా అనుసంధానించబడిన తప్పనిసరి మైలురాయి సబ్‌స్క్రిప్షన్ వ్యవస్థకోసం భారతదేశం గట్టిగా డిమాండ్ చేయాలి.

**2.DSI పై సార్వభౌమ హక్కులు:** భౌతిక జన్యు వనరులకు 'డిజిటల్ ప్రాక్సీ' అయిన డిజిటల్ సీక్వెన్స్ సమాచారం (DSI)పై కూడా భారతదేశపు సార్వభౌమ హక్కులు వర్తించాలని శాస్త్రవేత్తలు పట్టుబట్టారు. DSI వినియోగానికి తప్పనిసరి ప్రయోజనాల భాగస్వామ్యం వర్తించాలి.

**3.వ్యూహాత్మక అస్త్రం:** Annex I విస్తరణను తిరస్కరించడానికి మరియు తప్పనిసరి బహుళపక్ష వ్యవస్థ (MLS) వృద్ధి ప్యాకేజీని సురక్షితం చేసే వరకు DSI పై ఎలాంటి ఒప్పందాన్ని నిలిపివేయడానికి గ్లోబల్ సౌత్‌ను సమీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. న్యాయం మరియు జాతీయ ప్రయోజనాల రక్షణ కోసం ఇది అత్యంత శక్తివంతమైన దౌత్య సాధనంగా పరిగణించబడుతోంది.

**భారతదేశం ప్రపంచ ప్రమాణంగా:**

భారతదేశం పంట వైవిధ్యానికి ప్రధాన కేంద్రంగా ఉండటంతో పాటు, వృక్ష రకాలు మరియు రైతుల హక్కుల పరిరక్షణ చట్టం (PPV&FR చట్టం, 2001)వంటి మార్గదర్శక చట్టాన్ని రూపొందించింది. రైతుల హక్కులను పరిరక్షించే ఈ చారిత్రక చట్టాన్ని, జన్యు వనరుల సమాన పాలన కోసం ప్రపంచ ప్రమాణంగా ఉపయోగించుకోవాలని విజ్ఞప్తిలో నొక్కి చెప్పారు.

న్యాయమైన మరియు తప్పనిసరి ప్రయోజనాల భాగస్వామ్య వ్యవస్థను సురక్షితం చేయడం భారతీయ రైతాంగ సంక్షేమాన్ని పరిరక్షించడానికి మరియు దేశం యొక్క కీలక జన్యు సంపదపై సార్వభౌమ నియంత్రణను నొక్కి చెప్పడానికి ప్రాథమికమని శాస్త్రవేత్తలు ముగించారు.

అంతర్జాతీయ వృక్ష జన్యు వనరుల ఆహార మరియు వ్యవసాయ ఒప్పందం (ITPGRFA) యొక్క 11వ పాలకమండలి సమావేశం (GB11) నవంబర్ 2025లో పెరూలో జరగనుంది. ఈ సందర్భంగా కీలక చర్చల గురించి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు వ్యవసాయ శాస్త్రవేత్తలు రాసిన లేఖాంశాలను ఇక్కడ ఇస్తున్నాం – సం॥.

అభివృద్ధి చెందిన దేశాల మొండి వైఖరి, జన్యు వనరుల వినియోగం మరియు ప్రయోజనాల భాగస్వామ్యం (ABS) విషయంలో నెలకొన్న ప్రతిష్టంభన నేపథ్యంలో, భారతదేశం తన రైతుల సార్వభౌమ హక్కుల కోసం మరియు జన్యు సంపద పరిరక్షణ కోసం గట్టిగా నిలబడాల్సిన అవసరం ఉంది.

**చర్చలలో పరిష్కరించాల్సిన ముఖ్యమైన సమస్యలు:**

* జన్యు సంపద యొక్క పరిహారం లేని బదిలీకి పూర్తి నష్టపరిహారం, సాంకేతికత బదిలీ మరియు వ్యవసాయ జీవవైవిధ్యం యొక్క సుస్థిర వినియోగానికి కట్టుబాటుతో సహా, గ్లోబల్ సౌత్ దేశాలకు అనుకూలమైన బలమైన ప్రయోజనాల భాగస్వామ్య ఏర్పాటును సురక్షితం చేయడం.

* జన్యు పదార్థాల మార్పిడి మరియు మెరుగైన జన్యు పదార్థం మరియు జ్ఞానాన్ని తిరిగి ఇవ్వడం వంటి బహుళపక్ష వ్యవస్థ (MLS) కార్యకలాపాల పారదర్శకత మరియు జవాబుదారీతనం.

ప్రభుత్వం ఒత్తిడి చేయాలని మేము గుర్తించిన సమస్యలు పరిష్కారం కాకుండా పోతే, సాంకేతికంగా సంపన్నమైన గ్లోబల్ నార్త్ దేశాలు, ఆర్థిక నష్టపరిహారం, సాంకేతికత బదిలీ వంటి ప్రయోజనాలను అందించకుండానే గ్లోబల్ సౌత్ యొక్క జన్యు సంపదను సొంతం చేసుకొని, మేధో సంపత్తి (IP) హక్కులను క్లెయిమ్ చేసే ప్రమాదం ఉంది. ప్రధాన ఆందోళనలోని ముఖ్య అంశాలు:

* **పరిష్కరించబడని రుణభారం:** బహుళపక్ష వ్యవస్థ (MLS) కింద సుమారు ఏడు మిలియన్ల జన్యు వనరులు బదిలీ చేయబడ్డాయి. గ్లోబల్ సౌత్ నుండి ఉద్భవించిన ఈ వనరులు ప్రపంచ విత్తన మరియు బయోటెక్ పరిశ్రమలకు బిలియన్ల డాలర్ల వాణిజ్య విలువను అందించాయి. అయినప్పటికీ, ఈ అపారమైన సహకారానికి సంబంధించిన చెల్లింపు చాలా తక్కువగా ఉంది.

* **స్వచ్ఛంద విధానం వైఫల్యం:** ద్రవ్య ప్రయోజనాలను స్వచ్ఛందంగా పంచుకునే ప్రస్తుత వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. అందువల్ల, స్వచ్ఛంద విరాళాలపై ఆధారపడిన ఈ ఒప్పందం యొక్క ఆర్థిక విధానం అస్థిరమైనది, అన్యాయమైనది అని స్పష్టంగా తెలుస్తోంది.

**పారదర్శకత మరియు జవాబుదారీతనం లోటు**

స్వచ్ఛంద విధానం వైఫల్యంతో పాటు, ఒప్పందం అమలులో ఉన్న లోపాలు ప్రయోజనకర్త దేశాలకు నిరంతరం అన్యాయం చేస్తున్నాయి:

* **నిరుపయోగమైన ప్రయోజనాల భాగస్వామ్యం:** బెనిఫిట్ షేరింగ్ ఫండ్(BSF)లో జమ అయిన ద్రవ్య చెల్లింపులు చాలా తక్కువగా ఉన్నాయి, మరియు ఈ నిధులను ప్రొవైడర్ కమ్యూనిటీలకు నేరుగా పంచుకోవడానికి ప్రస్తుత వ్యవస్థలో స్పష్టమైన నిబంధన లేదు.

* పారదర్శకత వైఫల్యం: సెక్రటేరియట్ ద్వారా MLS అములులో పారదర్శకత లోపం ఉంది, ముఖ్యంగా ప్రామాణిక మెటీరియల్ ట్రాన్స్‌ఫర్ ఒప్పందాలపై (SMTAలు) సమాచారాన్ని పాలక మండలికి నివేదించడంలో లేదా ప్రజల పరిశీలన కోసం ప్రచురించడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది.

* **బలహీనమైన సంస్థాగత నిబద్ధత:** మూడవ పక్షం లబ్ధిదారుడు/ఒప్పంద సెక్రటేరియట్ మరియు PGRFA స్వీకర్త మధ్య ఎటువంటి నిర్బంధ, ఆవర్తన సంభాషణ లేకపోవడం జవాబుదారీతనాన్ని తగ్గిస్తుంది.

**భారతదేశపు బలం–– ప్రపంచ న్యాయ ప్రమాణం**

భారతదేశం పంట జన్యు వైవిధ్యానికి ప్రధాన కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.

* మనవృక్ష రకాలు మరియు రైతుల హక్కుల పరిరక్షణ చట్టం (PPV&FR చట్టం, 2001)ప్రపంచంలోనే ప్రత్యేకమైనది. ఇది విత్తనాలపై రైతులకు ప్రత్యేక చట్టపరమైన హక్కులను మంజూరు చేస్తుంది.

* జన్యు వనరుల సమాన పాలనకు PPV&FR చట్టాన్ని ప్రపంచ ప్రమాణంగా ప్రదర్శించడానికి భారతదేశం ఈ దేశీయ విజయాన్ని ఉపయోగించుకోవాలి.

ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే, సాంకేతికంగా సంపన్నమైన గ్లోబల్ నార్త్ దేశాలు గ్లోబల్ సౌత్ యొక్క జన్యు వనరులను స్వాధీనం చేసుకొని, మేధో సంపత్తి (IP) సాధనాల ద్వారా వాటిపై యాజమాన్యాన్ని క్లెయిమ్ చేస్తాయి.

ఈ నేపథ్యంలో, గ్లోబల్ సౌత్‌ను సమీకరించి, ఈ క్రింది బలమైన ఏర్పాట్లను సాధించాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము:

**1.తప్పనిసరి (చట్టబద్ధమైన) ప్రయోజనాల భాగస్వామ్య వ్యవస్థ**

* Annex I పంటలను ఉపయోగించే కంపెనీల వాణిజ్య టర్నోవర్‌తో నేరుగా అనుసంధానించబడిన ద్రవ్య మరియు ద్రవ్యేతర ప్రయోజనాలను కలిగి ఉన్న తప్పనిసరి మైలురాయి సబ్‌స్క్రిప్షన్ వ్యవస్థకోసం పిలుపునివ్వడంలో నాయకత్వం వహించండి.

*MLS ద్వారా పొందిన PGRFA వినియోగం నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉత్పన్నమయ్యే వాణిజ్య ఉత్పత్తులపై ఎలాంటి IP హక్కులపైనా నిషేధం విధించేలా చూడండి.

**2. డిజిటల్ సీక్వెన్స్ సమాచారం (ౡSI)పై సార్వభౌమ హక్కులు**

* గ్లోబల్ సౌత్‌లోని మన దేశాల సార్వభౌమ హక్కులు భౌతిక రూపంలో ఉన్న జన్యు పదార్థానికి లేదా డిజిటల్ సీక్వెన్స్ సమాచారం (DSI)రూపంలో ఉన్న దానికీ సమానంగా వర్తించాలి.

* DSI అనేది సార్వభౌమ భౌతిక వనరులకు 'డిజిటల్ ప్రాక్సీ' అని స్పష్టం చేస్తూ, దాని వినియోగానికి తప్పనిసరి ప్రయోజనాల భాగస్వామ్యంవర్తించాలని భారతదేశం గట్టిగా నిలబడాలి.

**3. వ్యూహాత్మక తిరస్కరణ**

* Annex I విస్తరణను తిరస్కరించడానికి గ్లోబల్ సౌత్‌ను సమీకరించండి.

* MLS వృద్ధి ప్యాకేజీని తప్పనిసరిగా సురక్షితం చేసే వరకు DSI పై ఎలాంటి ఒప్పందాన్ని ఆమోదించకుండా నిలిపివేయండి. ఈ వ్యూహాత్మక తిరస్కరణ న్యాయాన్ని నిర్ధారించడానికి, మన జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి అత్యంత శక్తివంతమైన దౌత్య సాధ నం.

న్యాయమైన, తప్పనిసరి ప్రయోజనాల భాగస్వామ్య వ్యవస్థను సురక్షితం చేయడం మన రైతుల సంక్షేమాన్ని పరిరక్షించడానికి మరియు మన జన్యు వనరులపై భారతదేశ సార్వభౌమ నియంత్రణను నొక్కి చెప్పడానికి ప్రాథమికమని మేము విశ్వసిస్తున్నాము.

భవదీయులు,

**సైంటిస్ట్స్ ఫర్ జెనెటిక్ డైవర్సిటీ**

**డా. సుమన్ సహాయ్**
ఛైర్ పర్సన్, జీన్ కాంపేన్

**డా. శరత్ బాబు బలిజేపల్లి**
ప్రెసిడెంట్, ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా &ఎక్స్‌ప్రిన్సిపల్ సైంటిస్టు, ఐసిఎఆర్–ఎన్‌బిపిజిఆర్

**డా. దినేష్ అబ్రోల్**
సమన్వయ కర్త, నేషనల్ కిసాన్ కమిషన్

**డా. సోమ మర్ల**
ఎక్స్ ప్రిన్సిపల్ సైంటిస్టు,
ఐసిఎఆర్–ఎన్‌బిపిజిఆర్

# లొంగుబాట్లు – ఎన్‌కౌంటర్లు – ఉద్యమ భవితవ్యం ?

దేశంలో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, ఆకలి కేకలు, మతోన్మాదం తదితర విషయాలతో పాటు మావోయిస్టు పార్టీ భవితవ్యం పైన తీవ్ర చర్చ సాగుతున్నది. మావోయిస్టు పార్టీ భవితవ్యానికి సంబంధించి అటు కేంద్ర ప్రభుత్వంలోనూ ఇటు మావోయిస్టు వ్యతిరేకులు, అనుకూలురలోనూ ఉద్యమ భవితవ్యం ఏమిటన్న ప్రశ్న మదిలో మెదులుతున్నది. 2026 మార్చి ఆఖరు నాటికి ఈ దేశంలో వామపక్ష తీవ్రవాదం ఉండదని శపథం చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఒక వైపు, 13 రాష్ట్రాల్లో ఉద్యమాన్ని నడిపి కొన్ని ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టు ఉద్యమం మరో వైపు నిలబడింది. గత రెండేళ్లుగా ఆపరేషన్ కగార్ మావోయిస్టులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది. రెండు దశాబ్దాల కాలంలో ఎన్నడు జరగని ఎన్‌కౌంటర్లు జరిగాయి. గతంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఎక్కువ శాతం దళ సభ్యులే ఉండేవారు. కానీ మావోయిస్టుల్లో పెరిగిన కోవర్టులతో ఏడాదిగా దళ సభ్యులు కాకుండా నేతలే పోలీస్ తుపాకీ గుండ్లకు బలవుతున్నారు. ఇందులో దశాబ్దాల ఉద్యమ చరిత్ర కలిగి పార్టీని నడిపించడంతో పాటు వెన్నుముఖగా నిలిచిన అనేక మంది హతమయ్యారు. ఇక లొంగుబాట్ల విషయానికి వస్తే దళంలో సాధారణ సభ్యులుగా ఉండి పోలీస్ ఎరకు బలై తుపాకులతో సహా లొంగిపోవడమో లేకుంటే ఆయుధాలు లేకుండా లొంగిపోవడమో జరుగుతుండేది. కానీ ఇప్పుడు ఉద్యమ భవిష్యత్తుపై చర్చ ఎందుకు సాగుతుందంటే బలవుతున్న వారు కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యుడు దశాబ్దాల పాటు ఊరు వాడ వదిలి అడవుల్లో గిరిజన ప్రజల మధ్య జీవితాన్ని గడిపిన వారు. తమ మేధస్సును ఉపయోగించి ఈ రాజ్యంపై ఎదురు దాడి చేసిన వారు. ఉద్యమ ఆటుపోట్లను సైతం తట్టుకుని పార్టీని విస్తరించిన వారు. రెండవ పక్క పార్టీకి వెన్నెముకగా నిలిచి ఇప్పుడు పార్టీ పంథాయే తప్పు, పార్టీ ఆలోచన వైఖరి కారణంగానే వందల మంది బలవుతున్నారని చెబుతూ ఆయుధాలతో సహా లొంగిపోతున్నవారు. 1960 దశాబ్దపు చివరిలో ఏర్పడిన సాయుధ పోరాటం భారతదేశంలో అప్పటి పీపుల్స్ వార్ ఆ తర్వాత మావోయిస్టు పార్టీ పేరుతో బాగా విస్తరించింది. ఇప్పుడు ప్రజల్లో లేదా మావోయిస్టు అనుకూల వ్యతిరేక వర్గాల్లో నడుస్తున్న చర్చ ఉద్యమ భవిష్యత్తు ఏమిటన్నది. ఇక భారతదేశంలో అమిత్‌షా చెప్పినట్లుగా 2026 మార్చి తర్వాత ఈ దేశంలో వామపక్ష తీవ్రవాదం ఉండదా అన్న ప్రశ్నకు అంత తేలిక సమాధానం దొరకదు. సిపిఐ, సిపిఎం, ఇతర నక్సల్స్ గ్రూపులు లేదా వామపక్ష పార్టీలు మావోయిస్టు సాయుధ పోరాటానికి ఇది సరైన సమయం కాదని అందరం కలిసి ఈ దేశంలో ఒక బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. దీనికి ప్రస్తుత అవశేష మావోయిస్టు నాయకత్వం అంగీకరించకపోవచ్చు. అమిత్ షా మాటలు కేవలం రాజకీయ వాగ్దానం కాదనేది అందరికీ అవగతమవుతుంది. దశాబ్దకాలంగా భారతదేశాన్ని క్రమేపి కార్పొరేట్‌లపరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అటవీ సంపదపై కన్నేసింది. దానికి రక్షణగా నిలిచిన మావోయిస్టుల ఏరివేత మాత్రమే దండకారుణ్య ప్రకృతి సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు సహకరిస్తుంది తప్ప మరొకటి కాదన్న ఆలోచనతోనే అమిత్‌షా ఆ ప్రకటన విడుదల చేసి అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టారు. మావోయిస్టు వ్యతిరేకులు కూడా ఈ సందర్భంగా అంగీకరించాల్సిన విషయం దండకారణ్యంపై మావోయిస్టుల పట్టు కారణంగానే కార్పొరేట్ లేదా ఇతర వ్యాపార సంస్థలు దండకారణ్యం వైపు చూడలేకపోయాయి.

ఇప్పుడు అన్నింటికి మించి ఒక కార్పొరేట్ సంస్థ మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను లొంగిపోయిన నాడు తాము మల్లోజుల వేణుగోపాల్‌ను నిధి నిక్షేపాలను వెలికి తీసేందుకు ఉద్యోగిగా నియమించుకుంటామని ప్రకటించడం మావోయిస్టు ఉద్యమ నిర్మూలన ప్రకటన వెనక ఉన్న ఆంతర్యాన్ని చెప్పకనే చెబుతుంది. ఇక భవితవ్యం గురించి చెప్పాల్సి వస్తే అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, సంఘాలు గుర్తించాల్సింది ఒకటి ఉన్నది అది రిక్రూట్‌మెంట్. రిటైర్‌మెంట్లు తప్ప రిక్రూట్‌మెంట్లు లేని ఏ సంస్థ, సంఘం, రాజకీయ పార్టీ మనజాలదు. మావోయిస్టు ఉద్యమం పెను సవాళ్లు ఎదుర్కొంటున్న వేళ ప్రధానమైంది ఆ మావోయిస్టు పార్టీలో చేరికలు లేకపోవడమే. ఒకప్పుడు 20 నుంచి 25 ఏళ్ల వయస్సు కలిగిన యువత సాయుధులై దండకారణ్యం వైపు పరుగులు పెట్టింది. ఇందులో మేధావి వర్గమే ఎక్కువ. అనేక విషయాలలో నైపుణ్యం కలిగి వైద్యులుగా, ఇంజనీర్లుగా, ఉపాధ్యాయులుగా, ఇతర రంగాలలో నిష్ణాతులైన వారు ఉద్యమం వైపు వెళ్లడమే కాకుండా అకుంఠిత దీక్షతో ఉద్యమంలో పని చేశారు. సామాజిక పరిస్థితులు, రాజ్యం వైఖరి, ప్రజల అవసరాలు గుర్తెరిగి పనిచేశారు. రెండు దశాబ్దాలుగా మావోయిస్టు పార్టీ వైపు మేధావులు చూడటం లేదు. హైదరాబాద్‌లోనో లేదా మరెక్కడో మావోయిస్టు సానుకూల ప్రకటనలు ఇవ్వడంతోనే ఇప్పటి వామపక్ష అనుకూల మేధావులు సరిపెట్టుకుంటున్నారు తప్ప కార్యక్షేత్రంలోకి వెళ్లే ప్రయత్నం చేయడం లేదు. 60 నుంచి 70 ఏళ్లు పైబడిన వాళ్లే కేంద్ర నాయకత్వ స్థానాల్లో కొనసాగుతున్నారు తప్ప కొత్త నాయకత్వం ఆ స్థాయికి చేరుకోవడం లేదు. రెండవది తొలితరం ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన వారు పార్టీపై పెత్తనం సాగిస్తున్నారన్న అపవాదును మూటకట్టుకున్నారు. కొన్నేళ్లుగా కేవలం ఆదివాసీల పైనే ఆధారపడి ఉద్యమాన్ని నడుపుతున్నారు. ఒకప్పుడు ఆదివాసీ సహకారం ఎంతగా ఉండేదంటే మావోయిస్టుల రక్షణ కోసం తమ ప్రాణాలను తమ పిల్లల ప్రాణాలను ఫణంగా పెట్టేవారు. ఇప్పుడు మావోయిస్టులకు ఆ సహకారం అందడం లేదు. ప్రభుత్వ పరంగా వస్తున్న పథకాలు, ప్రకటనలు మావోయిస్టు ప్రభావిత ఆదివాసీలను సైతం ఆలోచింపజేస్తున్నాయి. దీనితో ఆదివాసీ యువత పోలీస్ వలలో చిక్కుకుని ఇన్ఫార్మర్లుగా మారిపోతున్నారు. ఇది ఉద్యమంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఒక పక్క రిక్రూట్‌మెంట్లు లేకపోవడం మరో పక్క ఉద్యమాన్ని ఎవరి హక్కుల కోసం, ఎవరి రక్షణ కోసం నిర్వహిస్తున్నారో వారి నుంచి సహకారం లేకపోవడం ఉద్యమం బలహీనపడటానికి కారణమైంది. ప్రజల్లో సానుకూల ఆలోచన లేకుండా దండకారణ్యం కానీ మరెక్కడైనా ఉద్యమాన్ని కొనసాగించడం తేలిక కాదు. ప్రస్తుతానికి మావోయిస్టు ఉద్యమం కొనసాగుతుందా లేదా అనే దానికంటే ప్రజల సహకారం లేక ప్రభుత్వ ఒత్తిడి పెరిగి ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్నది. ఇదే సమయంలో ఈ దేశంలో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయి. రాజ్య హింస పెరుగుతున్నది. ప్రశ్నించే వారిని అణిచివేయాలన్న ధోరణి, ఎవరు ఏమైతే మనకు సంబంధించిన కార్పొరేట్ మిత్రులు బాగుంటే చాలన్న వైఖరి ఈ ప్రభుత్వంపైన వ్యతిరేకతను పెంచుతున్నది.

ఆకలి కేకలు ఇంకా 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో వినిపిస్తూనే ఉన్నాయి. కానీ ప్రజలు ప్రపంచీకరణ నేపథ్యంలో పోరాటాలకు సిద్ధంగా లేరు. పోరాటం అవసరమే కానీ అది మనం కాకుండా ఇతరులు చేస్తే బాగుండు అన్న ఆలోచన రోజురోజుకూ పెరుగుతున్నది. ఇప్పుడు సాయుధ పోరాటంలో ఉన్న వారు, పోరాట విరమణ చేసి బయటకు వచ్చిన వారు లేదా ఇతర విప్లవోద్యమ శక్తులు ప్రజలను సన్నద్ధం చేయాలి. ప్రజలను సన్నద్ధం చేయకుండా తాము మాత్రమే తుపాకులను పట్టుకుంటే సైన్యం లేని రాజు పరిస్థితిలా ఉంటుంది. ప్రజల ఆలోచన విధానంలో మార్పును, వారిలోని పోరాట సన్నద్ధత రాహిత్యాన్ని శాస్త్రీయం గా అంచనావేసి వారిని పోరాటోన్ముఖులను చేసేందుకు అవసరమైన, సరైన ఎత్తుగడలను రూపొందించి ఆచరించటంలోనే కమ్యూనిస్టు ఉద్యమ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. మావోయిస్టులు ఈ సత్యాన్ని గ్రహిస్తే దేశంలో వామపక్ష ఉద్యమం బలోపేతానికి దోహదం చేసిన వారవుతారు.

**ఏనుగు వెంకటేశ్వరరావు**
'ప్రజాపక్షం' ప్రతినిధి, ఖమ్మం

# ట్రంప్ నియంతృత్వ విధానాలపై పెరుగుతున్న నిరసన జ్వాలలు!



**ఉజ్జిని రత్నాకర్ రావు**
9490952646

అమెరికాకు రెండవసారి అధ్యక్షులుగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరించటం మొదలు పెట్టాడు. తానే సూపర్ పవర్‌గా.. అమెరికాయే ప్రపంచానికి సూపర్ దేశంగా అన్నట్లు అడ్డగోలు నిర్ణయాలతో ఇంటా బయట తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తున్న డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన 60 రోజుల్లోనే ఏకంగా 100 కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశాడు. ఆయన నిర్ణయాలన్నీ ప్రశ్నించేది లేదన్నట్లుగా అమెరికన్ ఆధిపత్యానికి అనుకూలంగా, ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేకతను ట్రంప్ అప్పుడే మూటగట్టుకుంటున్నాడు. బాధ్యత చేపట్టిన నెలలోనే అమెరికాలో వివిధ సంస్థలు జరిపిన సర్వేలో ట్రంప్ రేటింగ్ శరవేగంగా పడిపోయింది. 52 శాతం మంది ప్రజలు ట్రంప్ పని తీరు పట్ల పెదవి విరిచారు. 57 శాతం మహిళలు ట్రంప్ ప్రభుత్వంపై అసంతృప్తి వెలిబుచ్చారు. మరోవైపు ప్రధాన మీడియా సంస్థలు ట్రంప్ చర్యల పట్ల తీవ్రమైన విమర్శలు చేస్తున్నాయి. 'ది న్యూయార్క్ టైమ్స్', 'ది వాషింగ్టన్ పోస్ట్', 'వాల్ స్ట్రీట్ జర్నల్' ట్రంప్ పాలన విధానాలు అమెరికా అంతర్జాతీయ ప్రభావాన్ని తగ్గిస్తున్నాయని తేల్చి చెప్పాయి. ట్రంప్ దుందుడుకు దూకుడు విధ్వంసకర ఫాసిస్టు విధానాలు ప్రపంచ దేశాలపైనే కాక అమెరికాపైన తీవ్రంగా ఉండబోతున్నాయి.

గత పాలకులైన బైడెన్ హయాంలో ద్రవ్యోల్బణం కట్టుతప్పి జీవన వ్యయాన్ని పెంచడంతో సామాన్య ప్రజలు అల్లాడిపోయారు. ఆ దుస్థితిని తప్పిస్తానంటూ హామీ ఇస్తూ.. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా ప్రబల ఆర్థికశక్తిగా రూపొందిస్తానని ట్రంప్ ఎన్నికల్లో చెప్పడం శ్వేత జాతీయులకు వారి పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్ వంటి ఆయన మద్దతుదారులను బాగా ఆకర్షించి ఎన్నికల్లో గెలవడానికి దోహపడ్డారు. ట్రంప్ అధికార పీఠాన్ని అధిష్టించిన తర్వాత 'తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు' అన్నట్లు వ్యవహరిస్తూ సగటు అమెరికన్లను మరింత ఇక్కట్లలోకి నెడుతున్నారు.

**టారిఫ్ వార్.. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం!**

ట్రంప్ టారిఫ్ వార్‌తో ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. 'అమెరికా ఫస్ట్' నినాదంతో ట్రంప్ సృష్టించిన సుంకాల పెంపు వివాదం ప్రపంచ విపణి లో అమెరికా ఆధిపత్యాన్ని పెంచేందుకే నన్నది స్పష్టం. పర్యవసానంగా అమెరికాలో పరిశ్రమలు, వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. ఉన్న ఫళంగా ఉద్యోగాలెన్నో ఊడిపోతున్నాయి. మరోవైపు షట్ డౌన్ మూలంగా లక్షల మందికి వేతనాలు నిలిచిపోయా యి. ఈ నేపథ్యంలో ఆహార విహారాలపై సామాన్యుల వ్యయం తగ్గిపోతుంది. రోజు వారి బతుకు బండిని లాగడమే చాలామందికి కనాకష్టంగా మారుతుంది.

మరోవైపు ట్రంప్ పద్ధతులు ధనవంతులకు మరింత మేలు చేసేలా ఉంటున్నాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మూడీస్ సంస్థ విశ్లేషణ ప్రకారం అమెరికన్ సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయి. నాలుగున్నర దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా గరిష్ఠస్థాయికి చేరాయి. జన జీవితాలను బాగు చేయడంపై దృష్టి పెట్టని ట్రంప్ తన మూర్ఖ పాలనా ధోరణలతో ప్రజా వ్యతిరేకతను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారు. తద్వారా అమెరికా కంపెనీల లాభాలు పెరుగుతాయన్న ట్రంప్ అనాలోచిత దుందుడుకు విధానాల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమయ్యే పరిస్థితిలో పడింది. గత మార్చి 10న అమెరికా స్టాక్ మార్కెట్ భారీగా పతనమైంది. 4 లక్షల కోట్ల డాలర్ల విలువ సంపద ఆవిరైంది. దీనికి తోడు ఉద్యోగుల తొలగింపు, పొదుపు పేరుతో ప్రభుత్వ వ్యయానికి విధిస్తున్న పరిమితులు మార్కెట్‌ను కుంగదీస్తున్నాయి. ఇప్పటికే నిరుద్యోగంతో ఇబ్బంది పడుతున్న అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా సన్నగిల్లుతున్నది. ద్రవ్యోల్బణం రోజురోజుకు పెరుగుతుంది. దిగుమతి సుంకాలు పెంచడం వల్ల వస్తువుల ధరలు పెరిగినా ద్రవ్యోల్బణం పెరిగినా ట్రంప్ పట్టించుకోవడం లేదు. ట్రంపుకు అత్యంత సన్నిహితుడు సూపర్ అధ్యక్షుడిగా పేరొందిన పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్ తో సహా పలువురి మాటలను పెడచెవినపెట్టి వారినందరిని దూరం చేసుకున్నాడు.

**ద్రవ్యోల్బణం – ధరలు పెరుగుదల:**

ముఖ్యంగా ట్రంప్ ప్రతీకార చర్యలవల్ల ఎగుమతులు తగ్గి, అగ్రరాజ్య రైతుల ఆదాయాలు పడిపోయాయి. ధరలు ఎగబాకి పేద, మధ్యతరగతి వర్గాల బతుకులు మరింత దుర్భరమయ్యాయి. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలనే నెపంతో సర్కారీ కొలువులకు ట్రంప్ భారీగా కోతపెట్టారు. విద్యాశాఖను మూసేశారు. పోషకాహారం, వైద్యం పరిశోధనలు వంటి వాటికి నిధులను తగ్గించడానికి సిద్ధపడ్డాడు. వీటికి తోడు విమర్శకుల నోళ్లను మూయించడానికి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. శాంతి భద్రతల పేరుతో రాష్ట్రాల్లో ఫెడరల్ మిలిటరీ జోక్యానికి నారు పోస్తూ ప్రజాస్వామ్య వాతావరణానికి భంగం కలిగిస్తున్నారు.. అత్యంత శక్తివంతమైన అధ్యక్ష పదవిని 'పిచ్చివాడి చేతిలో రాయి' అన్నట్లుగా మార్చిన ట్రంప్ ను అమెరికా జనాలే కాదు మొత్తం ప్రపంచమే ఈసడించుకుంటున్నది.

**నిరసన జ్వాలలు:**

ట్రంపు దుందుడుకు ఫాసిస్టు చర్యలతో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో నిరసనలు హోరెత్తుతున్నాయి. తాను చెప్పిందే శాసనమన్నట్లుగా ప్రవర్తిస్తున్న ట్రంప్‌లోని నిరంకుశ రాచరిక పోకడలను చీత్కరిస్తూ 'నో కింగ్స్' పేరుతో జూన్ లో అమెరికన్ ప్రజానీకం పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని నినదించింది. అయినా పద్ధతి మార్చుకోని ట్రంప్ తన అస్తవ్యస్థ విధానాలతోనే ముందుకు వెళుతున్నాడు. తాజాగా మరోసారి అమెరికా జన సామాన్యం ఆందోళనల బాట పట్టింది. మొన్నటి వారం మొదటి రోజునే 50 రాష్ట్రాలలోని 50 కేంద్రాలలో యూనివర్సిటీల లోని విద్యార్థులు 70 లక్షలకు పైగా నిరసన ప్రదర్శనలు పాల్గొన్నట్లు వార్తలొచ్చాయి. ఆ మరుసటిరోజున దేశవ్యాప్తంగా విద్యార్థులు, ప్రజలు నియంతృత్వం కాదు, జనస్వామ్యం కావాలంటూ' 2700 పట్టణ కేంద్రాలలో నిరసన వెల్లువెత్తాయి. అమెరి కా నుంచి వలసదారులను వెళ్లగొడతామంటూ ట్రంప్ హుంకరిస్తున్నా డు. అక్రమ వలసదారులంటూ అవమానకరమైన రీతిలో స్వదేశాలకు తరలించాడు. వలసదారులపై ఉక్కు పాదం మోపడం, ఆరోగ్య రంగానికి నిధులు కోత పెట్టడం తదితరాలతో సమాజాన్ని అభద్రతలోకి నెడుతున్న ట్రంప్ తీరుపై మొదట్లోనే నిరసనకారులు ధ్వజమెత్తారు. హెచ్1 బి వీసాలకు లక్ష డాలర్ల రుసుము అంటూ ఏకంగా మొత్తం వాణిజ్య వ్యవస్థకే తూట్లు పొడిచే ప్రయత్నం చేశాడు. నిరసన వెల్లువలతో ఎఫ్1 లేదా ఎల్1 వీసాల నుంచి హెచ్ బి వీసాలకు మారే సమయంలో లక్ష డాలర్లు కట్టనవసరం లేదని ప్రకటించారు.

ట్రంప్ నియంతృత్వ పోకడలను, ప్రజాస్వామ్యాన్ని, సమానత్వాన్ని కాలరాస్తూ ఉండటాన్ని నిరసనకారులు దుయ్యబట్టారు. సొంత ప్రజల ఆవేదనను శాంతంగా ఆలకించే యుక్తా యుక్త విచక్షణతో మసులుకోవాల్సిన ట్రంప్ ఆ పని చేయకపోగా నిరసనలు తెలిపిన వారిపై వెకిలి దాడులకు దిగి తన బుద్ధి మాలినతనాన్ని మళ్లీ బయట పెట్టుకున్నాడు. ఇదే ధోరణి కొనసాగిస్తూ ఉంటే ట్రంప్‌కు తగిన గుణపాఠం తప్పదు.

## పారిశుద్ధ్య కార్మికుల విధుల బహిష్కరణ



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం విధులను బహిష్కరించి, మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమ ఇఎస్ఐ డబ్బులు చెల్లించకపోవడం వలన వైద్యం అందించడానికి ఆసుపత్రులు నిరాకరిం స్తున్నాయని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ప్రస్తుతం ఇద్దరు కార్మికుల ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా ఉందని, వారి కాళ్లు తొలగిస్తే తప్ప బతికే పరిస్థితి లేదని, అధికారులు వెంటనే స్పందించి ఇఎస్ఐ డబ్బులు చెల్లించి, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు ఇఎస్ఐ ద్వారా వైద్య చికిత్స అందించాలని వారు డిమాండ్ చేశారు.

## నిజాంసాగర్‌లోకి 5,760 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



ప్రజాపక్షం/నిజాంసాగర్ : నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 5760 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న ఈ వరద నీరు కారణంగా ప్రాజెక్టు 1 వరద గేటును ఎత్తి నీటిని మాంజీరాలోకి వదిలిపెడుతున్నామని పేర్కొన్నారు. కాగా నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 1405.00 అడుగులు, 17.802 టిఎంసిలకు గాను అదే మోతాదులో నీటిని నిల్వ ఉంచుతూ ఎగువ ప్రాంతం నుండి వస్తున్న నీటిని దిగువకు అదే మోతాదులో వదలిపెడుతున్నామని అధికారులు వెల్లడించారు.



## యూటర్న్ మూసివేతతో అవస్థలు

ప్రజాపక్షం/రెబ్బెన : రెబ్బెన మండలంలోని దేవులగుడా గ్రామం వద్ద నేషనల్ హైవే అధికారులు ఏర్పాటు చేసిన యూటర్న్‌ను మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా యూటర్న్ మూసి ఉండటంతో నంబాల, లక్ష్మి పూర్, నార్లాపూర్, మాధవాయిగూడ, కిష్టాపూర్, రాజారాం, పోతపెల్లి తదితర గ్రామాల ప్రజలు రెబ్బెన మండలానికి తిరిగి రావాలంటే సుమారు రెండు మూడు కిలోమీటర్ల దూరం అదనంగా వెళ్ళి గోలేటి ఎక్స్ రోడ్ వద్ద నుండి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూటర్న్‌ను ప్రజల అనుమతి లేకుండా, సమాచారం ఇవ్వకుండా అధికారులు హఠాత్తుగా మూసివేయడంతో సమస్య తలెత్తిందని, గోలేటి వెళ్లడానికి కూడా ఇదే ప్రధాన మార్గమని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా అధికారులు యూటర్న్ మూసివేయడం సరికాదని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి యూటర్న్ పునః ప్రారంభించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రెబ్బన మండల నాయకులు ప్రజా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. నేషనల్ హైవే అధికారులు వెంటనే స్పందించి, ప్రజల అసౌకర్యాన్ని తొలగించేందుకు దేవులగుడా యూటర్న్‌ను పారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## మెక్‌గఫీ పాఠశాల డైరెక్టర్ తాజుద్దీన్‌కు ఎడ్యుకాన్ అవార్డు



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ పట్టణంలోని మెక్‌గఫీ పాఠశాల డైరెక్టర్ మహ్మద్ తాజుద్దీన్ విద్యారంగంలో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఎడ్యుకాన్ అవార్డును అందుకున్నారు. మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో వండర్ పిల్లల పాఠశాల సంస్థలు, జాతీయ స్వయంప్రతిపత్తి పాఠశాలల సంఘం (నీసా), ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం, తెలంగాణ రాష్ట్ర పాఠశాలల నిర్వహణ సంఘంలతో కలిసి దేశవ్యాప్తంగా విద్యారంగంలో కృషి చేసిన వారికి విశాఖపట్నంలో ఈ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. మారుమూల వెనుకబడిన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేసినందుకు మహమ్మద్ తాజుద్దీన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. విద్యారంగంలో ఆయన సేవ ఆధారిత పనిని కొనసాగించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆయన విజయానికి శ్రేయోభిలాషులు, మల్లా బాలల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు మల్లా రాము నాయుడు అభినందనలు తెలిపారు. ఆయన సేవలు ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని మల్లా రాము నాయుడు పేర్కొన్నారు.



## ప్రభుత్వ భూములు రక్షించాలి

ప్రజాపక్షం/బెల్లంపల్లి : బెల్లంపల్లి పట్టణంలో అడ్డగోలుగా జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాలను అడ్డుకోవాలని, కబ్జాదారులపై పిడి యాక్టులు పెట్టాలని ఎంసిపిఐయు పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ భూములను కాపాడాలని, అద్దె భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆఫీసులకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ పార్టీ నాయకులు శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో కబ్జారాయులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, శ్మశానవాటికలను కూడా వదలడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు కొన్ని సంవత్సరాల నుండి అద్దె భవనాలలో నడుస్తున్నప్పటికీ, అధికారులు చూస్తూ ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాకోరల నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని, అదే స్థలాలలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, మేకల సన్నీ పాల్గొన్నారు.



## రెండేళ్లుగా గ్రంథాలయం మూత

ప్రజాపక్షం/జైపూర్ : మండల కేంద్రంలో ఉన్న ఏకైక గ్రంథాలయం గత రెండు సంవత్సరాల కాలం నుండి తెరుచుకోకపోవడంతో నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయ అధికారి విధులకు రాకుండానే నెల నెలా వేతనం పొందుతున్నారని, దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని, మండలంలో చర్చ జోరుగా జరుగుతోంది. గ్రంథాలయాన్ని మూసే ఉంచుతుండడంతో నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడానికి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఈ భవనాన్ని చుట్టుపక్కల వ్యక్తులు తమ వ్యవసాయ సామాగ్రి, వాహనాలు పెట్టుకోవడానికి మాత్రమే వాడుకుంటున్నారని తెలుస్తోంది. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రంథాలయాన్ని జైపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు తరలించి, నిరుద్యోగులకు ఉపయోగపడే పుస్తకాలను తదితర సామాగ్రిని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు. ప్రతిరోజు తీసేవిధంగా ఒక అటెండర్‌ను కూడా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో నిరుద్యోగులందరూ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. దీనిపై స్థానిక శాసనసభ్యుడు, కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, స్థానిక పార్లమెంటు సభ్యుడు వంశీకృష్ణ స్పందించి కొత్త గ్రంథాలయాన్ని మంజూరు చేయాలని మండలంలోని నిరుద్యోగస్తులు ప్రజలు వేడుకుంటున్నారు.

# నగర రూపురేఖల్లో స్పష్టమైన మార్పు కనిపించాలి

కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



ప్రజాపక్షం/నిజామాబాద్ : నగరరూపురేఖల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా నగరపాలక సంస్థ పనితీరు మెరుగుపడాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో నగరపాలక సంస్థ పనితీరుపై కలెక్టర్ శుక్రవారం సమీక్ష జరిపారు. పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్య నిర్వహణ, బల్దియా ఆస్తుల పరిరక్షణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి, తదితర అంశాలపై కూలంకుషంగా చర్చించి ఆయా విభాగాల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఒక్కో డివిజన్ వారిగా పై అంశాలలో సాధించిన ప్రగతి, నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో వార్డు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. అవకాశమున్న చోట డ్రైనేజీలను శుభ్రపర్చేందుకు జెసిబిలను వినియోగించాలని సూచించారు. శానిటేషన్ పనులకు ఉపయుక్తంగా నిలిచే గ్రాస్ కట్టర్, డ్రిల్ మెషిన్స్ వంటి వాటిని కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అనుమతి తెలిపారు. జెట్టింగ్ మెషిన్, ఇతర చెడిపోయిన యంత్రాలు, వాహనాలను వెంటనేమరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలన్నారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పచ్చదనాన్ని పెంపొందించాలని ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా నాటిన మొక్కల నిర్వహణ, సంరక్షణ పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలన్నారు. ఖాళీ స్థలాలు, పట్టణ ప్రకృతివనాలు, పార్కులలో అవసరమైనచోట విరివిగా మొక్కలు నాటించాలన్నారు. మున్సిపల్ ఖాళీ స్థలాలు, ఆస్తులను పరిరక్షించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా కార్పొరేషన్ స్థలాలు కబ్జాకు గురైతే వాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులందరూ వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి సకాలంలో పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, హౌసింగ్ పిడి పవన్‌కుమార్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## టియు బిఇడి అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు అంతర్జాతీయ టీచర్ ఎక్సలెన్స్ 2025 అవార్డు



ప్రజాపక్షం/నిజామాబాద్ : టియు సారంగాపూర్ బిఇడి కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎస్.రవీందర్‌కు కేంద్ర ప్రభుత్వ, నీతి ఆయోగ్ సంస్థచే గుర్తించబడిన త్రేతాయుగ్ ఫౌండేషన్ యుపి, అయోధ్య వారు అందించే ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 ఎంపికైనట్లు తెలిపారు. అక్టోబర్ 5న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఈ అవార్డును ప్రకటించారు. డాక్టర్ ఎస్.రవీందర్ గతంలో హైదరాబాద్‌లోని ఐన్‌స్టీన్ బిఇడి కళాశాలలోనూ, హైదరాబాద్ నగరంలోని గాంధియన్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్‌గా, సూర్యాపేటలోని ఎంఎస్ఆర్ బిఇడి కళాశాల ప్రిన్సిపాల్‌గా, ప్రముఖ కోచింగ్ సెంటర్లలో టెట్, డిఎస్సీ సైకాలజీ ఎక్స్‌పర్ట్‌గా, డైరెక్టర్‌గా పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దారు. గత 23 సంవత్సరాలుగా వారు బిఇడి కళాశాలలో బోధన చేస్తున్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డుకు డాక్టర్ రవీందర్ ఎంపిక కావటం పట్ల తెలంగాణ విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మహేందర్‌రెడ్డి, సహచర అధ్యాపకులు డాక్టర్ ఆర్.కరుణాకర్, డాక్టర్ వన్నెల్‌దాస్ శ్రీనివాస్, పోలపల్లి శ్రీకాంత్, డాక్టర్ రామలింగం, డాక్టర్ నర్సయ్య, డాక్టర్ ప్రవీన్‌కుమార్, స్నేహితులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళ దారుణ హత్య

ప్రజాపక్షం/ఎడపల్లి/నవీపేట్ : నవీపేట్ మండలంలోని నాగేపూర్ శివారులో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. నిందితులు మహిళను హత్య చేసిన అనంతరం పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు నార్త్ రూరల్ సిఐ బి.శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం నాగేపూర్ శివారులో, హనుమాన్ ఆలయం నిజాంసాగర్ కాలువ పక్కన గుర్తు తెలియని మహిళ దారుణ హత్యకు గురైనట్లు గురువారం రాత్రి సమాచారం అందింది. ఆమెను హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న ఎస్సై తిరుపతి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలిని మద్దేపల్లి గ్రామానికి చెందిన శ్యామల లక్ష్మి (45)గా గుర్తించారు. మృతురాలు శ్యామల లక్ష్మి చెల్లెలు శ్యామల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రం హాస్పిటల్‌కు తరలించారు.


# సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను సందర్శించిన కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్ : వర్ని మండల సిద్ధాపూర్ వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్‌ను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఎలాంటి సాగు నీటి సౌకర్యం లేని నిజాంసాగర్ నాన్ కమాండ్ ఏరియా పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు ఉద్దేశించిన ఈ రిజర్వాయర్ నిర్మాణం అవశ్యకతను దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ నిర్మాణ పనుల విషయంలో ఎదురవుతున్న అడ్డంకులు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన కలెక్టర్ తాజాగా శుక్రవారం మరో మారు క్షేత్రస్థాయి సందర్శన జరిపారు.

బండ్ నిర్మాణం నిమిత్తం సరిహద్దు ప్రాంతాల నిర్ధారణ కోసం రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలకు చెందిన అధికారులతో పరిశీలన జరిపారు. వాహనాలు వెళ్లేందుకు వీలు లేకపోవటంతో కాలి నడకన వాగులు, కొండలను దాటుతూ రిజర్వాయర్ బండ్ నిర్మిస్తున్న ప్రాంతానికి చేరుకుని అక్కడి నుండి ఫారెస్ట్ గెజిట్ నోటిఫికేషన్‌లో పొందుపర్చిన జిల్లా అటవీ సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించారు. హద్దుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఆటంకాలు ఉత్పన్నం కాకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ పనులు వేగంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సాయిలు తదితరులున్నారు.

## గోవులను సంరక్షించాలని నాలుగు ఎకరాల భూమి కేటాయింపు

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ప్రజాపక్షం/బోధన్ : దేశంలో గోవులను గోమాతగా పూజిస్తారని, అలాంటి గోవులను సంరక్షించేందుకే బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో గోసంరక్షణార్థం నాలుగు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. నాలుగు ఎకరాల స్థలంలో హనుమాన్ ఆలయ పూజారి ప్రవీణ మహారాజ్ మంత్రోచ్చారణల నడుమ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి భూమి పూజ చేశారు. గోశాల నిర్వహకులు నేపాల్ సింగ్, వినోద్ పట్వారీ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ విఠల్, ఎసిపి శ్రీనివాస్, నాయకులు గంగా శంకర్, నాగేశ్వర రావు, పాషా మహినోద్దీన్, శరత్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ప్రజాపక్షం/ఎడపల్లి : విద్యార్థులకు సహాయం అందించే తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(సంస్కృతి) ఎడపల్లి మండలంలోని అంబం ప్రాథమికోన్నత పాఠశాలలో ఓ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో 5వ, 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ తరపున 20 స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన బ్యాగులు అందచేయడం పట్ల పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, లయన్స్ క్లబ్ వారి సేవలను వారు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్(సంస్కృతి) సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో రూ.48,500 మోసం

మందమర్రి ఎస్ఐ రాజశేఖర్

ప్రజాపక్షం/మందమర్రి : పార్ట్‌టైమ్ ఉద్యోగాలు లేదా ఆన్‌లైన్ టాస్కులు పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు. పట్టణంలోని ఫస్ట్ జోన్ ప్రాంతానికి చెందిన ఒక యువకుడు గూగుల్ రివ్యూ మేనేజ్‌మెంట్ సంస్థలో ఉద్యోగం పేరుతో వచ్చిన వాట్సాప్ మెసేజ్‌కు స్పందించి, సులభంగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో రూ.48,500 కోల్పోయారని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్లు ముందుగా చిన్న టాస్కులు, 5 స్టార్ రేటింగ్ ఇవ్వడం వంటివి పూర్తి చేయించి, రూ.200 వంటి స్వల్ప మొత్తాన్ని జీతంగా చెల్లించారు.

ఆ తరువాత, ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, పలు దఫాలుగా బాధితుడిని వారి ఖాతాలకు డబ్బు పంపమని ఒత్తిడి చేశారు. ఈ క్రమంలోనే బాధితుడు రూ.48,500 నష్టపోయారని వెల్లడించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్లను అస్సలు నమ్మవద్దని, బ్యాంక్ వివరాలు, ఒటిపి, ఎటిఎం పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లయితే, ఆలస్యం చేయకుండా వెంటనే 1930కు డయల్ చేసి లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించిన కేంద్ర ఆరోగ్య బృందం

ప్రజాపక్షం/సిర్పూర్ టి : సిర్పూర్ టి ప్రభుత్వ ఆసుపత్రిని కేంద్ర ఆరోగ్య శాఖకు చెందిన బృందం శుక్రవారం సందర్శించింది. వైదేహి నాథ్, సౌజన్య రాజపుత్, భవానిలతో కూడిన బృందం ఆస్పత్రిలోని వార్డులు, ఆపరేషన్ థియేటర్, ఆక్సిజన్ ప్లాంట్ వంటి కీలక విభాగాలను పరిశీలించింది. వైద్యులు, సిబ్బంది పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలపై బృందం వివరాలు సేకరించింది. ప్రజా ఆస్పత్రిని మరింత మెరుగైన సేవలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇకనైనా ఆస్పత్రి పరిస్థితులు మారుతాయని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి సిబ్బంది బృందానికి సమాచారాన్ని అందించారు.



## అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలి

కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ : మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్యాతనపల్లి, మందమర్రి మున్సిపల్ కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లు, అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను మున్సిపల్ కమిషనర్ రాజు, రాజలింగులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని సూచించారు. ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నర్సరీలలో మొక్కలను అభివృద్ధి చేసి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. పెండింగ్ పనులపై దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా కొనసాగుతున్న నీటి బ్యాంకుల నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో నిర్మించిన రెండు పడకగదుల ఇండ్ల భవనాలను కూడా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



## ప్రజలకు మరింత చేరువలో యూనియన్ బ్యాంక్ సేవలు : కలెక్టర్

ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ : ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించడానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని కలెక్టర్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ రాధాకృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, శాఖ మేనేజర్ సంజీవ్ తలకోటిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త శాఖ ద్వారా బ్యాంకు సేవలు ప్రజలకు, వినియోగదారులకు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పొదుపు, బీమా, పెన్షన్, పెట్టుబడులు వంటి అంశాలలో సేవలు అందించాలని, ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. శాఖ అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేయాలి

రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కొమ్ము ప్రవీన్ రాజ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని టిఎన్జీవోస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిర్మల్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతం చేయడానికి కార్యకర్తలు ముందుండాలని కొమ్ము ప్రవీణ్ కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం కార్యకర్తలకు ప్రజలకు పార్టీపై నమ్మకం పెంచడం ద్వారా పార్టీని బలోపేతం చేయవచ్చు పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేయడం, నాయకులను, కార్యకర్తలను ప్రజల వద్దకు పంపడం వంటివి కార్యక్రమాలు చేయాలని సామాజిక సోషల్ మీడియాను ఉపయోగించి పార్టీ సిద్ధాంతాలను, విజయాలను ప్రజలకు చేరవేయాలి అని తెలిపారు. ఎన్నికల కోసం, పార్టీ విస్తరణ కోసం వ్యూహాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా వర్గ పోరాటాలను, ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలి కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సగంమోహన్ దాస్, గైని సాయి మోహన్, గణేష్ తోర్తి, పల్లికొండ నరసింహులు, సుతారి శంకర్, జనతా నరసయోయ, మల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాజుల ముకేశ్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : తెలంగాణ రాష్ట్ర ఆటో జెఎసి ప్రణాళిక చైర్మన్ గాజుల ముకేశ్ గౌడ్ జన్మదిన వేడుకలు శ్రీరాంపూర్ ప్రాంతంలో ఘనంగా జరిగాయి. మంచిర్యాల జిల్లా బిఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చెల్ల విక్రమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియాలోని బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి నిరుపేదలకు అన్నదానం చేశారు. అనంతరం, గౌడ్ హాస్పిటల్, రెడ్‌క్రాస్ సొసైటీల సహకారంతో తలసేమియా బాధితుల కొరకు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో నస్పూర్ టౌన్ ఆటో యూనియన్ అధ్యక్షులు పులి రాజేందర్ గౌడ్, శనిగరపు రాయాలింగు, మధు, బానోత్ రాజు సహా పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## చిత్రలేఖన పోటీల్లో ఉన్నత పాఠశాల విద్యార్థికి వెండి పతకం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని తొమ్మిదవ తరగతి విద్యార్థి బి.అక్షయ్ జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీల్లో వెండి పతకం సాధించినట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ఎండి జలీల్ తెలిపారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సమాజంలో యువకులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని సాధించాడు. కరీంనగర్‌లో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో సిపి గౌష్ ఆలం, కరీంనగర్ నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిలు విద్యార్థికి బహుమతి ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులు జలీల్ విద్యార్థికి శిక్షణ ఇచ్చి పాఠశాలకు డ్రాయింగ్ పోటీల్లో పతకం సాధించేందుకు కృషి చేసిన డ్రాయింగ్ మాస్టర్ కోలాపూర్ చంద్రశేఖర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఎల్ఒసి మంజూరు చేయించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామానికి చెందిన వంగా సోహన్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల రూపాయలు, వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామానికి చెందిన సంకసాల స్రవంతికు 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. కాగ ఎల్ ఓ సి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు వివిధ క్రీడల్లో నైపుణ్యం వచ్చే విధంగా శిక్షణ ఇప్పించాలన్నారు. అందుకు కావాల్సిన వనరులను సైతం సమకూర్చి అందించినట్లయితే విజయం తధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ ఇప్పించి నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. పాఠశాల స్థాయిలో ప్రాథమికంగా ఎంపిక పోటీ నిర్వహించి వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో రాజన్నసిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేటలో నిర్వహించిన జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ బాలబాలికల హ్యాండ్‌బాల్ పోటీలలో పాఠశాలకు చెందిన జి.సుశాంత్(9వ), డి.మహిత్ రెడ్డి(10వ) అండర్ 17 విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా త్వరలో నిర్వహించబోయేటువంటి రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వబోతున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## వాల్గొండాలో ఇసుక మాఫియా హల్ చల్



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గోదావరి నది ఒప్పంగి ప్రవహించి ఇసుకమేటలు వేసి ఇలా తగ్గిందో లేదో ఇసుక మాఫియా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో గోదావరి నదిలో పాగా వేసి అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ హల్చల్ చేస్తుంది. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించగా గ్రామం చెందిన ఓ వ్యక్తి దక్కించుకొని ఇసుక అక్రమ మాఫియాకు తెర లేపారు.పవిత్ర గోదావరి నది తీరాన ఉన్న ఆలయం ముందర నుండే రేయింబవళ్లు పద్దుల సంఖ్యలో ట్రాక్టర్లు అక్రమంగా ఇసుకలోడు ఎక్కుతున్న అధికారులు మాత్రం పట్టుకున్న పాపాన పోవడం లేదు. ఏమైనా అంటే ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను అక్రమంగా మండలంలోని పలు గ్రామాలకు తరలిస్తూ అందిన గాడికి దండుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే పట్టుకుంటామని అధికారులు ప్రకటనలు ఇవ్వడమే తప్ప పట్టుకునే దాఖలాలే కనిపించకపోవడం ఎన్నో అనుమానాలకు తావివ్వడం,ఇలా అధికారులు తమ బాధ్యతను మరిచి మాకెందుకులే అనుకోని విధులను నిర్వర్తిస్తున్నారా అంటూ వాహన చోదకులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇలా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు అధిక వేగంతో రోడ్డెక్కుతుండడంతో వాహనదారులు సామాన్య ప్రజలు భయంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇసుక ట్రాక్టర్లతో ప్రమాదాలు జరగకముందే రెవిన్యూ పోలీస్ అధికారులు దృష్టి సారించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలువురు బాహాటంగానే కోరుతున్నారు.

## బహిరంగ వేలం పాటలో రూ.80 లక్షలపైచిలుకు ఆదాయం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలోని శ్రీ కొండపోచమ్మ దేవాలయం వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటలో ఆలయానికి రూ. 80లక్షల పై చిలుకు ఆధాయం వచ్చినట్లు ఈఓ రవికుమార్ వెల్లడించారు. ఆలయం వద్ద కొబ్బరి కాయల విక్రయం, పూజ సామాగ్రి వేలం పాట ద్వారా రూ.23.10 లక్షలు, చీరల సేకరణ, అమ్మ వారి ఒడి బియ్యం కు రూ.25,70లక్షలు, లడ్డు, పులిహోర రూ. 30.20 లక్షలు, పువ్వుల దుకాణం రూ. 2 లక్షలు,కొబ్బరి ముక్కల సేకరణకు రూ.7.90 లక్షలు వేలం పాట ద్వారా ఆధాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్‌లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీస్ లాకప్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సిసి కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షన్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్‌మెంట్ పోలీస్ డిపార్ట్‌మెంట్ అని అన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటీ, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుందనే విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. గీత, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## చిన్నముల్కనూర్‌లో రోడ్డు ప్రమాదం

### నుజ్జునుజ్జయిన బాలుడి కాలు

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడి కాలు నుజ్జునుజ్జయ్యింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన పెసరి శంకర్ కుమారుడు పెసరి రాంచరణ్(15) ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో రాంచరణ కాలు పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. స్థానికులు వెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ బాలుడు ముల్కనూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు. టాటా ఏసీ బండిలో హుస్నాబాద్ వారసంతలో కొబ్బరి కాయలు విక్రయించుకుని తిరిగి కరీంనగర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలి

### ఇన్‌చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఈ ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం, పత్తి, మక్కలు ఇతర పంటల కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పంటల ఉత్పత్తుల సేకరణ, చేయాలిసిన ఏర్పాట్లు తదితర అంశాలపై పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, ఐకెపి, మెప్మా, డీసీఎంఎస్ తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఏఏ పంటల ఉత్పత్తి ఎంత వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 171 కొనుగోలు కేంద్రాలు ఐకెపి, పిఎసిఎస్, మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయని, మిగతావి వారం రోజుల్లోగా ప్రారంభిస్తారని ఆయా శాఖల అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, నీటి వసతి విద్యుత్ వసతి పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గన్ని సంచుల కొరతలేదని ఇంకా కావాల్సినవి తెప్పించాలని ఆదేశించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిసిఐ ఆధ్వర్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభమయ్యాయని ఆయా మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, అఫ్జల్ బేగం, డీసీఓ రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం పోచెట్టిపల్లి అర్బన్ మండలం గుర్రవాని పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇళ్లలో అడుగుపెడుతున్న కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేస్తూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని, ప్రతి కుటుంబం సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ధర్నా



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా చేస్తున్న ట్రాక్టర్లను స్థానిక పోలీసులు ఆదుపులోకి తీసుకోవడంతో లబ్దిదారులు జగదేవ్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని తిగుల్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం తుర్కపల్లి మండలంలోని గందమల్ల గ్రామం నుండి ఇసుకతో వస్తున్న నాలుగు ట్రాక్టర్లను గురువారం రాత్రి స్థానిక పోలీసులు అడ్డుకోని ఆదుపులోకి తీసుకున్నారు. దినికి నిరసనగా శుక్రవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానందరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దయానందరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక సరఫర ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే పోలీసులు ఆదుపులోకి తీసుకున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు బేశరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ జేశారు. ఈ క్రమంలో తహసీల్దార్ నిర్మలకు వినతి పత్రం అందజేశారు.

## రాజేందర్‌రావు బలపరుస్తున్న ప్యానెల్‌దే విజయం తథ్యం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు బలపరుస్తున్న ప్యానెల్ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకును ఒక మోడల్‌గా తీర్చిదిద్దాలని రాజేందర్ రావు కంకణం కట్టుకున్నారని, ఆయన నిర్ణయాన్ని అర్బన్ బ్యాంకు ఖాతాదారులు గౌరవిస్తూ ఆయన బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగిత్యాలలోని ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు అర్బన్ బ్యాంకు ప్యానెల్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో ప్రచారం, పార్టీ అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సంధర్భంగా అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వెలిచాల రాజేందర్‌రావు బలపరుస్తున్న ప్యానెల్ అభ్యర్థులకు తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని ఎమ్మెల్యే ప్రకటించారు. జగిత్యాల నియోజకవర్గం నంచి ఇద్దరు అభ్యర్థులను ఆయన ప్రతిపాదించారు. ప్యానెల్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా తన శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెలిచాల రాజేందర్‌రావు ఒక విజన్ ఉన్న నాయకుడని, మంచి అభ్యర్థులను ఎంపిక చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకు సభ్యులందరినీ వ్యక్తిగతంగా కలుస్తూ వారి ఓటు మన ప్యానెల్ అభ్యర్థులకు వేసేలా అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ అర్బన్ బ్యాంకు ప్యానెల్ కోసం ఇద్దరు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన మెరికల్లాంటి ఇద్దరు యువకులను జగిత్యాల నుంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రతిపాదించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ ప్యానెల్ గెలుపుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పడం హర్షణీయమన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో చరిత్ను తిరగరాస్తామని, తమ ప్యానల్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారని తెలిపారు. సమావేశంలో వెలిచాల రాజేందర్‌రావు బలపరుస్తున్న ప్యానెల్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

## ప్రతీ ఒక్కరూ పోలీస్ విధులు తెలుసుకోవాలి

**ప్రజాపక్షం/ధర్మపురి :** పోలీసుల విధులు, పోలీస్ శాఖ పక్షాన అందిస్తున్న సేవలను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని జగిత్యాల జిల్లా ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ లో భాగంగా శుక్రవారం ధర్మపురి పోలీస్ స్టేషన్లో విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, సిబ్బంది పనితీరు,పోలీసు లాకప్,ఫైర్ నమోదు విధానం, ముఖ్యంగా సమాజ శ్రేయస్సుకోసం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసు సిబ్బంది అందిస్తున్న సేవలను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతల కోసం పోలీసు శాఖ పక్షాన అందిస్తున్న సేవలను ప్రతీ పౌరుడూ గుర్తించాలన్నారు.విద్యార్థులు విద్యతోపాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవడానికి, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని తెలిపేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.ఎస్సైలు ఉదయ్ కుమార్,రవీందర్,సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలీల కూలీ రేట్లు పెంచకుంటే సమ్మె చేస్తాం

### ఎఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ గౌస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచుకుంటే నవంబర్ 12 తర్వాత సమ్మె కు పిలుపు నిస్తామని ఏఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ గౌస్ హెచ్చరించారు. శుక్రవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పాత కూలీ రేట్లు చెల్లిస్తున్నారనీ, కొత్త గా కూలీ రేట్లు పెంచాలని గత మూడు సంవత్సరాల నుండి వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కు విన్నవించినప్పటికినీ పట్టించుకోవడం లేదని, దీని పై కరీంనగర్ లోని జిల్లా లేబర్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని దీని పై బుధవారం ఆయన కార్యాలయం లో చర్చించగా నవంబర్ 12 న సమస్యా పరిష్కారం కోసం మాట్లాడుకోవాలని ఆయన సూచించారని, నవంబర్ 12 న వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కూలీ రేట్లు పెంచే విధంగా లేబర్ కమిషనర్ వద్ద కు రావాలని, లేకుంటే నవంబర్ 12 తర్వాత సమ్మె కు పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపెల్లి సతీష్, రాంచందర్ జానీమియ రవి పాల్గొన్నారు.

## డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలి

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్‌లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. పోలీసు కమిషనర్ గౌష్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీసు కమిషనరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడాన్ని ఆయన ప్రశంసించారు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా చాలా మంది డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని, మత్తు పధార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. ఒత్తిళ్లను అధిగమించేందుకు స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం, సామాజిక సేవ వంటి అనేక మార్గాలు ఉన్నాయని సూచించారు. మత్తు పధార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పనిచేస్తోందని, డ్రగ్స్ నిర్మూలనకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని సిపి వివరించారు. డ్రగ్ సంబంధిత సమాచారం తెలిస్తే నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని అమరవీరుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అక్టోబర్ 31 వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీమ్‌రావు, డిఐఓబి గంగాధర్, సిడిపివో సబిత, ఎన్ఎంబిఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి తదితరులున్నారు.

## సూక్ష్మ,చిన్న,మధ్యతరహా సంస్థల అభివృద్ధికి అనేక సంస్కరణలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** సూక్ష్మ , చిన్న,మధ్యతరహా పరిశ్రమల డెవలప్‌మెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో కాస్ట్ అండ్ కాంపోటిటివ్‌నెస్ ఆఫ్ ఎంఎస్‌ఎంఇఎస్ ఇన్ ఇండియా అనే అంశంపై కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో క్లస్టర్ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఎంఎస్‌ఎంఈ సెబీ, ఇండస్ట్రీ జిఎస్‌టి, బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన పలువురు అధికారులు మాట్లాడుతూ 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ ఉపాధి ఉత్పత్తి ఇచ్చే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల అబివృద్ధి కోసం ప్రభుత్వం అనేక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చిందని తెలిపారు. వివిధ సంస్థల, పరిశ్రమల ప్రతినిధులు ఎంఎస్‌ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కార మార్గాలు, సలహాలు, సూచనలు ఈ వర్క్‌షాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతామని తెలిపారు. అనంతరం ఎంఎస్‌ఎంఈల ఆవశ్యకత, అభివృద్ధి, వస్తువు ధరలు ఎలా తగ్గించి నాణ్యతగా ఎలా అందించాలి అనే అంశాలపై సంస్థలు, చిన్న పరిశ్రమల ప్రతినిధులకు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కమిషనర్ అంకిత పాండే, స్టేట్ జీఎస్‌టి డిప్యూటీ కమిషనర్ సిహెచ్ రవికుమార్, సెబి డిప్యూటీ మేనేజర్ వివిఆర్ ప్రసాద్, ఇండస్ట్రీ జెడి మధుకర్, ఎంఎస్‌ఎంఈ జెడి సిఎస్ఎస్ రావు, కెవిఐబి సీఈవో వెంకటేశ్వర్, ఎల్‌డిఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** పెద్దపల్లి పట్టణములో గల స్కానింగ్ సెంటర్లను శుక్రవారం రోజున ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ తనిఖీ చేశారు . డా. ప్రసాద్ మెమోరియల్ లీలావతి నర్సింగ్ హోమ్, శ్రీదేవీ హాస్పిటల్, రమ హాస్పిటల్ ల యందు గల స్కానింగ్ కేంద్రాల ను పరిశీలించారు. రిజిస్టర్డ్ గైనకాలజిస్ట్ యే స్కాన్ లు చేస్తున్నారా, గర్భిణీలకు స్కాన్ చేసిన వివరాలు రికార్డ్స్ యందు మరియు ఫారం ఎఫ్ యందు సరిగా నమోదు చేయు చున్నారా లేదా అని పరిశీలించారు. స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ చేయుబడదు, ఇక్కడ ఆడ మగ అని చెప్ప బడదు అని బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడ పిల్లలు తక్కువగా పుడుతున్నారు అని, లింగ నిర్ధారణ ద్వారా గర్భస్థ శిశువు ఆడ పిల్ల అని తెలుసుకొనే ప్రయత్నం చేయ కూడదు అని, అది చట్ట ప్రకారం నేరం అని అన్నారు. లింగ నిర్ధారణ చేసిన వారికి, అడిగిన వారికి చట్ట ప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష 10 వేల రూపాయలు జరిమానా విధించ బడును అని అన్నారు. పుట్ట బోయే పిల్లలు ఆడ అయినా మగ అయిన సమానమే అని అన్నారు. ఆడ వారు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. సంతానం లేని వారి సంఖ్య ఒక వైపు పెరుగుతూ ఉంటే, ఆడ పిల్లలు వద్దు అనుకోవడం మహా పాపం అని అన్నారు. యే స్కాన్ కేంద్రంలో నైనా లింగ నిర్ధారణ చేసినట్టు రుజువు అయితే కఠినమైన శిక్ష పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంట వైద్య అధికారీ డా.లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో సిసిఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డులో సిసిఐ(భారత పత్తి సంస్థ)చే పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్ కార్పోరేషన్ ఆఫీసర్ టిఎస్ ఆగ్రోస్(ఎండి) కె.రాములు, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న శుక్రవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులకు పత్తి విక్రయించి నష్టపోవద్దని, రైతులు నేరుగా సిసిఐ కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్‌డిడిఎం వి.పద్మావతి, కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి షాబొద్దీన్, జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్‌రెడ్డి, ఎంపిడివో పద్మావతి, సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు కాటన్ మిల్లుల అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి, అడ్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎరబెల్లి రాజేశ్వర్‌రావు, మార్కెట్ కార్యదర్శి ఆర్.మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్.రాజా, మార్కెట్ సిబ్బంది, రైతులు, గుమస్తాలు తదితరులున్నారు.

# క్రీడ

## అబుదాబిలో ఆసియా కప్ ట్రోఫీ
### రహస్య ప్రదేశానికి తరలించిన నఖ్వీ!



టీమ్ఇండియా సెప్టెంబర్ 28న ఆసియా కప్ టోర్నీలో విజేతగా నిలిచింది. దాదాపు నెల రోజులు కావస్తున్నా.. ఇప్పటికీ ట్రోఫీ, మెడల్స్ భారత్‌కు చేరలేదు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ నఖ్వీ తాజాగా ట్రోఫీని ఎసిసి హెడ్‌క్వార్టర్స్ నుంచి అబుదాబిలోని గుర్తు తెలియని ప్రాంతానికి తరలించాడని వార్తలు వస్తున్నాయి. బిసిసిఐకి చెందిన ఓ అధికారి ఇటీవల ఎసిసి కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి ట్రోఫీని సిబ్బంది తొలగించారని, ప్రస్తుతం అది నఖ్వీ స్వాధీనంలో అబుదాబిలో గుర్తుతెలియని ప్రదేశంలో ఉందని అతడికి తెలిసినట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం పరిస్థితి మరింత సున్నితంగా మారింది.

ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై టీమ్ఇండియా గెలిచింది. అయితే, పహల్గాం దాడి నేపథ్యంలో నఖ్వీ నుంచి నేరుగా ట్రోఫీని స్వీకరించడానికి భారత జట్టు సభ్యులు ఆసక్తి చూపలేదు. దీంతో నఖ్వీ ఆ ట్రోఫీని, మెడల్స్‌ను హుందాగా వేరొకరితో టీమ్ఇండియాకు అందివ్వకుండా తనతోపాటు తీసుకెళ్లి, ఎసిసి కార్యాలయంలో భద్రపరిచాడు. అప్పటి నుంచి.. ట్రోఫీని ఇవ్వడానికి అర్థం పర్థంలేని షరతులు పెడుతూ వస్తున్నాడు. బిసిసిఐ ప్రతినిధి, టీమ్ఇండియా ఆటగాడు ఒకరు వస్తేనే ట్రోఫీని వారికి నేరుగా అప్పగిస్తామని మొండిపట్టు పడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడి సూచనల మేరకు ట్రోఫీని దుబాయ్‌లోని ఐసిసి అకాడమీ కాంప్లెక్స్‌లోని ఎసిసి కార్యాలయంలో ఉంచినట్లు తెలిసింది. అయితే తన అనుమతి లేకుండా ట్రోఫీ, మెడల్స్‌ను ఎవరికీ ఇవ్వకూడదని అతడు అధికారులను ఆదేశించినట్లు ఆరోపణలు వచ్చాయి.

కానీ నఖ్వీ.. ప్రస్తుతం ట్రోఫీ, మెడల్స్‌ను ఎసిసి కార్యాలయం నుంచి అబుదాబిలో మరో రహస్య ప్రదేశానికి తరలించాడని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వివాదం ఇప్పట్లో పరిష్కారమయ్యే సూచనలు కనిపించడం లేదు. బిసిసిఐ ఈ విషయమై ఐసిసికి ఫిర్యాదు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## వర్షం అంతరాయంతో 34 ఓవర్ల మ్యాచ్
### ఏడు ఓవర్ల పవర్ ప్లే..!





కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో శ్రీలంక, పాకిస్థాన్ మ్యాచ్ టాస్‌కు అడ్డ పడిన వరుణుడు శాంతించాడు. రెండున్నర గంటల తర్వాత వాన తగ్గడంతో అంపైర్లు 17:45 గంటలకు టాస్ వేశారు. చివరి మ్యాచ్‌లో విజయంతో టోర్నీకి ముగింపు పలకాలనే ఉద్దేశంతో టాస్ గెలిచిన లంక కెప్టెన్ చమరి ఆటపట్టు బౌలింగ్ తీసుకుంది. ఇప్పటివరకూ ప్రపంచ కప్‌లో బోణీ కొట్టని పాక్ సైతం విజయంపై కన్నేసింది. సో.. రెండు టీమ్‌లు రెండేసి మార్పులతో బరిలోకి దిగుతున్నాయి.

టాస్‌కు ముందే వర్షం మొదలవ్వడంతో శ్రీలంక, పాకిస్థాన్ మ్యాచ్ ఓవర్లు కుదించారు అంపైర్లు. రెండున్నర గంటల సమయం వృథా కావడంతో, 34 ఓవర్ల మ్యాచ్ ఆడిస్తున్నారు. సవరించిన ఓవర్ల ప్రకారం పవర్ ప్లే.. బౌలింగ్ నిబంధనలు కూడా మారాయి. ఏడు ఓవర్లకు పవర్ ప్లే ముగియనుంది.

**పాకిస్థాన్ తుది జట్టు :** మునీబా అలీ(వికెట్ కీపర్), ఒమైమా సొహైల్, సిద్రా అమిన్, అలియా రియాజ్, నటాలియా పర్వేజ్, ఫాతిమా సనా(కెప్టెన్), ఎమన్ ఫాతిమా, సైదా అరూబ్, రమీన్ షమీమ్, నష్రా సంధు, సడియా ఇక్బాల్.

**శ్రీలంక తుది జట్టు :** విష్మీ గుణరత్నే, చమరి ఆటపట్టు(కెప్టెన్), హాసిని పెరీరా, హర్షిత సమరవిక్రమ, కవిశ దిల్హరి, నీలాక్షి డిసిల్వా, అనుష్కా సంజీవని (వికెట్ కీపర్), దెవ్మీ విహంగ, సుగంధ కుమారి, మల్కీ మదరా, ఇనోక రణవీర.

## గంటసేపు వేచి చూసినా మాకు ట్రోఫీ కనిపించలేదు
### తిలక్ వర్మ



అరుదైన వ్యాధితో బాధపడినట్లు భారత ఆటగాడు తిలక్ వర్మ సంచలన విషయాలను ఇటీవల వెల్లడించాడు. ఆ సమయంలో ముంబయి ఇండియన్స్ మేనేజ్‌మెంట్ తనను ఆదుకొందని గుర్తు చేసుకున్నాడు. తాజాగా ఆసియా కప్ ట్రోఫీ వ్యవహారంపై స్పందించాడు. ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించడంలో ఈ తెలుగు కుర్రాడిదే కీలక పాత్ర. అయితే, భారత్ గెలిచినా ట్రో ఫీ ఇవ్వకుండా ఎసిసి అధ్యక్షుడు మోసిన్ న ఖ్వీ 'పిల్ల చేష్టలు' సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురైంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆ రోజు ఏం జరిగిందో తిలక్ వెల్లడించాడు. దాదాపు గంటసేపు మైదానంలో ఉన్నా సరే ట్రోఫీ తమకు కనిపించలేదని వ్యాఖ్యానించాడు. 'మేమంతా మైదానంలో వేచి చూస్తూ ఉన్నాం. అప్పటికి దాదాపు గంట గడిచిపోయింది. ఇదంతా మీరు టీవీల్లోనూ చూసి ఉంటారు. నాతోపాటు మన ఆటగాళ్లంతా గ్రౌండ్‌లోనే పడుకొని ఉన్నాం. అర్ష్‌దీప్ సింగ్ మాత్రం రీల్స్ చేయడంలో బిజీగా ఉండిపోయాడు. ట్రోఫీ వచ్చేసిందని ఆలోచిస్తూ మేమంతా అలాగే ఉండిపోయాం. కానీ, మైదానంలో ఎక్కడా కూడా ట్రోఫీ కనిపించలేదు. అప్పుడు అర్ష్‌దీప్ కలుగజేసుకొని.. ట్రోఫీ అందుకొన్నట్లుగా క్రియేట్ చేశాడు. టీ20 వరల్ కప్ సమయంలో ఎలా సంబరాలు చేసుకున్నామో.. ట్రోఫీ లేకపోయినా అలాగే చేద్దామని చెప్పాడు. నాతో పాటు మరో ఐదారుగురు క్రికెటర్లు అలాగే చేశాం' అని తిలక్ తెలిపాడు.

**నమ్మకంతో ఉన్నాం..**

'ఆసియా కప్‌లో మేం మూడుసార్లు పాక్‌ను ఢీకొట్టాం. ఫైనల్‌లోనూ గెలుస్తామని మొదటినుంచి నమ్మకంతోనే ఉన్నాం. క్రికెట్ తమాషా గేమ్. ఇలాంటి మెగా టోర్నీల్లో ఆడితే ఆ మజానే వేరు. నేను పాకిస్థాన్‌పై ఎలాంటి ప్యాషన్‌తో ఆడానో.. ఇతర మ్యాచుల్లో అలా ఆడలేకపోవచ్చు. కానీ, జట్టు విజయం సాధించేందుకు చేసే ప్రయత్నం మాత్రం ఆగదు' అని తిలక్ వ్యాఖ్యానించాడు.

# ఫోకస్ సైన్స్


## పరిధుల్లేని క్వాంటం ఎంటాంగిల్మెంట్!



పక్కపక్కనే ఉన్న రెండు కణాల అనుసంధానాన్ని ఊహించుకోవచ్చు. కానీ, సుదూరంగా ఉండే రెండు లేదా అంతకంటే ఎక్కువ సబ్‌టామిక్ కణాల అనుసంధానం, ఒకే విధమైన వాటి విధానం ఆశ్చర్యం కలిగించక మానదు. అత్యంత శక్తివంతమైన అనుసంధానికి భౌతిక శాస్త్రం ఇచ్చిన కొత్త నిర్వచనమే ఇఆర్=ఇపిఆర్ (ఇఆర్ = ఇపిఆర్). ఐన్‌స్టీన్–రోసెన్ (ఇఆర్) వంతెనలు (వార్మ్‌హోల్స్)ను ఐన్‌స్టీన్–పోడోల్స్కీ–రోసెన్ (ఇపిఆర్)తో సమానమని కొత్త సిద్ధాంతం పేర్కొంటున్నది. క్వాంటం ఎంటాంగిల్మెంట్‌గా పిలిచే ఈ సిద్ధాంతంలో ఒక కణ లక్షణాన్ని 'స్పిన్'గా కొలిచినప్పుడు, మరొక కణం ఎంత దూరంలో ఉన్నప్పటికీ, దాని సంబంధిత లక్షణాన్ని ఇక్కడి నుంచే తెలుసుకోవచ్చు. ఈ సిద్ధాంతం ప్రకారం, కణాలు వాటి వ్యక్తిగత గుర్తింపులను కోల్పోయి, ఒకే, ఏకీకృత క్వాంటం స్థితి ద్వారా ఆవిష్కృతమవుతాయి. ఈ సిద్ధాంతాన్ని అనుసరించి కణాల మధ్య సంబంధం తక్షణమే ఉంటుంది. ఉదాహరణకు, మీరు ఒక కణాన్ని కొలిచి అది 'పైకి' తిరుగుతున్నట్లు కనుగొంటే, మరొకటి 'క్రిందికి' తిరుగుతున్నట్లు మీకు వెంటనే తెలుస్తుంది. అయితే, ఇది కాంతి కంటే వేగవంతమైన కమ్యూనికేషన్ రూపం కాదు. ఎందుకంటే కొలత ఫలితం యాదృచ్ఛికంగా ఉంటుంది. మీరు ముందుగా నిర్ణయించిన సందేశాన్ని పంపడానికి దీన్ని ఉపయోగించలేరు. సంప్రదాయ భౌతిక శాస్త్రంలో కనిపించే సిద్ధాంతాలకు భిన్నంగా గోచరించే ఎంటాంగిల్‌మెంట్ అనేది క్వాంటం మెకానిక్స్ యొక్క ప్రధాన సూత్రం. క్వాంటం కంప్యూటింగ్, క్రిప్టోగ్రఫీ వంటి భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడానికి ఇది చాలా కీలకమైనది. ఇక్కడ ఇఆర్=ఇపిఆర్ సిద్ధాంత విధానాలను పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది. వార్మ్‌హోల్స్, ఇపిఆర్ అనేది చిక్కుకున్న కణాలు ఒకే అంతర్లీన అనుసంబంధానికి సంబంధించిన రెండు వేర్వేరు వర్ణనలను సూచించే ఊహాజనితమైన భౌతిక శాస్త్ర సూత్రం. ఇది గురుత్వాకర్షణ, క్వాంటం మెకానిక్స్ మధ్య లోతైన సంబంధాన్ని సూచిస్తుంది. జువాన్ మాల్డాసేనా, లియోనార్డ్ సస్కిండ ప్రతిపాదించిన ఈ ఆలోచన, చిక్కుకున్న కణాలు ఒక వార్మ్‌హోల్ ద్వారా అనుసంధానించబడి , గురుత్వాకర్షణ, క్వాంటం సిద్ధాంతాన్ని ఏకం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, బ్లాక్ హోల్ ఇన్ఫర్మేషన్ పారడాక్స్ వంటి దృగ్విషయాలను అర్థం చేసుకోవడానికి కొత్త మార్గాన్ని అందిస్తుందనే విషయాలను వివరిస్తుంది. కృష్ణబిళం లేదా బ్లాక్ హోల్‌లోకి పడిపోయే సమాచారం, ఈ వార్మ్‌హోల్ లాంటి నిర్మాణాల ద్వారా అనుసంధానించబడి, తప్పించుకునే హాకింగ్ రేడియేషన్‌తో చిక్కుల్లో ఎన్‌కోడ్ చేయబడి ఉండవచ్చు. కాబట్టి, ఇది వైరుధ్యాన్ని పరిష్కరించడానికి సహాయపడుతుంది.

### వృథాకాని ఆవిష్కరణ..

ఒక ఆవిష్కరణ తర్వాతి కాలంలో సంచలనాలు సృష్టించవచ్చు. హెన్రిక్ హెర్జ్ ఆవిష్కరణే ఇందుకు నిదర్శనం. 19వ శతాబ్దంలో ఆయన కనుకొన్న ఎలక్ట్రోమాగ్నెటిక్ తరంగాల విలువ అప్పట్లో ఎవరూ గుర్తించలేదు. 1886లో అతను జేమ్స్ క్లాక్ మాక్స్‌వెల్ ప్రతిపాదించిన ఎలక్ట్రోమాగ్నెటిజం సిద్ధాంతాన్ని విశ్లేషించడంపై దృష్టి కేంద్రీకరించాడు. ఈ క్రమంలోనే రేడియో తరంగాలను సృష్టించి, పరికరాలను తీర్చిదిద్దాడు. ఈ తరంగాలు ప్రతిబింబిస్తాయని, వంపు తిరుగుతాయని, అంతరిక్షంలో ప్రయాణిస్తాయని నిరూపించాడు. అయితే, ఈ ఆవిష్కరణ వల్ల లాభం ఏమిటో హెర్జ్‌కు కూడా తెలియదు. ఇలాంటి తరంగాలను ఎందుకు వినియోగిస్తారో అతను చెప్పలేకపోయాడు. కానీ, ఆ పరిశోధనలు ఒక విప్లవాత్మక మార్పుకు కారణమయ్యాయి. అన్ని రకాల తరంగాలను కొలిచే ప్రమాణాలను మెగా హెర్జ్, గిగా హెర్జ్ వంటి ప్రమాణాల్లో అతని పేరు చేరిపోయింది. అతని ప్రయోగాలు రేడియో, టెలివిజన్, రాడార్, మొబైల్ నెట్‌వర్క్‌లకు పునాది అయ్యాయి. కేవలం 36 ఏళ్ల వయసులో మృతి చెందినా, హెర్జ్ ఆవిష్కరణలు మనం వాడే ప్రతి వైర్‌లెస్ సిగ్నల్‌లలో కొనసాగుతున్నాయి. ఉపయోగం కనిపించదని భావించిన మనిషి, తన అదృశ్య తరంగాలపై నిర్మించిన ప్రపంచంలో నిత్యం జీవిస్తునే ఉంటాడు. హెర్జ్ అనుభవాలు ఆధునిక వైర్‌లెస్ సాంకేతికతకు మార్గదర్శకమయ్యాయి. చేతిలో ఉండే ఫోన్ నుంచి నింగిలోని ఉపగ్రహాల వరకూ అన్నిటా అతను కనుగొన్న ఎలక్ట్రోమాగ్నెటిక్ తరంగాలే ఉపయోగపడుతున్నాయి.





### అదృష్టం అంటే..

అదృష్టం అంటే యాదృచ్ఛికంగా లభించే లాభదాయకమైన సంఘటనగా చాలా మంది అనుకుంటారు. శతాబ్దాలుగా ఉన్న బలమైన నమ్మకం ఇదే. కానీ, క్వాంటం ఫిజిక్స్‌లోని కొత్త సిద్ధాంతాలు ఆ అభిప్రాయాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఆధునిక శాస్త్రవేత్తలు అదృష్టం అనేది యాదృచ్ఛికం కాకుండా, ఉపకణాల కదలిక, వాటి పరస్పర చర్యల ప్రభావమని సూచిస్తున్నారు. క్వాండం స్థాయిలో ఏదీ నిశ్చయం కాదు. ఏదైనా సాధ్యమవుతుంది. ఉపఅణువులు వాటంతట అవే కదలవు. అవి గణితమయమైన తరంగ ఆకారాలను అనుసరిస్తూ, క్వాంటం ఎంటాంగిల్‌మెంట్ ద్వారా పరస్పర చర్యకు లోనవుతాయి. అంటే, చిన్న చిన్న సంఘటనలు, ఒక నాణెం బొమ్మ లేదా బొరుసు పడడం నుంచి సరైన సమయానికి ఎవరో వ్యక్తిని కలవడం వరకూ ఎన్నో ఘటనలు ఈ సూక్ష్మ మైన, కనిపించని తరంగ శక్తుల ద్వారా అనుసంధానమై ఉండవచ్చు. కాబట్టి, క్వాంటం స్థాయిలో అదృష్టాన్ని వ్యక్తిగత అంశాలకు ముడిపెట్టడం సరికాదు. పూర్వజన్మ సుకృతాలు అంతకంటే కాదు. అది భౌతిక వాద పరిణామం. ప్రకృతి నియమంలో ఒక భాగం. మొత్తం మీద అదృష్టానికి కొత్త నిర్వచనాన్ని ఇస్తున్న ప్రతిపాదనను ఒక విప్లవాత్మక ఆలోచనగా పేర్కోవచ్చు. ఈ ప్రతిపాదన శాస్త్రాన్ని, ఊహాధ్యాయాన్ని కలిపే సాధకం.



## కార్మికవర్గానికి దిక్సూచి ఎఐటియుసి : ఓమయ్య




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనలకు కార్మిక వర్గానికి దిక్సూచిగా ఎఐటియుసి నిలుస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. శుక్రవారం ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని ఉపాధ్యక్షులు చక్రపాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ ఈనెల 31న ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని, జెండాలను ఆవిష్కరించి ప్రదర్శనలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి పోరాటాలతోనే కార్మిక చట్టాలను ఈ దేశంలో తీసుకువచ్చిందన్నారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికుల హక్కులను హరించడంతోపాటు 12 గంటల పని విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని, కార్మిక వేతనాలు తగ్గించే కుట్రలు చేస్తున్నారని, మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 31న ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, ఉపాధ్యక్షులు దేవేందర్, భాగ్యలక్ష్మి, కార్యదర్శి హనుమాండ్లు, అనిల్, కవిత, సంపత్, భానుచందర్, రమేష్, వసంత, రాధాకుమార్, అజీజ్, శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎఐఎస్ఎఫ్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ప్రజాప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తామని ఎఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలకపల్లి ఆర్‌జిరెడ్డి జూనియర్ కళాశాల ఎఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు సమావేశం నిర్వహించారు. ఆర్‌జిరెడ్డి కళాశాల నూతన కన్వీనింగ్ కమిటీ కన్వీనర్‌గా పల్లవి, కోకన్వీనర్‌గా శిరీషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభమై 20 నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని, పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు, విద్యార్థి నాయకులు పల్లవి, శిరీష, రవి, సంతోష్, లక్ష్మి, ప్రసన్న, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# యువతతోనే పార్టీకి పూర్వవైభవం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
### సిపిఐలో చేరిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రమేష్
### సిపిఐ(ఎం)కు పలువురు రాజీనామా



**ప్రజాపక్షం/ఖమ్మం :** యువతతోనే కమ్యూనిస్టు పార్టీకి పూర్వవైభవం వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మారిన పరిస్థితుల్లో యువత రాజకీయాల వైపు దృష్టిసారించాలని ఆయన కోరారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు, సిపిఐ(ఎం) నాయకులు చింతల రమేష్ తన పదవికి రాజీనామా చేసి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా సమక్షంలో సిపిఐలో చేరారు. రమేష్‌కు పార్టీ కండువా కప్పి కూనంనేని ఆహ్వానించారు. రమేష్‌తో పాటు రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) శాఖ కార్యదర్శి జైపాల్, సభ్యులు జ్యోతి బాస్, చంద్రమ్మ, మల్లెంపాటి రమేష్‌తో సహా పలువురు సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా పార్టీ విస్తరించాలన్నారు. ఆర్థిక అంతరాలు, పెరుగుతున్న మతోన్మాదం, హక్కుల హననం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు కమ్యూనిస్టులను కోరుకుంటున్నారన్నారు. యువతతోనే సమాజ మార్పు సాధ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, యానాలి సాంబశివ రెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, ఎఐవైఎఫ్ నాయకులు ఎం.శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## 30న హుజూర్‌నగర్‌లో సిపిఐ జిల్లా సమావేశం : గన్నా

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో స్పందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పార్టీ శ్రేణులను కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలపై సిపిఐ నాయకుల పోరాటాలతోనే పార్టీ బతోపేతం అవుతుందన్నారు. ఈనెల 30న హుజూర్‌నగర్‌లో సిపిఐ సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి సిపిఐ జాతీయకార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరవుతారన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జడ వెంకన్న, సోమగాని కృష్ణ, మామిడి వెంకయ్య, ఇందిరాల వెంకటేశ్వర్లు, చెన్నగాని సైదులు, చక్రాల స్టాలిన్, సుందరి పద్మ, మామిడి నర్సయ్య, జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్యం పడకేయడంతో దోపిడీకి తెగబడుతున్న ప్రైవేట్‌వైద్యం



### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మ

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యం పడకేయడంతో ప్రైవేట్ వైద్యం దోపిడీకి తెగబడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మ ఆరోపించారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం రోగాల సీజన్ నడుస్తుందని, టైఫాయిడ్, మలేరియావంటి జ్వరాలతో పాటు ఇతర రోగాలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారన్నారు. జిల్లా ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళితే సరైన వసతులు లేక రోజుల తరబడి వేచి చూసిన వారికి వైద్యం అందని ద్రాక్షగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వైద్యం కుదరట్లేదని ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం నిలువు దోపిడీకి పాల్పడుతుందని ఆయన విమర్శించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దీనిపై స్పందించి జిల్లా ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని బాల్‌నర్సింహ్మ డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో సతమతమవుతున్న సామాన్య ప్రజలు, సీజనల్ వ్యాధులతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది స్పందించి ఆస్పత్రులకు వచ్చే రోగులకు మంచి వైద్యం అందించాలని, అవసరమయిన మందులు అందించాలని ఆయన కోరారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ప్రారంభంకానున్నాయని రాష్ట్రవ్యాప్తంగా ఈకార్యక్రమాలు జరుగుతాయని, అందులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున సెమినార్లు , సదస్సులు, ప్రదర్శనలు, జాతాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులను కోరారు. డిసెంబర్ 26న రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టుయోధులతో వంద సంవత్సరాల సిపిఐ ఉత్సవాలు ఖమ్మంలో లక్షలాదిమందితో నిర్వహిస్తున్నామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అత్యధిక స్థానాల్లో పోటీచేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్, సిపిఐ కంట్రోల్ కమీషన్ సభ్యులు హెచ్.ఆనంద్‌జి, టి.నర్సింహ్మ, యేసయ్య, ఈర్ల చంద్రమౌళి పాల్గొన్నారు.

## గడపగడపకూ సిపిఐ వందేండ్ల చరిత్ర

### సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా

**ప్రజాపక్షం/పాల్వంచ :** సిపిఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణంలోని పార్టీ కార్యాలయం చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో జిల్లా సమితి సబ్యులు ఇట్టి వెంకటరావు అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో సాబీర్‌పాషా మాట్లాడుతూ సిపిఐ వందేండ్ల చరిత్రను, నిర్వహించిన ఉద్యమాలను పట్టణం, గ్రామం తేడాలేకుండా వాడ వాడలా, గడపగడపకు తీసుకెళ్ళాలన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కా ర్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నాయకులు నిమ్మల రాం బాబు, వీసంశెట్టి పద్మజ, మన్నెం వెంకన్న, వైఎస్ గిరి, వేములపల్లి శ్రీనివాసరావు, జర్పుల మోహన్, బదావత్ శ్రీనివాస్, నిట్టా అమృతరావు, వజ్జా వాసు, ఇరుకులపాటి సుధాకర్, జక్కుల రమేష్, జక్కుల లింగేశ్వర్, జక్కుల సురేష్, లింగంపల్లి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, సాయిలి శ్రీను, మాలోత్ హరి, వగ్గెల పద్మ, ఎండూరి ప్రభావతి, బత్తుల గోపాల క్రిష్ణ, బానోత్ రవి, మేకా రాంబాబు, గుర్రం నాగయ్య, కంటె వీరేష్, తాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**చంద్రుగొండ :** ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. మండల పరిధిలోని సీతాగూడెం గ్రామంలో జరిగిన మండల సమితి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సిపిఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గార్లపాటి రామనాథం, జడ శ్రీను, మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, నాయకులు గంగుల లక్ష్మినారాయణ, కురసం రాములు, సొసైటీ డైరెక్టర్ కనకం ఆంజనేయులు, కేసరి రాఘవులు, బొర్రా నారాయణ, బీరకాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం

REGIONAL NEWS

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## పోలియో నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత

ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**ప్రజాపక్షం/భద్రాచలం :** పోలియో నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యతని స్థానిక శాసన సభ్యులు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోటరీక్లబ్ ఆఫ్ రివర్ సైడ్, భద్రాచలం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఆయన మాట్లాడారు. రోటరీ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మూలన కోసం వ్యాక్సిన్ అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వాలు, రోటరీ వంటి స్వచ్ఛంద సంస్థల ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ల ప్రభుత్వ వైద్య ఉద్యోగులు ప్రతి ఇంటికో ఏడాదికి రెండు సార్లు పోలియో చుక్కలు వేసి దేశాన్ని పోలియో రహితంగా మార్చాలని సూచించారు. అనంతరం రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాన్ మిల్టన్ తదితరులు ప్రసంగించారు.



## పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



**ప్రజాపక్షం/ మధిర :** కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్‌రావు తెలిపారు. గురువారం స్థానిక మధిర డిపో నందు అన్నవరం, పంచారామాలు అరుణాచలంకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు మధిర డిపో ఉండి పంచారామాలు రాను పోను కలిపి పెద్దలకు రూ.2000, పిల్లలకు 1020, అన్నవరంకు పెద్దలకు రూ.770, పిల్లలకు రూ.430 ( ఒకవైపు చార్జీ మాత్రమే), అదేవిధంగా అరుణాచలానికి ప్రత్యేక డీలక్స్ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆదివారం రాత్రి 9గంటలకు మధిర నుండి పంచరామాలు అదేవిధంగా అన్నవరానికి డీలక్స్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మధిర, పరిసర ప్రాంతాల ప్రయాణీకులు భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 6301151730, 9063412754 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## ప్రియదర్శినిలో ఐదురోజుల వర్క్‌షాప్ ప్రారంభం



కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండలోని సాయిప్రభాత్ నగర్‌లో గల ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఇంటెలిజెంట్, మెషిన్‌లెర్నింగ్ పై 5రోజుల వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. దీనిని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు జ్యోతి ప్రజ్వాలన చేశారు. ప్రస్తుత యుగం పూర్తిగా సాంకేతిక పరిజ్ఞాన యుగంలో ఇంటెలిజెన్స్,మిషన్‌లెర్నింగ్ విస్తృత ప్రాధాన్యతను కలిగివున్నాయన్నారు. ఇలాంటి శిక్షణాకార్యక్రమాలు ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం కలుగుతుందన్నారు. కావున విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతరం రిసోర్స్ పర్సన్ సయ్యద్ రిజ్వాన్, ఉమాశంకర్, పారెళ్ళ, సయ్యద్‌బాజీ, విద్యార్థినిలకు శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గో పాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కంప్యూటర్ సైన్స విభాగాధిపతి ఇంజన్ నరసింహారావు, సిఎస్ఎంఏడి విభాగాధిపతి మద్దినేని వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి రమేష్, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తివారి, మన్మోహన్ పాల్గొన్నారు.

## మొక్కజొన్న మద్దతు ధరకు విక్రయించాలి

జిల్లాలో ఐదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మొక్కజొన్న పంటకు ప్రభుత్వం ఈ ఏడాది ప్రతి క్వింటాకు రూ. 2,400 కనీస మద్దతు ధర ప్రకటించిందని మద్దతు ధరకు పంట కొనుగోలుకు పక్కా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 1705 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 5,456 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి అంచనాతో రైతుల నుంచి మొక్కజొన్నలను మద్దతు ధరకు కొనుగోలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా ఐదు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటను తేమ శాతం 14 లోపు ఉండేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని సూచించారు. మధిర, ఎర్రుపాలెం వ్యవసాయ మార్కెట్ యార్డులో, ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో, సింగరేణి మండలం మాధారంలో కారేపల్లి సహకార సొసైటీలో, ముదిగొండలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 14 శాతం లోపు ఉన్న పంటలను మాత్రమే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కలెక్టర్ తెలిపారు.


## జిల్లా జెడ్‌పి పాఠశాలకు రూ.లక్ష విరాళం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని ఏదులాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు శేషాద్రి పెట్రోల్‌బంక్ యజమాని డాక్టర్ నాగబత్తిని రవి రూ.లక్ష విరాళం శుక్రవారం అందజేశాడు. ఈ నగదును తన సతీమణీ మాలతి జ్ఞాపకార్థంగా అభివృద్ధి కోసం ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. శివకుమారి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్



**ప్రజాపక్షం/ ఖమ్మం క్రైం :** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్‌డే)ను పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ రామానుజం, అడిషనల్ డిసిపి (ఏఆర్) కుమారస్వామి లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రాణాలిచ్చి విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా అన్నిటి కంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో తలసేమియా చిన్నారి బాధితులకు సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తాన్ని అందించాలని శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. భారీ ఎత్తున యువత, పోలీస్ బలగాలు, ఆటో డ్రైవర్లు, సామాన్య ప్రజలు తరలివచ్చి 150 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన యువతకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. 32 సార్లు రక్తదానం చేసిన ఎస్ఐ వేముల సుధాకర్‌రెడ్డిని అధికారులు అభినందించారు.ఏ సిపిలు రమణమూర్తి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, సిఐలు బాలకృష్ణ, భానుప్రకాష్, మోహన్ బాబు, సత్యనారాయణ, ఉస్మాన్ షరీఫ్, రాజిరెడ్డి, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, వేణుమాధవ్, సంకల్ప తలసేమియా స్వచ్ఛంద సంస్థ, ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధే లక్ష్యం

ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఉపాధి కేవలం బ్రతకడానికే కాకుండా బ్రతుకునే మర్చుతుందని, మనల్ని, మన కుటుంబాన్ని మార్చే శక్తి ఉపాదికే ఉందని, సరైన ఉపాధి ఒక కుటుంబంతో పాటు తరాన్నే మార్చగలదని సత్తుపల్లి శాసనసభ్యులు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ దంపతులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ లో ఈనెల 26న జరగనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే దంపతులు రివ్యూ సమావేశం నిర్వహించారు.అందరి భాగస్వామ్యంతో చదువుకున్న వారితో పాటు చదువు పూర్తిచేయని వారు, దివ్యాంగులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యోగులుగా తిరిగి వెళ్లాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి, వారికి తోడుగా వచ్చే తల్లిదండ్రుల కోసం కూడా ప్రత్యేక వసతి, భోజన ఏర్పా ట్లు చేసినట్లు ఎమ్మెల్యే రాగమయి దయనంద్ తెలిపారు.గతంలో కార్పొరేట్ కంపెనీల వద్దకు మనం వెళ్లి ఉద్యోగ అవకాశాలు వెతుక్కునే వారమని, నేడు కార్పొరేట్ కంపెనీలను మీ వద్దకే తీసుకొస్తున్నామని ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా శాశ్వత ఉపాధి లభించడంతోపాటు సమాజంలో గౌరవం గుర్తింపు దక్కుతాయన్నారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందన్నారు. అక్టోబర్ 26 ఆదివారం సత్తుపల్లి పట్టణం, రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 09:00 గంటలకు సుమారు 80 కంపెనీలతో ప్రారంభం కానున్న ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరూ వారి సహాయ, సహకారాలు అందించాలని ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, దయానంద్ దంపతులు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో, పట్టణం లో నిరుద్యోగ యువత కు ఈ జాబ్ మేళా గురించి తెలియజేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిద్దామని తెలియజేశారు. అందరు ప్రభుత్వ ఉద్యోగం కోసం మాత్రమే ఎదురు చూడకుండా ప్రైవేట్ సంస్థల ద్వారా మంచి ఉద్యోగం సాధించుకోవాలి అని యువత కు సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ఎంతో మంది యువత ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారని అందుకోసమే మేము సింగరేణి వారి తో చర్చించి చెప్పటటం జరిగిందన్నారు. ఒక్క నిరుద్యోగికి ఐనా ఉద్యోగం వస్తే మేము ఎంతో సంతోషిస్తామని, వారి కుటుంబం ఎంతో సంతోషపడుతుందన్నారు. యువత బంగారు భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న జాబ్ మేళా కోసం అన్ని ఏర్పాట్లు చెయ్యటం జరుగుతుందని, నిరుద్యోగ యువత కు సమాచారం కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చెయ్యటం జరుగుతుందన్నారు. ఈ నెల 26వ తేదీన జరగనున్న మెగా జాబ్ మేళా సింగరేణి కంపెనీ వారి సౌజన్యంతో, ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక కృషితో నిర్వహణ జరగనుండటం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. కల్లూరు ఏసిపి ఎన్ రఘు, వైరా సీఐ సాగర్, సత్తుపల్లి తహశీల్దార్ పున్నం సత్యనారాయణ, మండల పరిషత్ అధికారి నాగేశ్వరరావు, కిష్టారం ఓసి పీవో నరసింహారావు, జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ పిఓ ప్రహ్లాద్, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, వేంసూరు తహశీల్దార్లు, మండల పరిషత్ అధికార్లు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బెటాలియన్ కమాండెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, కమల్ పాషా, వందనపు సత్యనారాయణ, ఏఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పట్టు తప్పిన పాలనతో ఇబ్బందులు ప్రజలు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పాలన పట్టుతప్పి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం ఆరోపించారు. శుక్రవారం సిపిఐ ఖమ్మం టూటౌన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహ్మద్ సలాం మాట్లాడుతూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ పనుల కోసం తిరుగుతున్న పట్టించుకునే నాధుడే లేడన్నారు. పైస లేనిదే పనులు కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి కార్యాలయంలోనూ ఇదే తంతు నడుస్తుందన్నారు. పిఏలు పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపించారు.

## 'వైరా' అభివృద్ధి కోసం రూ.13కోట్ల నిధులు

ఎమ్మెల్యే సిఫార్సుతో నిధులు మంజూరి






**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.13కోట్ల రూపాయలను నిధులు విడుదల చేశారు. ఈ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పంపిన సిఫార్సును ఆమోదిస్తూ నిధులు మంజూరు చేయడం జరిగింది. వైరా లోని కమ్మవారి కళ్యాణ మండపం నుండి వయా కెవిసిఎం వరకు సైడ్‌డ్రైన్ రోడ్ల నిర్మాణం కోసం రూ.6కోట్లు, డంపింగ్‌యార్డ్ కోసం , సిసి రోడ్డు, కల్వర్టు కోసం రూ.4.75కోట్లు, పాత కూరగాయల మార్కెట్ డవలప్ కోసం రూ.45లక్షలు, స్వచ్ఛ ఆటోలు వాటర్ ట్యాంకుల కోసం రూ.50లక్ష లు, విద్యుత్ స్థంభాలు, ఎల్ఈడి బల్బులు ని ర్మాణం కోసం రూ.50లక్షలు, వైరా రింగు రోడ్డు అభివృద్ధి కోసం రూ. 50లక్షలు, వాటర్ ట్యాంకుల మెట్లు నిర్మాణం కోసం రూ.50లక్షలు, ము న్సిపాల్ కార్యాలయం చుంటూ ప్ర హరీ, బాత్‌రూమ్, మున్సిపాలిటీ రంగుల కోసం రూ.30లక్షలు, మున్సిపాలిటీలో స్టాక్ ఇవ్వడం కోసం రూ.40లక్షలు, వైరా మున్సిపాలిటీలో బస్టాండ్ నిర్మాణం కోసం రూ.25లక్షలు, పాత కూరగాయల మార్కెట్ రోడ్డు డవలప్‌మెంట్ సిసి రోడ్డు నిర్మాణం కోసంరూ.85లక్షలు, త్వరలోనే ఈ పనులను చేపట్టనున్నారు.

## తీగల వంతెన పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు,మున్నేరు భూ నిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఅవుట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు ఇచ్చే ప్ర త్యామ్నాయ భూమి లేఅవుట్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ల ప్రకారం రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. నాగార్జున సాగర్ ప్రా జెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలన్నారు.రిటైనింగ్ వాల్‌కు అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్నారు. ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఅవుట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వెంచర్‌కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి నగరంకు సులభతరం చేసేవిధంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రత్యేకంగా కల్పించిన వసతులతో భూమి విలువ పెరిగి విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరుపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఆర్అండ్‌బి ఎస్ఈ యాకూబ్, ఆర్డివో నర్సింహారావు, ఇరిగేషన్ డిఈ రమేష్‌రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## ఎక్స్‌లెంట్‌కు ఎడ్యుకేషన్ అవార్డు



**ప్రజాపక్షం/మణుగూరు:** ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మరో అవార్డు దక్కించుకుంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ అవార్డు2025 జాతీయ అవార్డును విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్ చేతుల మీదుగా విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ అందుకున్నారు.మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నేషనల్ ఇండిపెండెట్స్ స్కూల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మరియు తెలంగాణ గుర్తింపు స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సంయుక్తంగా విశాఖపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో అవార్డు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు.మణుగూరు ఏజెన్సీ ప్రాంతంలో విద్యాసంస్థలను స్థాపించి విద్యను అందిస్తున్న వారిని గుర్తించడం అభినందనీయమని, అవార్డు సాధించడానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్కూల్స్ సిబ్బందికి యూసఫ్ కృతజ్ఞతలు తెలిపారు.ముున్ముందు ఇంకా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్ లు అవార్డులు అందుకోవాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## ఘనంగా ధ్వజస్తంభ విగ్రహాలు ప్రతిష్ఠ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** శ్రీ కార్య విజయ అభయ ఆంజనేయ స్వామి ఆలయ, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని మూడవ డివిజన్ బాలపేటలో శుక్రవారం నూతనంగా నిర్మించిన శ్రీకార్య విజయ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ భక్తజన సందోహం మధ్య వైభవంగా జరిగింది. ప్రతిష్టా మహోత్సవ సందర్భంగా మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ధ్వజస్తంభం, విగ్రహాలను బాలపేట ప్రాంతంలో ఊరేగింపు నిర్వహించారు.

## ఆటో కార్మికులకు రూ.12 వేల హామీని అమలు చేయాలి

ఏఐటియూసి నాయకుల డిమాండ్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12000 ఇస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పాత సెంటర్ సిద్దారం రోడ్డు ఆటో ఓనర్ కమ్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు చిల్లగుండ్ల కాశిరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ సమావేశంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రకటించడంతో ఆటో కార్మికులకు జీవనోపాధి లేకుండా పోయిందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న మాట నిలబెట్టుకుని సంవత్సరానికి రూ. 12 వేలను తక్షణమే నిధులు విడుదల చేసి ఆటో కార్మికుల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికులు ఫైనాన్స్ కంపెనీల వద్ద అప్పులు తీసుకొని నెలవారీ కిస్తీలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టణాలలో ఆటోల అడ్డాలకి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు భయ్యా కోటేశ్వరరావు, జక్కం పూడి పుల్లయ్య, క్షత్రియ ప్రసాద్ సింగ్, పరస వెంకన్న, సక్కుర్తి వెంకటేశ్వర్లు, అన్నమయ్య, వెంకటేశ్వరరావు, తడికమల్ల హరిబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## భార్యను గొడ్డలితో నరికి హత్య చేసిన భర్త

వివాహేతర సంబంధమే కారణం



**ప్రజాపక్షం/ఏన్కూరు:** భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందని కళ్ళతో చూసిన భర్త తట్టుకోలేక ఆగ్రహించి భార్యను గొడ్డలితో నరికి హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని కా లనీ నాచారం గ్రామంలో శుక్రవారం ఉద యం జరిగింది. కల్లూరు రూరల్ సీఐ ముత్తిలింగం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కాలనీ నాచారం గ్రామానికి చెందిన తాటి రామారావు, గోవర్ధినికి గత కొన్ని సంవత్సరాలు క్రితం పెళ్లయింది. ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత సంవత్సర కాలంగా గోవర్ధిని అదే గ్రామానికి చెందిన అఖిల్ అనే యువకునితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. వీరిద్దరూ కలిసి గత ఆరు నెలల క్రితం విజయవాడ వెళ్లి సహజీవనం సాగించారు. తెలవడంతో భర్త రామారావు బంధువులు గోవర్ధిని పిలిపించి పంచాయతీ చేశారు. అయినప్పటికీ వినకుండా ఆమె మరలా అఖిల్‌ని తీసుకొని వెళ్ళిపోయింది. కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న తన కూతుర్ని చూసేందుకు వెళ్ళింది. విషయం తెలుసుకున్న భర్త రామారావు హాస్టల్ వద్దకు వెళ్లి భార్య గోవర్ధిని తీసుకొని తన ఇంటికి కాలనీ నాచారం వచ్చాడు. భార్యతో మనిద్దరం మంచిగా ఉందామని అతను చెప్పడంతో గోవర్ధిని నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన భర్త రామారావు నిద్రిస్తున్న సమయంలో గోవర్ధిని గొడ్డలితో నరికి చంపాడు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విషయం తెలుసుకున్న ఏంకూరి ఎస్సై సంధ్య తమ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

## వరిగింది.. గింజ రాలింది

మిర్చి, వరి పంటలకు భారీ నష్టం

ఆందోళనలో అన్నదాతలు



**ప్రజాపక్షం/పినపాక:** మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో రైతన్నలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. వర్షాలతో ఈదురు గాలులు వచ్చి వరి పంటలను నేలమట్టం చేస్తున్నాయి. వర్షాలు కురవడంతో రైతులు నష్టపోతున్నారు. ఈ వానాకాలంలో సాగు చేసిన వరి పంటలు కాపు నపడ్డాయి. మరి కొన్ని చోట్ల వరి కోతలు షూరు అయ్యాయి. రోహిణి కార్తెల్లో నాటు వేసిన పొలాలు, ఇప్పటికే కోతకు వచ్చాయి. బావులు, బోర్ల కింద ముందస్తుగా సాగు చేసిన వరి పంటలు కల్లాలు అవుతున్నాయి. అయితే బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. భారీ వర్షాలు కురిస్తే పొలాలు నేల వాలిపోతాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల బాగా ఎత్తుగా పెరిగి పొలాలు పడిపోయి వర్షపు నీటిలో మగ్గుతున్నాయని రైతన్నలు తెలుపుతున్నారు. ప్రతి ఏటా గాలి, వానలు రైతాంగానికి శాపంగా మారుతున్నాయి. గాలి, వానలకు పడిపోయిన వరి పంటలు నూర్పిడి కష్టంగా మారుతుంది. నూర్పిడి యంత్రాలు వరి పంటను కోయలేని పరిస్థితి ఎదురౌతుంది. నేల వాలిన పొలాలు పాచిపోయో అవకాశం ఉంది. ధాన్యం మొలకలు వస్తాయి, గింజ మట్టి పట్టి నల్లగామారి నాణ్యత కోల్పోతుంది. పడిపోయిన వరి పంటలను కోతలు కోయటం రైతులకు శక్తికి మించిన భారం అవుతుంది. తడిసిన ధాన్యానికి ధరలు ఉండవు, పండిన పంటలు అమ్ముకునేందుకు అనేక తంటాలు పడక తప్పదు. ఇప్పటికే రైతులు అన్ని రకాల పెట్టుబడుతు పెట్టి ఉన్నారు. ఇక నూర్పిడి పనులే మిగిలి ఉన్నాయి. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండాయి, భూగర్భ జలాలు పెరగడంతో బోరు, బావులు కింద మాగాణి పంటలు వేశారు. మరో పది రోజుల్లో వరి కోతలు మరింత ముమ్మరంగా కా నున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తేనే పండిన పంటలు చేతికొచ్చే అవకాశం వుందని రైతులు ఆశపడుతున్నారు. మరో నెల రోజుల పాటైనా వర్షాలు కురవకుండా వుండాలని రైతులు కోరకుంటున్నారు. అత్యధికంగా సాగు చేసిన మరో పంట మిర్చి కాగ అధిక వర్షాలతో ఈ ఏడాది మిర్చి పంటలో పూర్తిగా ఆకురాలడం, వేరుకుళ్ళు వంటి తెగుళ్ళు ఆశించాయి. ఈ సంవత్సరమైనా మంచి దిగుబడి వస్తే అప్పులు తీరతాయని, ఆశించిన రైతులకు అధిక వర్షాలు నిరాశ మిగిల్చాయి. పంటలపై ప్రకృతి ప్రభావంతో నష్టాలపాలైన అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

### ప్రభుత్వమే ఆదుకోవాలి గుండ

దామోదర్ రైతు, జానంపేట గ్రామం

రెండు ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశాను. మొదట్లో బాగనే ఏపుగా పెరిగింది. వర్షాలకు గూడ, పిందె పూర్తిగా రాలిపోయింది. మొక్కలు ఎర్రబారి ఆకులు రాలుతున్నాయి. పూర్తిగా నష్టపోయాను. ప్రభుత్వమే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని కోరుకుంటున్నాను.





# స్థానికం
REGIONAL NEWS
వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణపై కలెక్టరేట్‌లో ఆర్బిట్రేషన్



**ప్రజాపక్షం/నెక్కొండ:** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ సత్యశారద శారత అధ్యక్షతన జరిగిన సమావేశంలో పత్తిపాక, వెంకటాపూర్, నెక్కొండ గ్రామాల రైతులకు అవార్డు పాస్ చేసేందుకు సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దారు వేముల రాజ్‌కుమార్, నేషనల్ హైవే ఇంజినీర్ భూక్య ఈశ్వర్, కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంటు సుజాత, రైతుల పాల్గొన్నారు. కలెక్టర్ అధికారులతో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కేసముద్రం కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన హుస్సేన్ నాయక్



**కేసముద్రం/ ప్రజాపక్షం:**కేసముద్రం మండలం మహమూద్‌పట్నం శివారులోని కస్తూర్బా బాలికల పాఠశాలను జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను ఎస్ఓ సోమలక్ష్మిని అడిగి తెలుసుకుని, పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థుల హాస్టల్ గదులు, తరగతి గదులు, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందజేయాలని ఎస్ఓకు సూచించారు. అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్‌తో ఫోన్ ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వివేక్, ఎంపిడిఒ క్రాంతి, బిజెపి నాయకులు ఉప్పునూతుల రమేష్, పొదిల నర్సింహారెడ్డి, సింగంశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు వృథా కావు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/హనుమకొండ :** పోలీస్ అమర వీరుల త్యాగాలు వృథా కావని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్, ట్రాఫిక్,స్థానిక పోలీస్ స్టేషన్ల అధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని రాణి రుద్రమదేవి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది యువతకు స్ఫూర్తి కలిగించే రీతిలో ఈ రక్తదాన శిబిరంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్వచ్ఛందంగా రక్తందానం చేశారు. అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వ్,లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఎసిపిలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ,నాగయ్య, జాన్ నర్సింహులు, జితేందర్ రెడ్డి,ఆర్.ఐలు సతీష్, శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్, స్పర్జన్, రాజ్, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డా. విజయ్ చందర్ రెడ్డి, ఇవి శ్రీనివాస్‌రావు, రమణ రెడ్డి, పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్ అధికారులు, పరిపాలన,రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కెజిబివిలలో ఎఎన్ఎం పోస్టులకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/జనగామ:**జనగామ జిల్లాలోని బచ్చన్నపేట, రఘునాథపల్లి, జనగామ, జఫర్‌గడ్, కొడకండ్ల, స్టేషన్‌ఘనపూర్, గల కస్తూరిభా గాంధీ విద్యాలయాల్లో అవుట్ సోర్సింగ్ పద్దతిలో పనిచేసేందుకు ఎఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నందున ధరఖాస్తు చేసుకోవాలని, జిల్లా విద్యాశాఖ అధికారి అదనపు కలెక్టర్ పింకేషన్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయనొక ప్రటకన చేస్తూ ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎఎన్ఎం శిక్షణా సర్టిఫికేట్స్ గల వారు ఈ నెల 26వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా దేవరుప్పుల, తరిగొప్పుల, నర్మెటలో ఖాళీగా ఉన్న అకౌంటెట్ పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి రాములు అన్నారు. అదేవిధంగాధాన్యాన్ని కల్లాల వద్దనే నేలపై కుప్పలు పోసి నిలువ చేశారని అన్నారు. వరి కోతలు మొదలై దాదాపు 20 రోజులు కావస్తున్న, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. పభుత్వ సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, అలాగే బోనస్పై స్పష్టమైన ప్రకటన విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

## ఆస్తి తగాదాలో ఒకరిపై దాడి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆస్తితగాదా విషయంలో ఒకరిపై దాడి చేయడం తీవ్రగాయాలైన సంఘటన నర్సంపేట మండలంలోని రాములునాయక్ తండాలో శుక్రవారం చోటుచేసుకున్నట్లు నర్సంపేట ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట మండలంలోని రాములునాయక్ తండా చెందిన భూక్య ప్రసాద్ చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు. దీంతో భూక్య వీరన్న బాబాయి చూసుకుంటున్నాడు. అయితే ప్రసాద్‌కు వివాహం జరుగగా 20గుంటల భూమిని అత్తగారు కొనుగోలుచేసి అప్పగించారు. ఈ 20గుంటల భూమి, ప్రసాద్‌కు రావాల్సిన వాటాను ఇవ్వకుండా బాబాయి వీరన్న తాత్సారం చేస్తుండడంతో తరుచూ గొడవలు జరుగుతున్నాయి. అయితే ప్రసాద్ మద్యానికి బానిస కావడంతో గొడవలు మరింత పెరుగుతూ వచ్చాయి. ఈక్రమంలో శుక్రవారం మళ్లీ గొడవ జరగడంతో క్షణికావేశంలో ప్రసాద్‌ను బాబాయి వీరన్న కత్తితో దాడి చేశారు. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరిలించి ప్రాథమిక చికిత్స అందించి వరంగల్ ఎంజిఎం రెఫర్ చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ అరుణ్ తెలిపారు.

# బిఆర్ఎస్‌వి చౌకబారు విమర్శలు

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**ప్రజాపక్షం / జనగామ :** గత 15 ఏళ్ల చేతగాని దద్దమ్మల చేతిలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం నష్టపోయిందని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తనకున్న ఏకైన లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధియే, రౌడియిజం, భూ కబ్జాలు, సెటిల్‌మెంట్ తన పని కాదన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘనపూర్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణకు తీరని నష్టం చేసిందని, బిఆర్ఎస్ చౌకబారు విమర్శలకు తాను స్పందించాల్సిన అవసరం లేదనానరు. కొండా సురేఖ సమస్య సమసిపోయిందని, తాను రౌడియిజం, సెటిల్‌మెంట్లు, భూ దందాలు చేయలేదన్నారు. అభివృద్ధిలో తనతో పోటి పడేవారే తనపై విమర్శలు చేస్తారని, అభివృద్ధి చేతగాని వారు చే సే విమర్శలు పట్టించుకోనన్నారు. తన పనితీరు నియోజకవర్గ ప్రజలకు తెలుసునని, ప్రజలే తనకు దేవుళ్ల అన్నారు. రాష్ట్రంలోనే స్టేషన్‌ఘనపూ ర్ నియోజకవర్గాన్ని అభివృద్దిలో అగ్రబాగాన నిలపడమే లక్ష్యంగా పనిచేస్తానని 5566.15 కిలో మీటర్ల ఆర్అండ్‌బి రోడ్ల అభివృద్ధికి 10వేల 547.38 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అందులో మొదటి విడలతో నియోజకవర్గంలోని 8 రోడ్లు 91.55 కిలోమీటర్లకు 171.82 కోటుల మంజూరు చేసిందన్నారు. నమిలిగొండలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నామని, 23 పంచాయతీ రాజ్ రోడ్లకు 140 కోట్లు మంజూరు అయ్యాయని, గిరిజన శాఖ నుండి 13 రోడ్లకు 20 కోట్లు మంజూరు చేసిందన్నారు. 15 ఏళ్ల చేతగాని దద్దమ్మలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా పసలేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పసలేని, పనికిరాని విమర్శలను పట్టించుకునేది లేదన్నారు. కల్వకుంట కుటుంబం రాష్ట్రాన్ని నాషనం చేసిందని, వాళ్ల విమర్శలకు సమాదానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కొండా సురేఖ సమస్య సమసిపోయిందని దానిపై మాట్లాడడానికి ఏమీ లేదన్నారు. వచ్చే రెండు ఏళ్లలో మంజూరు అయిన అభివృద్ధి పనులు అన్నింటిని పూర్తి చేసి ప్రజల ముందుకు వస్తానని ఇందులో నియోజకవర్గ ప్రజల సహకా రం, భాగస్వామ్యం ఉండాలన్నారు. స్థానిక సం స్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. తన తపన, తాపత్రయం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షే మం మాత్రమే అన్నారు. నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాజీ, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధి దిశగా కృషి

జిల్లా కలెక్టర్‌తో భేటీ

వరంగల్ ఎంపి కడియం కావ్య



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టల పురోగతిపై కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారదతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి మంజూరైన పలు స్కీములు, ప్రజాప్రయోజన పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అభివృద్ధి వేగం మరింత పెంచడానికి కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళను వెంటనే క్లియర్ చేసి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. జిల్లాలో రహదారులు, నీటి పారుదల, విద్య, ఆరోగ్య విభాగాల్లో ప్రాధాన్యత ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. వరంగల్ అభివృద్ధి విషయంలో వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తన గళాన్ని వినిపిస్తానని ఎంపి స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి దిశగా కృషి చేస్తానని ఎంపీ పేర్కొంటూ, వరంగల్‌ను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యం అని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత హర్షణీయం

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి ఇద్దరి పిల్లల నిబంధనను తొలగిస్తూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదించడం పట్ల బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21 (3)ను రాష్ట్ర క్యాబినెట్ తొలగించడాన్ని అభినందిస్తున్నామన్నారు. పిల్లలు అధికంగా ఉండే బిసి, ఎస్‌సి, ఎస్‌టి, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు గతంలో స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అవకాశం లేకపోవడం వల్ల రాజకీయంగా వారు ఎదుగలేకపోయారన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుగురించి ఎలాంటి చర్చ జరపకుండా కోర్టు తీర్పు తర్వాతనే నవంబర్ 7న మళ్లి సమావేశం కావాలని నిర్ణయించడం కాలయాపన చేయడమేనన్నారు. హైకోర్టు తీర్పు ఏ విధంగా ఉంటుందో న్యాయ కోవిదులు చాలా స్పష్టంగా చె ప్పారని, అది అందరికీ తెలిసిందేనన్నారు. లేనిచో బిసిల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు. బిసిలంతా ఐక్యమై కేంద్ర ప్రభుత్వంపై అలుపెరుగని పోరుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## త్రివర్ణ పార్క్ అభివృద్ధికి కృషి : అజయ్ సారథి రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ఇందిరా గ్రౌండ్ దగ్గర త్రివర్ణ పార్క్ నేమ్ బోర్డు ఏర్పాటు కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నేమ్ బోర్డును ఆవిష్కరించి అనంతరం త్రివర్ణ పార్కు అభివృద్ధి కమిటీ చైర్మన్ సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ నాడు ఈ ప్రాంతంలో గ్రీన్ ల్యాండ్ ను అన్యాక్రాంతం కాకుండా సిపిఐ ఆధ్వర్యంలో అటు మున్సిపాలిటీలో ఇటు ప్రజాక్షేత్రంలో అనేక ఆందోళనను నిర్వహించి అన్యాక్రాంతం కాకుండా కాపాడి సుమారు కోటి రూపాయల వెచ్చించి అభివృద్ధి చేశామని అన్నారు. అనునిత్యం పార్కు అభివృద్ధికీ పాటుపడుతున్నామని, పార్కు లో ఎటువంటి సమస్యలు వచ్చిన ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్నామని, మున్సిపాలిటీ మరియు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా ఇంకా అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని పార్కు ముందు సిసి రోడ్డు, జిమ్ మ్యాట్ కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని అజయ్ సారథి రెడ్డి తెలిపారు. 22వ వార్డులోపార్కుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు, భవిష్యత్తులో ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ పసునూరు విజయ్ కుమార్, బూదియా నాయక్, లింగారెడ్డి శ్రీనాథ్, శ్రీనివాసరెడ్డి, కొండ్ల రమేష్, జంగ నారాయణ, కృష్ణ ప్రసాద్, సాదిక్, నరసయ్య, రాములు, గాష్కంటి వెంకన్న, వెంపటి జగదీష్, గంజి అజయ్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ, పెరుగు కుమార్, వీరవెల్లి రవి, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, గార రవిచంద్రబోస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## యువకులు ఎంచుకున్న రంగాల్లో రాణించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**యువకులు ప్రభుత్వ ఉద్యోగమే కాకుండా వారు ఎంచుకున్న రంగాల్లో రాణించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆకాంక్షించారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని పాత జంగేడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ టు జెడ్ మెడికల్ షాపును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు షాపు నిర్వాహకులు పూల బొకే అందించి స్వాగతం పలికారు. షాపును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఔషధాలు, వైద్య అవసరాలన్నీ ఒకేచోట లభించే విధంగా ఏటు జెడ్ మెడికల్ షాపు ను ప్రారంభించడం ఆనందకరమని ఎమ్మెల్యే అన్నారు. దుకాణ యజమానులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే మెడికల్ సేవలను అందిస్తామన్నారు. అనంతరం నిర్వాహకులకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పట్టణ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా నాయకులు బుర్ర అంబాల శ్రీనివాస్, రంజిత్, రజినీకాంత్, మెడికల్ షాపు నిర్వాహకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 57 వ డివిజన్, 59 డివిజన్ లలో సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ నిర్మాణం, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనులను చేస్తున్నామని ప్రతి డివిజన్ లో అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వర్షాకాలంలో నీరు నిల్వకుండా చాలా ప్రాంతాలు మెరుగు అయ్యాయని అన్నారు. రానున్న రోజుల్లో డివిజన్ ల పర్యటన చేయనున్న తరుణంలో ప్రతి కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

## వంగర గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని సిపిఐ డిమాండ్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని బాలికల గురుకులంలో చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గురుకులంలో చదువుతున్న శ్రీవర్ష శుక్రవారం ఉదయం డార్మింటరీ గదిలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి మమత దంపతులు కూతురు శ్రీవర్ష పదో తరగతి చదువుతుంది. ఇటీవల అనారోగ్యంతో ఇంటికి వెళ్లి వచ్చిన పాఠశాలలో ఆమె భయం వేస్తుందని ఉదయం తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పింది. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ధైర్యం చెప్పారు. విద్యార్థులందరూ పరీక్షలు ఉండడంతో తరగది గదులకు వెళ్లగా శ్రీవర్ష డార్మింటరీకి వెళ్లి ఉరివేసుకుని మృతిచెందింది. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని గురుకులం ఎదుట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్, నాయకులు నిరసన తెలిపారు. చర్యలు చేపడుతామని జిల్లా విద్యాధికారి హామీ ఇచ్చారు.

## అత్యంత ప్రాధాన్యత గల ప్రాజెక్టు 'చిన్న కాళేశ్వరం'

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో అత్యంత ప్రాధాన్యత గలిగిన ప్రాజెక్టు చిన్న కాళేశ్వరం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ మొదటి, రెండు దశలకుభూ సేకరణ ప్రక్రియపై, ఎస్‌డీసీ, ఎల్ఏ, ఆర్ఆర్, ఇరిగేషన్, మెగా కంపెనీ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న కాళేశ్వరం చాలా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ అని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి చేయడంలో భూ సేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులు, మ్యుటేషన్ ప్రక్రియలు, పరిహారం చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎస్‌డిసి, భూ సేకరణ, ఆర్ ఆర్, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనుల్లో ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రె వెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్‌డిసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/నెక్కొండ:** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహ స్వప్న నెరవేరనున్న లబ్ధిదారుల ఆనందం వెల్లివిరిసింది. నెక్కొండకు చెందిన ముద్రబోయిన శ్రీకాంత్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజీత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు పాలిశెట్టి భాను, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేశ్, మహిళా బ్లాక్ కాంగ్రెస అధ్యక్షురాలు రామారపు శిరీష రాము, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ కేంద్రాల్లోనే పత్తి విక్రయం

రైతులకు కలెక్టర్ సూచన..
ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం



**ప్రజాపక్షం/ జనగామ :**సిసిఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ మండలంలోని ఓబుల్‌కేశవాపూర్ గ్రామంలో గల శీ వెంకటేశ్వర కాటన్ మిల్లులో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ 202526 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు కనీస మద్దతు ధర 8వేల 110 రూపాయలుగా నిర్ణయించిందన్నారు. 8 నుండి 12 శాతం తేమ ఉండాలని, ఒక్క శాతం పెరిగినా ధర కూడా ఒక శాతం పెరుగుతుందనానరు. 12 శాతం కంటే తేమ ఎక్కువ ఉన్న పత్తిని అధికారులు కొనుగోలు చేసే అవకాశం ఉ ఒడదన్నారు. ఈ విషయాన్ని రైతులు దృష్టిలో పెట్టుకొని తేమ లేకుండా చూడడంతోపా టు ఇంటి దగ్గరే పత్తిని ఆరబెట్టి సరియైన ధర పొందాలన్నారు. ఈ ఏడాది పత్తి రైతుల సౌకర్యార్థం స్లాట్ బుకింగ్ విధానాన్ని అమల్లోకి తేవడం జరిగిందని, రైతులందరు తప్పకుండా ముందస్తుగా కపాస్ కిసాన్ ఆప్ ద్వారేఆ జిన్నింగ్ మిల్లు ఎంపిక చేసుకొని స్లాట్ బుకింగ్ చేసుకొని ఆ బుకింగ్ చేసుకున్న తేదీన సరియైన తేమతో పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. స్లాట్ బుక్ చేసుకునే విధానం వల్ల రైతులు జిన్నింగ్ మిల్లుల వద్ద రోజుల తరబడి ఉండే అవకాశం లేకుండా పోతుందన్నారు. కిపాస్ కిసాన్ ఆఫ్‌లో స్లాట్ బుకింగ్ నందు ఏమైన సందేహాలు ఉంటే మీ సమీపంలోని వ్యవసాయ, మార్కెట్ కమిటీలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు చర్యలు తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి నరేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మార్కెట్ కమిటి సభ్యులు సిసిఐ అధికారులు నర్సిరెడ్డి, జిన్నింగ్ మిల్ యాజమాన్యం పాల్గొన్నారు.




## అత్యంత చేరువలో... (మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించుకోవడానికి పెద్దగా తేడాలు ఇప్పుడు లేవని ఒక అధికారి తెలిపారు. ఒప్పందానికి సంబంధించి చర్చలు పురోగతిలో ఉన్నాయని, కొత్త అంశాలేవి ఆటంకాలుగా లేవని చెప్పారు. చాలా అంశాలు కొలిక్కి వచ్చాయన్నారు. అమెరికా, భారత్ మధ్య మొదటి దశ ఒప్పందం దిశగా ఇప్పటి వరకు భారత్,అమెరికాల మధ్య ఐదు సార్లు చర్చలు పూర్తయ్యాయి. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు పురోగతిలో ఉన్నట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ గురువారం వెల్లడించారు. ఇరు పక్షాలు న్యాయమైన, సమానమైన ఒప్పందానికి త్వరలోనే పూర్తి అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## తమిళనాడులో ఎస్ఐఆర్

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేసిన సత్యనారాయణన్, ఓటర్ల జాబితాను నిర్వహించడంలో క్రమబద్ధమైన వైఫల్యాలు ఉన్నట్లు ఆరోపించారు. నిజమైన ఓటర్లను పెద్దఎత్తున తొలగించడం వల్ల తాను 2021 ఎన్నికల్లో 137ఓట్ల తేడాతో ఓడిపోయానని ఆయన పేర్కొన్నారు. 100 బూత్‌లలో ఇంటింటికి జరిపిన తనిఖీలో నకిలీ ఎంట్రీలు, ప్రవాస ఓటర్లను చేర్చడం, మరణించిన ఓటర్లు ఉన్నట్లు బయటపడిందని ఆయన పేర్కొన్నారు. ఈ నివేదికలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించినప్పటికీ, ఎటువంటి దిద్దుబాటు చర్యలు తీసుకోలేదు. బిఎల్‌ఓలు వాస్తవ క్షేత్ర సందర్శనలు లేకుండానే నివేదికలను తయారు చేశారని, ధృవీకరణ ప్రక్రియను దెబ్బతీశారని కూడా ఆయన ఆరోపించారు. ఎన్నికల కమిషన్ నిష్క్రియాత్మకత 1950 ప్రజాప్రాతినిధ్య చట్టం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కును ఉల్లంఘించిందని పిటిషనర్ వాదించారు. తప్పుడు చేరికలు, తొలగింపులను సరిచేయడానికి ఇసిఐని పూర్తిగా పునఃధృవీకరణ నిర్వహించాలని ఆయన కోర్టును కోరారు. నిర్లక్ష్యం ఎన్నికల సమగ్రత, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. అయితే, అధికార డిఎంకె నాయకులు రాష్ట్ర ఓటర్ల జాబితాల సవరణను తీవ్రంగా వ్యతిరేకించారు. 'తమిళనాడు బిహార్ కాదు. ఇక్కడి ప్రజలకు అవగాహన ఉంది. ఇక్కడ పాలన మరెక్కడా లాగా లేదు; ఇక్కడ మనకు దళపతి నాయకత్వం ఉంది, అలాంటి ఉపాయాలు తమిళనాడులో లేదా మా నాయకుడి వద్ద పనిచేయవు' అని డిఎంకె మంత్రి దురై మురుగన్ గతంలో ఎస్ఐఆర్ ప్రతిపాదనను తోసిపుచ్చారు. డిఎంకెకు చెందిన కనిమొళి ఎస్ఐఆర్‌ను 'షా ఇంటెన్సివ్ రివిజన్'గా అభివర్ణించారు, బిజెపి తమిళనాడు రాజకీయ గుర్తింపును దెబ్బతీసిందని, 'అన్నాయిజం' నుండి 'అమిత్‌షాయిజం'కి మార్చిందని ఆరోపించారు.




























Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com